పరమసంత్ పరమ దయాల్
పండిత్ ఫకీర్‌చంద్ జీ మహారాజ్

# సత్సంగ సుధ

(పద్నాలుగవ భాగం)

# జగత్ కళ్యాణం




అనువాదం

ఆచార్య డా॥ జ్యోతిరాణి

ప్రోత్సాహకులు

దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్



దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ వర్మన్

పరమసంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్‌చంద్ జీ మహరాజ్

# సత్సంగ సుధ

(పద్నాలుగవ భాగం)

# జగత్ కళ్యాణం

అనువాదం

**ఆచార్య డా॥ జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

**దయాల్ ఆనందరావు మహరాజ్**

**దయాల్ శివమంగళ్ సింగ్ మహరాజ్**

ప్రకాశకులు

**శివ సాహిత్య ప్రకాశన మండలి**

ప్లాట్ నెం. 7., వెస్ట్ మారేడ్‌పల్లి

ఏ.ఓ.సి. గేట్, సికింద్రాబాద్.



పరమసంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్‌చంద్ జీ మహారాజ్

# పరమ సంత్ పరమ దయాల్
# పండిత్ ఫకీర్ చంద్‌జీ మహారాజ్ సందేశం

1. నీ నడవడిని, ప్రవర్తనను పవిత్రంగా ఉంచుకో! మనిషివి కా!
2. సదా ఆశావాదివై ఉండాలి.
3. స్మరణ మనసును శాంతింప చేస్తుంది.
4. మనసు, వాక్కు, కర్మల ద్వారా పరిశుద్ధంగా ఉండాలి.
5. నీ వ్యక్తిగత స్వార్థం కోసం ఇతరులను మోసగించకు.
6. నీ శరీరం హరి మందిరం. ప్రభువు స్వయంగా ఇందులో కొలువై ఉన్నాడు. ఆయన్ని అన్వేషించు. అవశ్యం లభిస్తాడు.
7. ఆత్మ-పరమాత్మల కలయికలో మనసే ఆటంకం అవుతుంది. మనసును వశం చేసుకో. ఆత్మ తనకు తానుగా పరమాత్మ వైపు ఆకర్షింపబడుతుంది.
8. సాధారణమైన, సరళమైన జీవనం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించు.
9. అసహ్యాన్ని అసహ్యంతో తొలగించటం అసాధ్యం.
10. నీవిచ్చిన మాటను నిలబెట్టుకో. అదే మానవత.
11. కర్మ నియమం నుండి ఎవరూ తప్పించుకోలేరు.
12. నీ కోసం నీవు ఆచరించని అంశాన్ని ఇతరులకు ఎన్నటికీ వర్తింపచేయకు. నీవు పాటించని సూత్రం ఇతరులు పాటించాలని అనుకోకు.
13. నీ భారం ఇతరులపై పడదోసే ప్రయత్నం చేయకు.
14. సదా శుభసంకల్పం చేయాలి.
15. నీకు ఎవరిమీద విశ్వాసం కుదిరితే వారిని ఒక్కరినే పరిపూర్ణంగా నమ్ముకో. ఈ రోజు దేవిని, రేపు రాముణ్ణి, ఎల్లుండి కృష్ణుణ్ణి, ఆ తరువాత బాబాజీని విశ్వసించి పూజిస్తే నీ పరిస్థితి రెంటన చెడిన రేవడిలా ఉంటుంది.
16. ఇతరుల సొమ్మును ఆశించకు.
17. ఎవరి భోజనం వారే సంపాదించుకుని తినాలి.
18. స్త్రీలే జాతి నిర్మాతలు, సత్సంతానానికి జన్మనివ్వండి.

19. సత్యమైన సత్పురుషుడైన సద్గురువు శరణు వేడుకో. మోసగించే గురువుల బారి నుండి తప్పించుకో.

20. నామం జపించే ముందు నిష్కల్మషుడవు, నిజాయితీ పరుడవు కావటం తప్పనిసరి. మనసులో భేద భావాలకు, ఈర్ష్యా ద్వేషాలకు చోటివ్వకు. దానిని పవిత్రంగా ఉంచుకో. ఒకవైపు నామం జపిస్తూ, మరొకవైపు హానికరమైన ఆలోచనలు, కర్మలు చేస్తే ఆ నామమే నీకు హానిని కలిగిస్తుంది.

21. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అభ్యాసం చేయి.

22. గురుచరణాలే ప్రకాశం, బుద్ధి, జ్ఞానం, వివేకములే గురునామం. అంతరంలో ప్రకాశాన్ని దర్శించుకో.

23. ప్రతిరోజూ దానం చేయి. నీ పేదరికం తొలగిపోతుంది.

24. ఇళ్ళల్లో శాంతి ఉండేలా చూడు. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద, నష్టం సంభవించి తీరుతుంది.

25. ఎలాంటి కర్మచేస్తావో అలాంటి ఫలితం అనుభవించక తప్పదు.

26. పూర్వజన్మలోనో, ఈ జన్మలోనో నీవు చేసిన కర్మల ఫలితమే నీకు లభిస్తుంది. అంతే! నిన్నెవరూ కష్టపెట్టరు, సుఖపెట్టరు.

27. సంపూర్ణ విశ్వాసంతో నీ గురువును అంతరంలో సాక్షాత్కరింపచేసుకుని జనన మరణాల చక్రం నుండి విముక్తి పొందడానికీ, నిజగృహానికి చేరుకోవడానికి ప్రయత్నించాలి.

28. నేనెవరిని? ఎక్కడి నుండి వచ్చాను? ఎక్కడికి వెళ్తాను? అసలైన భగవంతుడెవరు? ఎక్కడుంటాడు? నిజగృహానికి ఎలా చేరుకోగలను? అని ప్రతి మనిషీ ఆలోచించాలి.

29. గురువును మనిషి అనుకోకు. ఆయన సర్వాధారుడైన పరమాత్ముడని విశ్వసిస్తేనే నీవు ఇహపరాలలో జయం పొందుతావు.

30. క్షమ, ప్రేమ, శుభ సంకల్పం, శరణాగతి, నిష్కామకర్మ, బ్రహ్మచర్య పాలన నిన్ను ఉద్ధరిస్తాయి.

31. సంత్ మతంలోకి రావాలనుకుంటే ముందుగా నీవు చేయవలసిన పని ఒకటుంది. మాంసభోజనం, మద్యపానం, వ్యభిచారం, దొంగతనం ఈ నాలుగు అలవాట్లనూ వదిలితీరాలి. లేకుంటే సాధన జరగదు.

33. నీవు ఎవరికైనా ఋణపడి వుంటే వెంటనే చెల్లించు. ఎదుటివారు మరిచిపోతేనో, అడగకపోతేనో నీవు తిరిగి ఇవ్వకుంటే నిన్ను ఏ భగవంతుడూ, ఏ గురువూ, ఏ సంత్ మహాత్ముడూ రక్షించలేడు. ఆ ఋణం తీర్చడం కోసమైనా నీవు మరో జన్మ ఎత్తవలసి వస్తుంది.

34. సదా సజ్జన సాంగత్యములో ఉండాలి.

35. మనం అందరం ప్రకాశస్వరూపులమే!

36. పరమతత్వాధారుణ్ణి కలుసుకోవాలనే తపన కలిగినవారే దుఃఖజీవులు. అలాంటి వారిని గురుదేశానికి తీసుకుపొమ్మని నా గురువు నన్ను ఆదేశించాడు.

37. ఏదైనా పనిని ప్రారంభించదలచుకుంటే అది తప్పక విజయవంతం అవుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మొదలుపెట్టు. అవుతుందో, కాదోననే సంశయాలను వదలి దానిని ప్రారంభిస్తే జయం కలుగుతుంది.

38. గురుధారణ చేయడమంటే గురువు కాళ్ళకు తలవంచి మొక్కడం కాదు. గురు వచనాలను ఆచరించడం!

39. సత్యమార్గాన్ని చూపించడం, వాస్తవాన్ని బోధించడం నా కర్తవ్యం. చెప్పటం వరకే నా బాధ్యత. ఆచరించే వంతు మీదే!

40. ఈ భవసాగరం నుండి నిన్ను బయటకు లాగ గలిగే సమర్థుడు సద్గురువే.

41. మనిషి తన భారాన్ని ఇతరులపై వేయకూడదు. ఇదే మానవత. మీ స్వార్థం కోసం మీ సంబంధితులను వేధించటం అపరాధం.

42. జనన మరణాల చక్రం నుండి, 84 లక్షల చక్రం నుండి తప్పించు కోవాలను కున్నవారే నా వద్దకు రావాలి. గురు సేవ చేయాలి. గురువును సేవ చేయకుంటే ఏమీ లభించదు.

43. గురుసేవ ఎలా చేయాలి? గురువును దర్శించుకుని ఆయన వచనాలను శ్రద్ధగా వినాలి. ఆ తరువాత మననం చేసుకోవాలి. వాటిలోని సారాన్ని జీర్ణించుకోవాలి. ఆచరించాలి. అప్పుడే నీ పడవ తీరం చేరుతుంది. ప్రతిరోజూ సత్సంగం, సాధన తప్పని సరిగా చేయాలి.

# సత్సంగసుధ

## ఒకటవ భాగం నుండి పద్నాలుగవ భాగం వరకు...

నిబల అబల అజ్ఞానులను గురుదేశానికి తీసుకువెళ్ళడానికి, తమ సత్సంగసుధలు [illegible] జీవులను అమరులను చేసి, ఆది ధామానికి చేర్చడానికి సంత్ అవతారం [illegible], అనామి ధామం నుండి దిగి వచ్చిన పరమసంత్ పరమదయాల్ పండిత్ [illegible] చంద్ జీ మహారాజ్ వేలాది సత్సంగ ప్రవచనాలిచ్చారు. అనేక గ్రంథాలు [illegible]. ఆ రోజుల్లో ఆయన ముఖారవిందం నుండి సాక్షాత్తూ విన్నా భాష అర్థం కాని [illegible] ఎందరో ఉన్నారు. హిందీ భాష నుండి వాటిని తెనిగించుకుని అందరికీ [illegible]డుబాటులోకి తేవాలనేది పూజ్యులు, గురుదేవులు ఆనందరావు మహారాజ్‌గారి [illegible]ం. ఆ ప్రయత్నంలో ఇప్పటివరకు పరమ దయాల్ ఫకీర్‌చంద్ మహారాజ్ సత్సంగాలను [illegible]ంటిని 14 భాగాలలో అనువదించుకుని ప్రచురించుకున్నాం. సత్సంగసుధ [illegible]ద్నాలుగు భాగాలలో ప్రచురించిన సత్సంగ వివరాలు ఇవి.

**1. సత్సంగ సుధ - ఒకటవ భాగం** (1992లో ప్రచురితం)

1. సంత్ మతానికి అర్హులు–11–11–1967 మానవతా మందిరం, హోషియార్‌పూర్.
2. గురు స్వరూపం. 8–4–1979 మానవతా మందిరం, హోషియార్‌పూర్.

**2. సత్సంగ సుధ - రెండవ భాగం** (1995లో ప్రచురితం)

1. 6–3–1975 ఇటార్సీ సత్సంగం

**3. సత్సంగ సుధ - మూడవ భాగం** (1995లో ప్రచురితం)

1. తీసుకోవటం–ఇవ్వటం–మానవతా మందిరం, హోషియార్‌పూర్. 7–12–1980.
2. మోహన్‌లాల్ నయ్యర్‌కు రాసిన లేఖ
3. దానం 27–4–1975 మానవతా మందిరం – హోషియార్‌పూర్
4. దుఃఖం 6–11–1980 మానవతా మందిరం –హోషియార్‌పూర్
5. ఫకీర్ అంతిమ గురుపూర్ణిమ వచనములు – 17–7–1981

**4. సత్సంగ సుధ - నాలుగవ భాగం** (1998లో ప్రచురితం)

1. మానసిక జీవనం (1972 ‘మనుష్యబనో’ సెప్టెంబర్ సంచిక నుండి)
2. పరమదయాళుని ప్రబోధనలు (1993 ‘మనుష్యబనో’ సెప్టెంబర్ సంచిక నుండి)
3. ప్రార్థన – అమూల్య వచనములు (మానవ మందిర్ నుండి)
4. రక్షా బంధనం (మనుష్యబనో’ సంచిక నుండి)

5. అనుభవ జ్ఞాన ప్రకాశ్ (లక్ష్మీ నారాయణ మందిరం, సికింద్రాబాద్‌లో 25-1-1972న ఇచ్చిన సత్సంగం)
6. తనువు, మనసు అర్పణ చేయటం(1968 అక్టోబర్ మనుష్యబనో' సంచిక నుండి)
7. శ్రేష్టమైన సంతానం(1968 సెప్టెంబర్ 'మనుష్యబనో' సంచిక నుండి)
8. మనసా, వాచా, కాయా, కర్మణా పవిత్రత (సత్ సనాతన ధర్మం నుండి)
9. ఎన్నికలు (1966లో ఇచ్చిన సత్సంగం)
10. బసంత్ పంచమి (3-2-1979న హన్మకొండలో ఇచ్చిన సత్సంగం)

**5. సత్సంగ సుధ - ఐదవ భాగం** (1999లో ప్రచురితం)

**సారంలోని సారం:** హన్మకొండలో ఇచ్చిన సత్సంగాల సంపుటం

1. మొదటి సత్సంగం - 9-2-1962 ఉదయం
2. రెండవ సత్సంగం - 9-2-1962 సాయంత్రం
3. మూడవ సత్సంగం - 10-2-1962 ఉదయం
4. నాలుగవ సత్సంగం - 10-2-1962 సాయంత్రం
5. ఐదవ సత్సంగం - 11-2-1962 ఉదయం
6. ఆరవ సత్సంగం - 11-2-1962 సాయంత్రం
7. ఏడవ సత్సంగం - 12-2-1962 ఉదయం
8. ఎనిమిదవ సత్సంగం - 13-6-1962 ఉదయం (కరీంనగర్)
9. 25-5-1979న హోషియాపూర్ మానవతా మందిరంలో ఇచ్చిన సత్సంగం

**6. సత్సంగ సుధ - ఆరవ భాగం** (2000లో ప్రచురితం) **గురువందన**

1. ప్రథమ సత్సంగం - దయాల్ ధామ్ 28-2-1965
2. రెండవ సత్సంగం - దయాల్ ధామ్ ఉదయం 1-3-1965
3. మూడవ సత్సంగం - అలీగఢ్, రాత్రి 1-3-1965
4. నాలుగవ సత్సంగం - అమృతధార - అలీగఢ్ 23-2-1965
5. ఐదవ సత్సంగం - మానవత - అలీగఢ్ 25-2-1965

**పాంచనామ వ్యాఖ్య**

1. ఒకటవ శబ్ద స్థానం
2. రెండవ శబ్ద స్థానం
3. మూడవ శబ్ద స్థానం
4. నాలుగవ శబ్ద స్థానం
5. ఐదవ శబ్ద స్థానం

**గరుడ పురాణ రహస్యం-** 1. ప్రథమ సత్సంగం 19-1-1964, హన్మకొండ

**7. సత్సంగ సుధ - ఏడవ భాగం** (2000లో ప్రచురితం)

1. గురు పూర్ణిమ, 24-6-1971, మానవతా మందిరం,హోషియార్‌పూర్
2. గురు పూర్ణిమ, 4-7-1974 మానవతా మందిరం, హోషియార్‌పూర్
3. గురు పూర్ణిమ, (ఆ ఇంటి అన్వేషణ)
   18-7-1970 మానవతా మందిరం, హోషియార్‌పూర్.
4. గురు పూర్ణిమ
   20-7-1980 మానవతా మందిరం హోషియార్‌పూర్.

**నవ వివాహితులకు ఉపదేశం**

1. 1-5-1968 మానవతా మందిరం, హోషియార్‌పూర్
2. 1-1-1975 నూతన సంవత్సరం - మానవతా మందిరం, హోషియార్‌పూర్
3. 21-7-1974 శ్రావణ మాసం - మానవతా మందిరం, హోషియార్‌పూర్
4. 14-1-1969 బొంబాయి సత్సంగం
5. 31-5-1970 పరమశాంతి - అమృత్‌సర్
6. సారతత్వ సత్యం - శాంతి - వాస్తవం.
7. 25-3-1973 - ప్రతిష్ఠించని దేవుడు

**సంత్ మతం - ఆత్మానుభూతి** (మానవతా మందిరం-హోషియార్‌పూర్)

8. సత్సంగం ద్వారా జ్ఞానప్రాప్తి - 11-1-1973
9. వేర్పాటు భక్తి వలన ముక్తి లభించదు - 14-1-1973
10. స్మరణ, ధ్యానం, భజనల ద్వారా ఇష్ట ప్రాప్తి - 21-1-1973
11. సాధన ద్వారా బ్రహ్మలోక ప్రాప్తి - 22-1-1973
12. నిజమైన రహస్యం - 17-11-1973
13. సత్యమేవ జయతే - 23-12-1973

**8. సత్సంగసుధ - ఎనిమిదవ భాగం** (2001లో ప్రచురితం)

**చండీగఢ్‌లో అమృతవర్షం**

1. 28-5-1977 చండీగఢ్
2. 29-5-1977 చండీగఢ్
3. 30-5-1977 చండీగఢ్
4. 5-6-1977 చండీగఢ్

**9. సత్సంగసుధ - తొమ్మిదవ భాగం** (2003లో ప్రచురితం)

**"సంత్ మతం - ఆత్మానుభూతి'** ఇందులోని అన్ని సత్సంగాలూ మానవతా మందిరం హోషియార్‌పూర్‌లో ఇచ్చినవే!

1. గురువే అన్నీ అంతా 28-1-1973
2. శబ్ద మహిమ 9-2-1973
3. నిర్వాణ పదం 10-2-1973
4. గురుకృప 11-2-1973
5. భజన ఏమిటి? 16-4-1973
6. గురువిచ్చే కానుక 13-5-1973
7. గురుమతం మహిమ 14-10-1973
8. సంత్‌మతంలోని అసలైన శిక్షణ 21-10-1973
9. కర్మ విచారం 28-10-1973
10. భజన ఎందుకు ఆవశ్యకం? 16-11-1973
11. అజ్ఞానంతో కూడిన ఆవేశం 25-11-1973
12. సత్యసాధన 9-12-1973
13. మంగళం అశబ్ద అరూప 15-4-1973

**10. సత్సంగసుధ - పదవ భాగం** (2004లో ప్రచురితం)

**సురత్ శబ్ద యోగం**

**11. సత్సంగసుధ - పదకొండవ భాగం** (2005లో ప్రచురితం)

**ద్వాదశ మాసముల వ్యాఖ్య.** 3-2-1968 ఉ॥, సా॥, 4-2-1968 ఉదయం, హన్మకొండ. (ఆషాడం, శ్రావణం, భాద్రపదం, ఆశ్వీయుజం, కార్తీకం, మార్గశిర మాసాలు)

**12. సత్సంగసుధ - పన్నెండవ భాగం** (2009లో ప్రచురితం)

**సృష్టి రహస్యం** 19-11-1968, హోషియార్‌పూర్, కర్తా పురుషుడు, సృష్టిరచన, ఈశ్వరుని రూపం, నా అన్వేషణా పరిణామం

**13. సత్సంగసుధ - పదమూడవ భాగం** (2012లో ప్రచురితం)

**మానవతా యుగధర్మం**

**14. సత్సంగసుధ - పదునాలుగవ భాగం** (2014లో ప్రచురితం)

**జగత్ కళ్యాణం,** శాంతి మార్గం, ప్రేమ రహస్యం

3, 4 అక్టోబర్ 1957, ఢిల్లీ సత్సంగం, 2-11-1976, హోషియార్‌పూర్.

* * *

# జగత్ కళ్యాణం

*(శివ్ - నవంబరు 1957 సంచిక నుండి...)*

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః

* * *

హక్ పర్ భరోసా కర్ నా, అక్సీర్ హై తో యహ హై ।
నాదాన్ బన్ కే రహనా, తద్‌వీర్ హై తో యహ హై ॥
సబ్ కామ్ అపనే కర్‌నా, భగవాన్ కే హవాలే ।
'శివ్' కీ సమఝ్ మే సాహబ్, తక్‌దీర్ హై తో యహ హై ॥

**కౌన్ కుమతి ఉర్ ఝూనా రే మన్ । కౌన్ కుమతి ఉర్ ఝూనా ॥**
**దుఃఖ్ మే దుఖీ రహే నిశివాసర్, సుఖ్ మే రహత్ భులానా ।**
**దుఃఖ్ సుఖ్ ఏక్ ఏక్ కర్ జానా, తబ నిజ్ రూప్ దిఖానా ॥ ॥1॥**
**ఆశా తృష్ణా మోహ మయా మద్, కామ క్రోధ అభిమానా ।**
**ఇన్ సే కామ్ సరే నహీఁ తేరా, మిలే న ఠౌర్ ఠికానా ॥ ॥2॥**
**మై తోహి దేవూఁ సిఖావన్ గురు కా, మన్ కో చేత్ చేతానా ।**
**సురత్ శబ్ద కీ కర్ లే కమాయీ, మన్ మే మన్ ఉరఝూనా ॥3॥**
**నహీఁ యహ జపనా సంయమ భారీ, నహీఁ యహ వాచక్ జ్ఞానా ।**
**సుమిరణ ధ్యాన్ హై ఘట్ కే భీతర్, తిల్ కీ ఓట్ అసమానా ॥4॥**
**గగన్ మండల్ మే అనహద్ బాజే, గగన్ మే రాహ రకానా ।**
**రాధాస్వామి చరణ శరణ బలిహారీ, గురు మూరత్ హియఆనా ॥5॥**

* * *

# ఒక భక్తుని సేవ

పరమ సంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్‌కు శ్రీ సురత్ సింహగారు అనే ఓ సత్సంగి తన తండ్రితో నెయ్యి పంపించాడు. మహారాజ్ ఎవరినుండీ ఏమీ తీసుకోరు గనుక ఆయన దానిని నిరాకరించారు. కానీ సురత్ సింహ తండ్రి పదే పదే ప్రార్థించగా మహారాజ్ నెయ్యిని తీసుకున్నారు. ఆ నెయ్యి వెల 60 రూపాయలు ఈ 'జగత్ కళ్యాణం' పుస్తక ప్రచురణ నిమిత్తం మాకు పంపించారు. ఇలాంటి భగవంతుడు ప్రశంసనీయుడు.

అలాంటి భక్తుడు ధన్యవాదాలకు అర్హుడు.

**– దేవీ చరణ్ మీతల్**

* * *

# సేవా మార్గం

ఇచ్చేవాడే స్వీకరించడానికి అర్హుడు. ఇవ్వని వారికి ఏం దొరుకుతుంది? ఇదే నియమం వ్యవహారంలో అన్వయిస్తుంది. ఇదే పరమార్థంలోనూ పనిచేస్తుంది. ఈ ఇవ్వటం పుచ్చుకోవటం కేవలం రూపాయలు, పైసల వరకే పరిమితం కాదు. ఇందులో తనువు, మనసు, తనను తాను సమర్పించుకోవటం కూడా ఉంది. ఇది జరగనంత వరకు ఆత్మపదప్రాప్తి కష్టం.

రూపాయలు, పైసలు ఇవ్వటం కష్టం కాదు. కానీ మనసును ఇవ్వటం కష్టం. కనుక ముందుగా శరీరంతో, మనసుతో సేవ చేయటమనేది ఏ స్వార్థం లేకుండా తన పిల్లాపాపలు, సంబంధీకుల నుండే ప్రారంభించాలి. దీనికంటే ఎక్కువ సేవ చేయదలచుకున్నవారు గురువాజ్ఞానుసారం ఆయన చెప్పిన దానిని నిర్వర్తించటంలో నిమగ్నం కావాలి. ఈ రకంగా ప్రాపంచిక ఆసక్తి తొలగిపోతుంటుంది. గురువుకు అర్పించడానికి మనసు యోగ్యతను సంపాదించుకుంటుంది.

**– నందూభాయి**

సంపాదకుడు

# ప్రస్తావన

గడిచిన సంవత్సరాలగానే ఈ సంవత్సరం కూడా దసరా పండుగను ...రస్కరించుకొని 1957 అక్టోబర్ 2 మరియు 3 తేదీలలో ఢిల్లీలో పరమసంత్ ...దయాల్ ఫకీర్ చంద్ జీ మహారాజ్ సత్సంగాలు జరిగాయి. అందులో హైద్రాబాద్, ...డి దయాల్ స్వరూప్ నందూభాయి జీ మహారాజ్, ఢిల్లీ నుండి సంత్ కృపాల్ ...జీ మహారాజ్‌లు కూడా వచ్చారు. పరమ దయాల్ జీ మహారాజ్ ప్రవచనాలను ... నోట్ చేసుకున్నాను.

సత్సంగం తరువాత ఈ వచనాలను 'జగత్ కళ్యాణం' అనే శీర్షికతో ఒక ...కం రూపంలో ప్రచురించాలని మహారాజ్ ఆజ్ఞాపించారు.

ఈ వచనాలను పుస్తకం రూపంలో ప్రచురించేటప్పుడు ఒకే అంశానికి ...బంధించిన మాటలను ఒకే చోట చేర్చటం అవసరమనిపించింది. ఎందుకంటే ...చనాలలో అన్నీ ఒక్కసారే, ఒక్కచోటే రావటం జరగదు. కనుక అసలు వచనాలను ... చెప్పినవి అలా అదే వరుసగా ఉంచలేదు. ఏ సత్సంగినైనా సంబోధించినవి ...దా వదిలేయబడింది. ఈ విషయం గురించి మాట్లాడటానికి నేను హోషియార్‌పుర్‌కు ...హారాజ్‌గారి సాన్నిధ్యానికి వెళ్ళాను. విషయం వివరించాను. పుస్తకం రాతప్రతిని ...పించాను. మహారాజ్ అది చదివి అవసరమనుకున్న చోట మార్పులు, చేర్పులు ...రు. ఈ విధంగా ఈ ప్రవచనాలలో ఆయన భావం, ఆలోచనా విచారాలు, ...పూర్ణంగా వచ్చాయి. ఇది దీని పేరులాగే చాలా ఉపయోగకరమైన పుస్తకంగా ...పొందింది.

"నా సత్సంగం సాహిత్య సృజనకో, పాండిత్య ప్రదర్శనకో కాదు, ఆచరణ ...గ్యమైన అంశాలను వెల్లడించటమే లక్ష్యమని మహారాజ్ అన్నారు. కనుక పాఠకులకు ... పుస్తకం సాధారణంగా కనిపించినా అసాధారణమైన పుస్తకం. అమూల్యమైన రత్నాల ...గారం.

శాస్త్రాలలో, అన్యగ్రంథాలలో చాలా అంశాలున్నాయి. కానీ వాటిని ...చనందున సారవస్తువు లేదా జీవన రహస్యం ఒక చిక్కు సమస్యగా మారింది.

కనుక మహారాజ్‌గారు తన సమస్త జీవితంలో జపం, తపం, అభ్యాసం, సాధనల తరువాత ఆ గుప్త రహస్యాలను విజ్ఞాన ఆధారంపై, ఆచరణ దృష్టితో స్పష్టంగా వర్ణన చేశారు. దీనివలన సామాన్య ప్రజలు ఆ సార జ్ఞానం, సార రహస్యం అర్థం చేసుకోగలగాలి. సంశయాలు, భ్రమలు, సమస్యల నుండి తప్పించుకొని తమ అనుభవాల వలన లాభం పొందగలగాలనీ, ఫలితంగా జీవితం సుఖశాంతులతో గడవాలనీ మహారాజ్ ఉపదేశించారు. జీవితంలో సాఫల్యం పొందడానికి ఉపాయాలను ఇందులో వర్ణించారు.

ఆచరించకుండా (కర్మ) కేవలం అర్థం చేసుకున్నంత మాత్రాన (జ్ఞానం) పని జరగదు. రొట్టె ఎదురుగా ఉంది. కానీ దానిని తినకుంటే ఆకలి తీరదు. కనుక ఆచరణ – కర్మదే ప్రాముఖ్యత. ఆచరించండి. లాభం పొందండి.

మహారాజ్ సత్సంగం ఇస్తున్నప్పుడు శ్రీ మోహన్‌లాల్ జీ నయ్యర్ కూడా నోట్ చేశారు. ఆయన కూడా వాటిని స్వల్పంగా మార్చి ప్రచురిస్తారు. ఎందుకంటే ఈ పుస్తకంలో మహారాజ్ కొంత మార్పు చేర్పు చేశారు. సంశోధన చేశారు. కనుక రెండు పుస్తకాలలో వర్ణనశైలిలో కొంత భేదమున్నా మూలభావంలో తేడా రాదు.

**– దేవీ చరణ్ మీతల్**

సహాయ సంపాదకుడు.

* * *

# భూమిక

కర్మచక్రం తిరుగుతుంది. మనమంతా దీని ఆధీనులమై కర్మ చేయడానికి ...శులం. కర్మ చేయక గత్యంతరం లేదు. ప్రపంచంలోకి వచ్చాను. చైతన్యం కలిగింది. ... భగవంతుడు పరమతత్వం లేదా సర్వాధారుని ఆలోచన కలిగింది. ఎందుకంటే ఈ ...కి ఆధారం ఏదో ఉందని నా బుద్ధి అంగీకరించేది. రామాయణం, మహాభారతం, ...గవతం మొదలైన వాటివలన ఆ శక్తి ఈ ప్రపంచంలోకి మానవరూపంలో ...ంటుందని విశ్వాసం కలిగింది. సంవత్సరాల తరబడి ఏడ్చాక ప్రబలమైన తపన ...వాత ఒక స్వప్నం నన్ను మహర్షి దాతాదయాల్ శివవ్రత్‌లాల్ చరణ కమలాలలోనికి ...కువెళ్ళింది. అక్కడ నాకు ఈ పరమతత్వమును నా అంతరంలో అన్వేషించే సంస్కారం ...భించింది. ఎందుకంటే రాధాస్వామి మతం, కబీర్ మతంలోని వాణిల్లో అన్యధర్మ, ...ప్రదాయాల ఖండన విమర్శ ఉంది. కనుక సత్యాన్ని – వాస్తవాన్ని చూడాలనే తపన ...గింది. దానితోపాటే నాకు ఎదురైన సంఘటనలు, నా అనుభవాలను లోకానికి ...ప్పిపోవాలనే కోరిక కలిగింది. కనుక నేను నా అనేక పుస్తకాలలో, రచనలలో నా ... అనుభవాలను వర్ణించాను. ఈ పుస్తకం కూడా వాటిలో ఒకటి.

నా అజ్ఞానాన్ని, భ్రమలను తొలగించడానికి దాతా దయాల్ మహర్షి జీ ...త్యంత కష్టాన్ని సహించాడు. వాస్తవానికి నా అజ్ఞానం, భ్రమలను తొలగించడానికి ... పని చేయమని అనుజ్ఞనిచ్చాడు.

నేను గురువునో, మహాత్ముడినో కాను. సంతునూ, పరమసంత్‌నూ కాను. ...ను సత్ యొక్క బుడగను అని నాకు అర్థమైంది. నా జీవితంలోని నిజ అనుభవములను ...చ్ఛగా వెల్లడించాను కనుక నా అనుభవాలను నా నిజాయితీ కారణంగా సత్యమే ...ని భావిస్తాను. నేను పొరపాటు పడితే, నా పొరపాటుకు, తప్పుకు కారణం ...మాన్యజనం పథభ్రష్టులు కాకూడదనీ హుజూర్ నందూ భాయిజీని, కృపాల్ సింహను, ...ంకా బాబా హర్‌చరణసింహను ఈ దసరా సత్సంగంకు రమ్మని ఆహ్వానించాను. ...తర మహాత్ములు సత్యాన్ని, అబద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని నేను చెప్పేది తప్పని అనుకుంటే ... ఆలోచనా విచారాలను, అభిప్రాయాలను ఖండించవచ్చు, విమర్శించవచ్చు. అందుకే ...రని ఆహ్వానించాను.

ఇప్పుడు నా అంతిమ స్థితిలో శేష జీవితాన్ని, మిగిలిన ఈ కొంతకాలంలో ఆ పరమతత్వ ఆధారం నా స్వరూపమే అయినప్పటికీ నా అస్తిత్వాన్ని ఆయనకు అర్పిస్తూ ఎల్లవేళలా జీవించినన్ని రోజులు ఆయనకే సమర్పణ చేయాలనుకుంటున్నాను. జీవితంలోని కొద్దిరోజులలో ఇంకా ఏదైనా విషయం అర్థమైతే అదికూడా వర్ణించి వెళ్ళిపోతాను.

నేను ఏ శిష్యుణ్ణీ, ధామాన్నీ, ఆశ్రమాన్నీ తయారు చేయలేదు. కనుక నా సమాధిగానీ, నా గుర్తు చిహ్నం గానీ ఉండదు. మానవత్వం - మనుష్యత్వం కోసం పిలుపునిచ్చాను. ప్రపంచం దానిని స్వంతం చేసుకోవాల్సి ఉంటుంది. ఇక మిగిలింది జనన మరణాల నుండి విముక్తి పొందటం, ఆత్మిక స్థితి. ఇది అందరి కోసం కాదు. అర్హత, సంస్కారం తప్పనిసరైన నియమాలు.

మనుష్యబనో పత్రికతో నా వ్యక్తిగత సంబంధమేదీ లేదు. విశ్వప్రేమికుడైన శ్రీ మున్షీలాల్ నడిపించదలచుకుంటే నడిపించనీ. నేను నా సమస్త సాహిత్య సంబంధమైన కాపీరైట్‌ను శ్రీ దేవీ చరన్ మీతల్ ముఖ్తార్‌కు లోగడే ఇచ్చాను. దీనివలన నా ఆలోచనలు, అభిప్రాయాలు సురక్షితంగా ఉండాలని, భవిష్యత్తులో జిజ్ఞాసువులు, అన్వేషకులు, సత్యాన్ని తెలుసుకోవాలనుకునే వారికోసం అవి సహాయపడతాయి. ఇందులో ఏ స్వార్థమూ లేదు. బయటి ప్రాంతాలకు వెళ్ళడానికి నా ఆరోగ్యం సహకరించటం లేదు. అంతిమ దినాలలో నేను ఏకాంతంగా జీవితం గడపాలనుకుంటున్నాను. ఆ తరువాత దైవేచ్ఛ.

**కరే కరావే ఆప్ హీ ఆప్। మానుష్ కే కఛు నహీం హాథ్ ॥**

చేసేదీ చేయించేదీ ఆ భగవంతుడే! మనిషి చేతిలో ఏదీలేదు.

**- ఫకీర్.**

* * *

# జగత్ కళ్యాణం

# ప్రథమ ప్రవచనం

**మంగళమ్ గురు శబ్ద రూప, అనామ నామ ప్రకాశనమ్ ।**
**మంగళమ్ శబ్దార్థ శబ్దాధార, శబ్ద నివాసనమ్ ॥**
**గుప్త అపనే ఆప్ మే జబ, అలఖ అగమ అనామ ఆప్ ।**
**జబ ప్రకట్ ఆనంద జ్ఞానాకార, అవుర్ సత్‌ధామ ఆప్ ॥**
**సాజ్ సంత్ సమాజ్ మంగళ్ కాజ్ జీవ ఉద్ధార్ కో ।**
**ఆప్ నే ధారణ కియా హై, పరమ సంత్ అవతార్ కో ॥**
**ఆప్ హైం ఆధార్ సబ కే, ఆప్ కే ఆధార్ సబ్ ।**
**వారపార్ సే రహిత్ ఆప్ హై, అవుర్ వారాపార్ సబ్ ॥**
**సంగ్ దే కర్ సత్ కా సత్ సంగత్, మే జీవ్ ఆధీన్ కో ।**
**సింధు సద్గతి సే మిలాయా, జీవ రూపీ మీన్ కో ॥**
**సైన్ బైన్ కా ఆసరా సత్ సంగ్ ద్వారా దాన్ దే ।**
**శబ్ద యోగ సిఖాయె అనహద్, ధామ్ పద్ నిర్వాణ దే ॥**
**ధన్య సతగురు రాధాస్వామీ, పార్ భవ సే కీజియే ।**
**భక్తి ముక్తి యోగ యుక్తి, జ్ఞాన శక్తి దీజియే ॥**

[illegible]లారా! నేను మీకు సత్యం చెబుతున్నాను. నేను యోగినీ కాను. మహాత్ముణ్ణీ [illegible]పురుషుడూ కాను. ఈ ప్రపంచంలోకి వచ్చే ఏ మనిషైనా అతడు సాధువైనా కానీ, [illegible]నా కానీ, మహాత్ముడైనా కానీ తన కర్మ ఫలితాన్ని అనుభవించడానికి వస్తాడు.

**కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా । జో జస్ కీన్హా తసు ఫల్ చాఖా ॥**

[illegible]దుకొచ్చాను? ఎలాగైతే ప్రతి మనిషీ మంచీ, చెడు కర్మల ఫలితాన్ని [illegible]డానికి వచ్చి సుఖదుఃఖాలను పొందుతున్నట్లే నేను కూడా నా కర్మఫలాన్ని [illegible]ను. శారీరిక కష్టం పొందుతున్నాను.

[illegible] అజ్ఞానం కారణంగా నాకు ఒకరు పువ్వుల దండ వేస్తారు. మరొకరు [illegible]రు. ఇంకొకరు మిఠాయి అర్పిస్తారు. వేరొకరు తలవంచి పాదాలకు మొక్కుతారు.

ఈ చర్యల వలన నేను సంతోషించను. ప్రసన్నుడిని కాను. పైగా నేను దీనికి దుః ఖపడుతుంటాను. నేను బ్రాహ్మణ వంశంలో జన్మించిన కారణంగా రాముణ్ణి విశ్వసించేవాణ్ణి. చిన్ననాటి నుండే ఆయన్ను దర్శించుకోవాలనే లాలస ఉండేది. నా స్వప్నం నన్ను దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ చరణాలలోకి చేర్చింది. అక్కడ నా అదృష్టవశాన రాధాస్వామి మతం లభించింది. రాధాస్వామి మతవాణిలో రాముడు, కృష్ణుడు, బుద్ధ, జైనమతాల, ఇంకా ఇతర మత మతాంతరాల అనుయాయులు, వేదాంతాన్ని విశ్వసించేవారంతా కాలమతంలో ఉన్నారని రాశారు. ఇలా రాధాస్వామి మతానికి ఒక ప్రత్యేకత ఇవ్వబడింది. అప్పుడు ఈ వాణిని చదివి హృదయమెంతో దుఃఖమనుభవించింది. కానీ నేను వివశుడిని. నాకు గత్యంతరం లేదు. ఎందుకంటే దాతాదయాల్ మహర్షిగారి పట్ల నాకు పరిపూర్ణ విశ్వాసం ఉంది. నేను ఆయనను వదలలేను మరి!

రాధాస్వామి మతవాణి రహస్యం ఏమిటి? ఇలా ఎందుకు అనేది చెప్పలేదు. ఆ వాణిలోని సత్యాన్ని అనుభవంలోకి తెచ్చుకోవాలనుకున్నాను. సత్యాన్ని నిర్ధారించుకోవాలనుకున్నాను. ఈ మార్గంలో సత్యసంధతతో నడిచి నాకు కలిగిన అనుభవాలను చెప్పి పోవాలనేదే నా సంకల్పం. నా కర్మ నన్ను ఈడుస్తున్నది. నాకు శారీరిక కష్టం కలుగుతోంది. నేను చెబుతున్నదానిని విని రాధాస్వామి మత సత్సంగీయులు నన్ను మంచీ చెడూ అంటూ విమర్శిస్తుంటారు. ఎందుకంటే వారికి రాధాస్వామి మతం గురించి తెలియదు.

## నా కర్తవ్య కర్మ

ప్రపంచంలోకి వచ్చిన సంతులు, మహాత్ములు ఏదో ఒక విశేషమైన పని నిమిత్తమే వచ్చారు. ఒకరు ఒక పనికోసం వచ్చారు. మరొకరు మరో పనికోసం వచ్చారు. నేను ఏ పనికోసం వచ్చాను? దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ నాకు జగత్ కల్యాణం కోసం పనిచేయమని ఆజ్ఞ ఇచ్చాడు. ఇది నా కర్తవ్యం. ఇందుకు ఋజువుగా "ఫకీర్ శబ్దావళి"లో దాతా దయాల్ రాసి ముద్రించిన మూడవ కథ వినిపిస్తాను. ఈ శబ్దం నా పేరిట రాశారు.

## కథ

**1. తీజీ కథా సునావూఁ తుమ్ కో, సున్ సున్ కర్ చిత్ లానా ।**
**కథా నహీఁ యహ అవుర్ కీ ప్యారే, తేరీ కథా సునావూఁ ॥**

**2. హర్ గోవింద్ కో ఖైద్ మే డాలా, జహాంగీర్ నే భాయీ ।**
**లే గ్వాలియర్ కిలే మే ఫాఁసా, హువా నిపట్ దుఖదాయి ॥**

3. మియాం ఫకీర్ నే ఉసే చితాయా, ఛోడ్ ఫకీర్ కో ఛిన్ మే ।
సహీం తో ఉల్‌టే రాజ్ యహ తేరా, ఏక్ రాత్ ఏక్ దిన్ మే ॥

4. జహాంగీర్ నే హుకుమ్ సునాయా, హర్ గోవింద్ కో లావో ।
యహ బోలే మైం కైద్‌న ఛోడూం, కితనా కరో ఉపావో ॥

5. మై ఫకీర్ హూం దేహ బంధ్ మే, జీవోం కే హిత్ ఆయా ।
సాత్ హజార్ ఛోడ్ దే కైదీ, ఉమగీ మన్ మే దాయా ॥

6. బాద్‌శాహ నే సబ కో ఛోడా, తబ యహ బాహర్ ఆయే ।
ఆప్ ఛుటే అవురన్ కో ఛుడాయా, దయా కా సాజ్ సజాయే ॥

7. యహ ఇతిహాసిక్ కథా పురానీ, చరిత్ పునీత్ సుహావన్ ।
మన్ రంజన్ మన్ చేత్ బఢావన్, మన్ భావన్ మన్ పావన్ ॥

8. దేహ కే బంధ్ ఫకీర్ జో ఆవే, బంధ నిర్బంధన్ సోయీ ।
బంధకర్ బంధుయే జీవ ఛుడావే, సమఝే యహ గతి కోయీ ॥

9. తూ తో ఆయా నర దేహీ మే, ధర్ ఫకీర్ కా భేషా ।
దుఖీ జీవ కో అంగ్ లగాకర్, లేజా గురు కే దేశా ॥

10. తీన్ తాప్ సే జీవ దుఖీ హై, నిబల అబల అజ్ఞానీ ।
తేరా కామ్ దయా కా భాయీ, నామ దాన్ దే దానీ ॥

11. నామ ఫకీర్ ధరా జబ తూనే, కామ ఫకీర్ కా కర్ లే ।
గురు కీ దయా సాథ్ లే అపనే, భక్తి కీ ఝోలీ భర్ లే ॥

12. తూ ఇరాక్‌సే అబ కే ఆయా, సత్ సంగత్ కే కారణ్ ।
లే ప్రసాద్ యహ సత్ సంగత్ కా, హో జా భవ నిధి తారన్ ॥

13. రాధాస్వామీ దయా కే సాగర్, హోంగే తేరే సహాయీ ।
పుకుర్ మే ఉతరే సాంచ్ ఫకీరా, సబ కీ కరే భలాయీ ॥

కానీ ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ముందుగా నేను నన్ను ప్రశ్నించుకుంటూ ... "నీవు ఇతరులకు ఉపదేశించగోరుతున్నావు గానీ నీ కళ్యాణం జరిగిందా? ...ఖం కలిగిందా? నీకు జరిగిన మేలు ఎలాంటిది?" అని నా ఆత్మను నిలదీస్తుంటాను.

"ఒకవేళ నీకు శుభం కలగకుంటే నీకు మేలు జరగకుంటే, నీ కల్యాణం జరగకుంటే ఇతరులకు శుభం ఎలా చేకూరుస్తావు? ఎలా మేలు కలిగిస్తావు? ఎలా కళ్యాణం జరిపిస్తావు?" అని. తనే ఆకలిగొని ఉన్న మనిషి ఇతరుల ఆకలి ఎలా తీర్చగలడు?

"నా కళ్యాణం జరిగింది. నాకు శుభం కలిగింది. మేలు చేకూరింది" అని చెబుతున్నాను. "నా కళ్యాణం ఎవరు చేశారు? ఎవరు శుభం కలిగించాడు? మేలు ఒనగూర్చారు? ఎలా చేశారు" అన ప్రశ్న ఉదయిస్తుంది. ఏ దారి నుండి నేను నడిచానో అదే చెప్పగలుగుతాను. సతగురువు ఆజ్ఞను పాటించడం వలన, సత్సంగీయుల జీవన అనుభవాల వలన ఈ ప్రపంచం ఏమిటి? నా అస్తిత్వం ఏమిటి? అనే జ్ఞానం నాకు కలిగింది. ఆ జ్ఞానంతో నా భ్రమలు తొలగిపోయి శాంతి లభించింది. ఇప్పుడు గురుపూజ భ్రమ. ముక్తి, బంధనం సతాయించదు. "నేనెవరిని? నామ, రూపాలు ఏమిటి? అనామమేమిటి? అనేది బాహ్య పూర్ణ పురుషుడు తన సంస్కారాల ద్వారా వివరించాడు. దీని అనుభవం నాకు సాధన, అభ్యాసముల వలన కలిగింది. సత్సంగీయులు దానిని మరింత పరిపుష్టం చేశారు.

## నిజమైన నామ రూపాలు

సమస్త ప్రపంచం నామరూపాల జగడాలలో చిక్కుబడి ఉంది. దుఃఖపడుతూ ఉంది. నామరూపముల రహస్యం అర్థం చేసుకోలేదు. లోకులు ప్రపంచంలోని నామరూపాల వెంట పరుగులు తీస్తుంటారు. ప్రపంచం యొక్క రూపమును, వాస్తవమును అర్థం చేసుకోలేదు.

సాధన, అభ్యాసం లేదా పూజలో నీ అంతరంలో ప్రగటమయ్యే, సాక్షాత్కరించే రూపం నీ గురువుదో, రామునిదో లేక కృష్ణునిదో - ఏది సాక్షాత్కరించినా అది నీ మనసు యొక్క సంకల్పమే. నామ రూపముల జగతిని నీవు ఉత్పన్నం చేశావు. బయట కూఢా నామరూపముల నేనూ నీవూ అనే భేదాలున్నాయి. అంతరంలో కూడా నేనూ - నీవూ అనే భేదాలున్నాయి. ఒకవేళ అంతరంలో ఇవాళ రూపం ఏర్పడితే నీవు సంతోషిస్తావు. రేపు ఆ రూపం కన్పించకుంటే నీవు ఏడుస్తావు.

ఈ బాహ్య, అంతరముల రెండు రకాల నామరూపములు కల్పితములే. అసలైన నామం ఏమిటి?

**నామ రహే చౌథే పద్ మాహిం । యహ దూంఢే త్రిలోకీ మాహిం ॥**

అసలైన నామం త్రిలోకీ కంటే పైన ఉంది. త్రిలోకీకి అతీతంగా ఉంది. కానీ ...లోనే వెదకబడుతుంది. ఈ నామ రూప జగత్తు కంటే అతీతంగా, వేరుగా ఏ ... ఉందో అది నామం. ఈ విషయంపై జ్ఞానం ప్రసాదించే పనిని నాకు ఇచ్చి ...దయాల్ మహర్షిగారు నాపై ఎంతో దయ చూపించారు. "నీవు ఈ పని వలన ...పనైనా తీరం చేరుస్తానని అనుకోవద్దు. సత్సంగీయుల ద్వారా నీకు నామప్రాప్తి ...గుతుంది" అని నాకు ఉపదేశించారాయన.

ఈ కారణం వలననే ఈ సత్యాన్ని నేను మహాత్ములకు చెబుతున్నాను – ... నామం నాల్గవ పదంలో ఉంటుంది. త్రిలోకీ కంటే వేరుగా, అతీతంగా ... దీనిని ప్రచారం చేయండి. త్రిలోకీలో ఉండడానికి మనుషత్వం గురించి ప్రచారం ...ండి.

ఈ నామమే అసలైన గురువు. నిజమైన సత్యమైన గురువు. కానీ ఈ ప్రపంచంలో ... ఒకచోటికి పరుగెత్తటం, మరోసారి మరోచోటికి పరుగెత్తటం కన్పిస్తుంది. ... గురువైనా మరణిస్తే ఇతర గురువుల దగ్గరికి వెళ్తుంటారు. కానీ అసలైన ఆ ... అక్కడ దొరకదు. ఏ గురువునైతే ప్రాప్తించుకోవలసి ఉందో ఆ గురువు లభించేది ...? ఆయన హోషియార్ పుర్, వ్యాస్, ఆగ్రా, ఢిల్లీ మొదలైన స్థానాల్లో ఉంటాడా? ... ఆయన అక్కడ ఉండడు. సత్యమైన జిజ్ఞాసువులకు, అశ్రుధారల్ని కురిపించేవారి ...యంలో ఆ గురువు లేదా ఆ భగవంతుడు ఉంటాడు. నేను సత్యం చెబుతున్నాను.

మనమందరం ఒక్కటేనని అందరికీ తెలుసు. కానీ మానవ్వులకు ఈ భ్రమ ...పోదు. కల్పనలో ఊహించుకోవటం వలన భగవంతుడు లేదా గురువు ...ంచడు. మానసిక ఆధారం, మానసిక సహాయం లభిస్తుంటుంది. కనుక నేను ...ంచిన ఉపాయాన్ని చెబుతాను.

## నామప్రాప్తికి ఉపాయం

1 నీవు ఎవరినైనా గురువు లేదా ఇష్టునిగా భావించి, విశ్వసించు. అది నేను గానీ, రాముడుగానీ మరెవరైనాగానీ – ఆ గురువును, ఇష్టుణ్ణి సంపూర్ణంగా విశ్వసించు. ఈ విశ్వాసంలో లేశ మాత్రమైనా లోపం ఉండకూడదు.

**గురు కో మానుష్ జాన్ తే, తే నర్ కహియే అంధ్ ।**
**దుఃఖీ హోయె సంసార్ మే, ఆగే యమ కా ఫంద్ ॥**

2. గురుమూర్తిని, గురు రూపాన్ని నీ అంతరంలో సాక్షాత్కరింప చేసుకో. ఇది పూర్ణగురువు మూర్తి – అనగా పూర్ణ గురువు స్వరూపమని విశ్వసించు.
3. గురుమూర్తి – గురురూపం అంతరంలో ఏర్పడకుంటే మానసిక శాంతి, రిద్ధి సిద్ధి లభించవు.

బాహ్యంగా మూర్తిపూజ చేయటం వేరు. అంతరంలో మూర్తిని ఏర్పరచుకోవటం వేరు. బాహ్యమూర్తి పూజలో విగ్రహం రాతిదో లేక ఇతర ధాతువులతో తయారుచేసిందో ఉంటుంది. అందులో కూడా పూర్ణ పురుషుని ప్రాణ ప్రతిష్ఠ చేయబడుతుంది. దాని పూజయే పూర్ణంగా భావించి చేయబడుతుంది. కానీ అంతరంలో రూపంలేని ఏ గురువు ఉన్నాడో ఆయనను మూర్తి రూపంలో ఆకృతిలో ప్రకటం, సాక్షాత్కారం చేసుకునే అభ్యాసం చేసి ఆ అమూర్త పూర్ణ గురువు దాకా చేర్చటం జరుగుతుంది. ఎందుకంటే కొన్ని స్థానాల తరువాత మూర్తి–రూపం అదృశ్యమవుతుంది. పురుషుడు ఉండిపోతాడు. ఉండిపోయిన దానిని తరువాత వర్ణన చేయబడుతుంది. నీ విశ్వాసంపై నడువు. నన్ను విశ్వసించమని చెప్పను లేదా ఇతర గురువును విశ్వసించుమనీ అనను. నీకు ఎవరిపైన విశ్వాసం ఉంటే వారిని పూజించు.

ఓ ప్రాపంచికులారా! నేను లోకంలో సత్యాన్ని వెల్లడించడానికే వచ్చాను. ధార్మిక పక్షపాతాన్ని తొలగించగోరుతున్నాను. "ఓ మానవా! నీవు స్వయంగా పూర్ణుడవు. ఆ పరమతత్వం లేదా భగవంతుడు నీలోపల ఉన్నాడు. నీ లోపల నీవు నీ గురుదేవుని రూపమును, మూర్తిని ఏర్పరచుకుంటే ఆయన లభిస్తాడు. ఆ రూపం, ఆ మూర్తి నామరూపాలదైనా కానీ లేక ఆ మూర్తి దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ దైనా కానీ లేక సంత్ కృపాల్‌సింగ్, నందూభాయీ, లేదా ఇంకా ఇతర గురువుల రూపం నీ అంతరంలో ప్రకటం కావటం ముఖ్యం" అని సంతులు చెబుతారు.

ఇక్కడ ఒక ముఖ్య విషయం చెప్పవలసి వుంది. తన గురువు పరిపూర్ణుడని (ఎవరి మూర్తి నేర్పర్చుకుని ధ్యానిస్తున్నాడో) దృఢంగా విశ్వసించి అభ్యాసం, సాధన చేసేవారు స్వయంగా తీరం చేరుతారు. కానీ ఏ గురువు లేదా ఏ మహాత్ముడు ఆ

...జాన్ని అంటే తను గురువుననే పదవిని అడ్డుపెట్టుకుని డబ్బు సంపాదిస్తాడో, ... ...లూచీపరుడు, కపటి అయ్యాడో ఆ గురువు లేక మహాత్ముడు తన గురు పదవి ... లేక మహాత్ముని పదవి నుండి పడిపోతాడు. పతనమవుతాడు. అతని జీవితంలోని ... పరిణామం నికృష్టంగా ఉంటుంది.

కనుక నా జీవితానుభవాలు, నిరీక్షణల ఆధారంగా గురువులను ప్రార్థిస్తున్నాను. ...టంటే అజ్ఞానులైన జీవులను దోపిడీ చేయకండి. వారి డబ్బును మీ విశ్రాంతికి, ...తోషాలకు ఉపయోగించకండి లేదా నోటితో తిన్నదానిని వాంతి చేసుకోవలసి ...

తప్పుడు మార్గం ద్వారా బ్రాహ్మణులు, సాధువులు దానం స్వీకరించి తింటే ...లస దానం ఇచ్చిన వారికి శుభం కలిగింది గానీ తీసుకున్న వారెంత ...య్యారో మనందరికీ తెలుసు.

**కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా । జో జస్ కీన్హ సు తస్ ఫల్ చాఖా ॥**

కనుక రాధాస్వామి దయాలుడు, కబీర్ సాహబ్‌లు చెప్పారు ఇలా –

**శిష్ కో ఐసా చాహియే, గురు కో సబ్ కుఛ్ దేయ్ ।**
**గురు కో ఐసా చాహియే, శిష్ కా కఛు న లేయ్ ॥**

"మనిషి లోపలి నుండి అతని ప్రకృతిని బట్టి, స్వభావాన్ని అనుసరించి ...ణువులు వెలువడుతుంటాయి" అని విజ్ఞాన శాస్త్రం – సైన్సు కూడా ఋజువు ... ఎవరు ఎలాంటి స్వభావం, ప్రకృతి గల పురుషుల సాంగత్యంలోకి వస్తే ...ప అలాంటి ప్రభావం పడుతూ ఉంటుంది. సంతులు లేక పూర్ణ పురుషుల ... నుండి శుభకరమైన భావనలు, హితకరమైన ధారల పరమాణువులు ...డుతుంటాయి. కానీ గురువు పూర్ణుడని విశ్వాసం లేనివారిపై ఆ గురువు స్వభావం, ... యొక్క ప్రభావం పడుతుంది. గురువు లేక మహాత్ముని హృదయంలో కపటం, ... ఉంటే ఆయనను ధ్యానించిన వారు కూడా ఆయన వలెనే అవుతారు. గురువు ...పూర్ణుడైనా శిష్యుని విశ్వాసం సంపూర్ణంగా ఉంటే, తన గురువు పరిపూర్ణుడని ...గా నమ్మితే అతడు తన విశ్వాసశక్తితో గురువును కూడా పూర్ణుడిని చేయగలుగుతాడు.

కనుక గురువులు నిష్కపటులు, నిస్వార్థులు కావాలి. వారి సన్నిధికి వచ్చిన వారికి శుభం కలగాలి. గురువుగారి పనుల వలన శిష్యుని విశ్వాసం క్షీణించకూడదు. శిష్యులు కూడా గురువును పూర్ణుడని విశ్వసించటం అత్యంతావశ్యకం.

ఈ సిద్ధాంతాన్ని అనుసరించి ఏ మనిషైనా నన్ను సాధు మహాత్ముడని భావించి సత్యంగా ప్రేమిస్తే అతనికి ధైర్యం, సంతోషం లభించకుంటే నా జీవితం నిరర్థకం. నేను ఆచరించని వాడినన్నమాట. నేను చెబుతున్నట్లుగా నేను నడచుకోవటం లేదన్నమాట.

సంతుల సత్సంగ వచనాలు సుప్రీంకోర్టు నిర్ణయాల వలె ఉంటాయి. సుప్రీం కోర్టు చట్టంలోని సిద్ధాంతాల్ని ధృవీకరిస్తుంది. వాటి ప్రకారమే మనిషి నడచుకోవాలి. వ్యతిరేకించకూడదు. అదేవిధంగా సంతులు కూడా నియమాలు చెబుతారు – నీవు నీ జీవన యాత్రను ఏ రకంగా సుఖశాంతులతో పూర్తి చేసుకోగలవో నిర్ధారిస్తారు. ఎందుకంటే అన్ని వేళల్లో ఒకటే నియమం వర్తించదు. కనుక కాలానుగుణంగా వివిధ కాలాలలో సంతులు ప్రకటమవుతున్నారు. ఆ కాలం నాటికి ఏ నియమాలు, సిద్ధాంతాలు హితకరమో వాటిని వెల్లడిస్తారు. వర్తమాన కాలానికి ఏ నియమాలు హితకరమో, వేటివలన దుఃఖాలు, కష్టాలు నివారింపబడతాయో అవి చెబుతాను. ఆ నియమాలు ఇవి –

## దుఃఖం దూరం చేసే నియమాలు

1. నీ భావనను శుద్ధంగా, స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచుకుని గురుమూర్తిని గురు స్వరూపాన్ని పూర్ణత్వం అని విశ్వసించి ఆ రూపధ్యానం చేయి. భావన లేదా కోరిక అపవిత్రమైనదై, మలినమైనదై, ఇతరులకు హాని కలిగించేదై ఉండకూడదు.
2. రూపం అనగా మూర్తిని ఏర్పరచుకోకముందు పూర్ణ పురుషుని సత్సంగం పరమావశ్యకం. దీనివలన నీ హృదయం పవిత్రం, స్వచ్ఛం కావాలి. నీ ఆలోచనా విచారాలలో, భావాలలో పరివర్తన రావాలి. శుభ, అశుభ భావనల ఫలితం ఏమవుతుందో నీవు తెలుసుకోవాలి.
3. మూర్తి అంతరంలో ఏర్పడితే నీ భావన, ఆశ, కోరిక అవశ్యం పూర్తవుతుంది, నెరవేరుతుంది.

# అశుభ భావనల పరిణామం

ని ఇచ్ఛ లేదా కామన – కోరిక అశుభమైనదైతే దాని ఫలితం కూడా అశుభమే అవుతుందని జ్ఞాపకం పెట్టుకో. ఉదాహరణకు నీవు లోభివైతే, సత్సంగం ద్వారా నీ లోభత్వం తొలగకుంటే నీవు అధిక లోభిగా మారతావు. కాముకుడవైతే అధిక కాముకుడవవుతావు మొదలైనవి. శుభ పరిణామాల బదులు అశుభపరిణామా ఎదురవుతాయి.

ఈ విధంగా ధ్యానం చేయటం వలన ఇచ్ఛా శక్తి బలిష్టమవుతుంది. నీవు బహుశా చూసే ఉంటావు మెస్మరిజం చేసేవాడు తన ఇచ్ఛా శక్తితో మనిషిని ...తుకుంటాడు, స్పృహ కోల్పోయేలా చేస్తాడు. అతడు ప్రారంభంలో ఒక నల్లని గుర్తు పెట్టుకుని అభ్యాసం చేస్తాడు. అది పుష్పంగా మారాలనుకుంటాడు. ఆ గుర్తు మెల్లమెల్లగా పుష్పంగా మారుతుంది. ఇదీ ఇచ్ఛా శక్తి యొక్క పరిణామం.

ఈ మాటలన్నిటినీ హృదయాంకితం చేసుకున్న తరువాతనే, బాగా అర్థం ... తరువాతే ముందుకు అడుగువెయ్. అశుభభావనలు లేదా తప్పుడు రీతితో ... పెంచుకోవటం వలన, కోరుకోవటం వలన ఎలాంటి పరిణామాలు ...తాయో తెలిపేటందుకు రెండు ఉదాహరణలిస్తాను. అప్పుడు విషయం బాగా ...తుంది.

(1) ... చిన్నప్పుడు మా అమ్మ నా చిన్న తమ్ముణ్ణి ఆడించమని నాకు ఇస్తుండేది. ఒక ... తమ్ముడు కింద పడ్డాడు. నేను కూడా పడ్డాను. ఆ రోజు మా అమ్మ నన్ను చాలా ... ఆ తరువాత మళ్ళీ పిల్లవాడిని నా చేతికిచ్చి ఆడించమంది. నాకు చాలా ...ంచింది. వాడిని ఆడించడానికి దూరంగా తీసుకువెళ్ళి దేవుణ్ణి ప్రార్థించాను. "... నాకు దెబ్బలు పడుతున్నాయి. కనుక వీడైనా చనిపోవాలి లేదా నేనైనా ...ాలి" అని భగవంతుణ్ణి ప్రార్థించాను. ఆ రోజుల్లో నేను సాధనైతే చేసేవాణ్ణి ... సీ రాముని భక్తుడిని. భక్తి భావం అంతరంలో ఉండేది. ఆ భావం, ప్రార్థన ...ంది. కొద్ది నెలల్లోనే నా తమ్ముడు ప్రపంచం నుండి వెళ్ళిపోయాడు.

(2) ... మొదటి పెళ్ళప్పుడు నా వయసు పదమూడేళ్ళు. నాన్నగారు చాలా కఠోర ...డు. కానీ పెళ్ళి కారణంగా 5-6 రోజుల పాటు స్వేచ్ఛ లభించింది. పల్లకీలో ... అవకాశం వచ్చింది. గౌరవం లభించింది. నాకు సంతోషమనిపించింది. మరోసారి ... బాగుండునని ప్రార్థించాను.

కొంతకాలం తరువాత నా భార్య మృతి చెందింది. దాతా దయాల్ మహర్షి మహారాజ్ దగ్గరికి లాహోర్‌కు వెళ్ళాను. "మహారాజ్! నా భార్య మరణించింది" అని చెప్పాను. "ఆమెను చంపింది నీవే" అన్నాడాయన. "ఆమె చనిపోవాలని నీవు అనుకోలేదా?" అన్నారు మళ్ళీ. నేను ఆశ్చర్య చకితుడనయ్యాను. ఈ నియమం నా అనుభవంలోకి వచ్చిన తరువాత ఇవాళ గొంతెత్తి చెబుతున్నాను – తప్పుడు రీతిలో కోరిక కోరటం లేదా అశుభ అహితకర, ఇతరులకు హాని కలిగించే భావనలు, ఇచ్ఛలను వదిలిపెట్టెయ్. కనుక సంతులు లేదా పూర్ణ పురుషుల సత్సంగం అనివార్యం. దానివలన జీవనం గడిపే రహస్యం తెలుసుకోవచ్చు. కానీ పూర్ణ పురుషుల సత్సంగం కూడా అదృష్టవశాత్తే లభిస్తుంది.

**బిన్ సత్సంగ్ వివేక్ న హోయీ । రామ కృపా బిన్ సులభ్ న సోయీ ॥**

– (తులసీదాసు)

గురువు ఎక్కడుంటాడు? గురువు నీ హృదయంలోని సత్యమైన ఆశ, ఆధారం, ఆశ్రయం. నా దగ్గరికి వస్తే నేను ఇలా చెబుతాను–

**ఢూంఢ్ ముర్ఖు కో అపనే మన్ మే, మై తో తేరే పాస్ హూ ।**
**మైం న కాశీ హూం న మథురా, మై న గిరి కైలాశ్ హూం ॥**
**తూ హువా మేరా తో మై భీ, దేఖ్ తేరా బన్ గయా ।**
**కర్ భరోసా మేరా మైం హీ, తేరీ సచ్చీ ఆశ్ హూం ॥**
**తేరే భీతర్ మేరీ బైఠక్, ఆంఖ్ సే లే దేఖ్ అబ్ ।**
**మై నహీం పృథ్వీ కీ మూరత్, మై నహీం ఆకాశ్ హూం ॥**
**కిస్ భరమ్ మే హై పడా, నిర్భ్రాంత్ చిత్ సే శాంత్ హో ।**
**ఆప్ హూం మైం యోగ యుక్తీ, ఆప్ శబ్ద అభ్యాస హూం ॥**
**రాధాస్వామీ నామ లే అవుర్, నామమే విశ్రామ్ లే ।**
**సుఖ్ లే అవురు ఆనంద్ ముర్ఖు సే, మైం హీ సుఖ్ కీ రాస్ హూం ॥**

ఈ మన హృదయంలో నివసించే సత్యగురువు జ్ఞానం నావంటి పిచ్చివారి లేదా పూర్ణ పురుషుల సత్సంగం నుండి లభిస్తుంది.

* * *

# ద్వితీయ ప్రవచనం

నీ ప్రాపంచిక దుఃఖాలను దూరం చేయడానికి నీ అంతరంలో నీ గురువు ...పం యొక్క మూర్తిని అంటే రూపాన్ని ఏర్పర్చుకోమని నేను లోగడే చెప్పాను. ... అంతరంలో ప్రగటమయ్యే మూర్తి లేదా రూపం కాలుని లేక మనసు యొక్క ... మనసు యొక్క రూపమే! మనసుతో ఏర్పరచుకున్న మూర్తి లేక రూపానికి సత్ ... ఏ సంబంధమూ లేదు. సత్సంగం ద్వారా మనసును శుద్ధిగా, పవిత్రంగా ...వారు సత్ పదమును పొందజాలరు. కానీ ఆ మూర్తిని రూపాన్ని అంతరంలో ... చేసుకోనిదే నీకు మరో ఉపాయం లేదు. ఈ కాలుని లేదా మనసు యొక్క ... రూపానికి సంబంధించిన ఒక ఉదాహరణ చెబుతాను.

ఇండౌర్‌లో సనాతన ధర్మ అనుయాయి అయిన ఓ మహిళ ఉండేది. నాకు ఆమె ... తెలియదు. ఆమె మృతి చెందింది. మరణించడానికి మందు ఆమె తన ఇంట్లోని ... సభ్యులతో "ఎనిమిది రోజుల తరువాత నీవు మరణిస్తావు. నిన్ను తీసుకు వెళ్ళడానికి ...సు" అని బాబా ఫకీర్ నాతో చెప్పారు అంది. ఇంట్లోని వాళ్ళు ఆమె మాటలను ...కోలేదు. ఎనిమిదో రోజు ఆమె జబ్బు పడింది. అంత్య సమయం సమీపించగానే ...స్వామి, రాధాస్వామి అనండి! బాబా ఫకీర్ పల్లకి తీసుకుని వచ్చారు" అంది. నేను ... సత్యం చెబుతున్నాను. నేను అక్కడికి వెళ్ళనేలేదు. మరి ఆ మూర్తి - రూపం ... ప్రశ్న ఉదయిస్తుంది. ఆమెకు అలా సూచించింది ఆమె మనసుతో ఏర్పర్చుకున్న, ... యొక్క రూపమే భవిష్యత్తును సూచించింది. మనసు యొక్క పవిత్ర ననుసరించి ... గురువు లేక నీ ఇష్టదైవం నీ జీవితాన్ని తీరానికి చేరుస్తాడు. అది తత్వం లేక ప్రకాశం. ...నా ప్రకాశం త్రిగుణాత్మక జగత్తు యొక్క సృష్టి జరిగి ఈ ప్రకాశం కాదు. సమస్త ...పం అక్కడి దాకా చేరదు. కనుక అన్నిటికంటే సులభమైన మార్గం త్రిగుణాత్మకమైన ... కంటే ఉన్నతంగా ఉన్న వ్యక్తిని ప్రేమించు. ఆయనను ప్రేమించటం వలన నీవు ...దం వరకు వెళ్ళగలుగుతావు.

## శబ్దయోగం ఎవరికి?

శబ్ద యోగం యొక్క అభ్యాసం లేక సాధన ప్రతి మనిషికీ కాదు. దీనికి అర్హులు ...? దీని గురించి స్వామీజీ మహారాజ్ ఇలా చెప్పారు-

**విషయన్ సే జో హోయె ఉదాసా పరమారథ్ కీ జా మన్ ఆసా ॥**

**ధన్ సంతాన్ ప్రీతి నహిఁ జాకే । ఖోజత్ ఫిరే సాధ్ గురు తాకే ॥**

నేను నా పుస్తకాలలో స్పష్టంగా చెప్పాను. ప్రాపంచిక వాంఛలు, వాసనలు, కోరికలు లేనివారికి, ధన సంపదలు, భార్యాపిల్లల పట్ల భ్రాంతి తొలగిపోయిన వారికి, కేవలం పరమార్ధమును ప్రాప్తింప చేసుకోవాలనే ఆశ కలిగిన వారికి శబ్ద యోగసాధన ఇవ్వాలి. ఇప్పుడు నీవు ఆలోచించు! ధన సంపదలు, భార్యా పిల్లలు మొదలైన అంశాల నుండి నీవు విముఖత చెందావా? దూరం తొలిగావా? లేదు. పిల్లలకు శబ్ద యోగం యొక్క నామదానం అందుకే ఇవ్వరు. శబ్దయోగం ప్రతివారికీ లభించే సంపద కాదు. నిర్వాణ పదం పొందాలనే కోరిక గలవారి కోసమే శబ్దయోగం.

ఢిల్లీ నివాసి శ్రీరామప్రకాశ్ తనను అంతరంలోని స్థానాలకు, పై లోకాలకు తీసుకుని వెళ్ళమని పదే పదే కోరేవాడు. "నీ ప్రాపంచిక స్థితిగతులు నష్టపోతే నా బాధ్యత కాదు" అన్నాను. అంతరంలో పైకి ఎదగడం వలన ప్రాపంచిక పనుల పట్ల విముఖత కలుగుతుందని చెప్పానుగానీ అతడు వినలేదు. అతనిలో తపన ఉందనీ, ఈ పరమార్ధం బూటకం అని అతడు భావించకూడదనీ, అతని విశ్వాసం తగ్గకూడదనీ అతనికి అంతరంలోని ముమ్ముందు స్థానాలకు స్పర్శ సంస్కారం కలిగించాను. నేను సమాధి స్థితిలోకి, ధ్యానావస్థలోకి వెళ్ళి అతని శిరసుపై చేయిపెట్టాను. కొన్నిరోజులలో అంతరంలో ఉన్నతస్థాయి దృశ్యాలు ఎదుటికి వచ్చాయి. అతనికి ప్రపంచం పట్ల అలక్ష్యం పెరిగి దైనందిన జీవితంలో కష్టాలు రాసాగాయి.

శబ్ద యోగం అందరికోసం కాదనీ, గురువులు దీనిని అందరికీ ఉపదేశించకూడదనీ ఈ ఉదాహరణ వలన మీకు అర్థమైందనుకుంటాను. నామదీక్ష అందరికీ ఒక్కటే కాదు. ఎవరికి ఎలాంటి దీక్ష శ్రేయస్కరమో పూర్ణపురుషునికి తెలుసు. ఆయన సన్నిధిలో నీ గురించి విన్నవించుకో. నీ బాధ చెప్పుకో. ఆయన ఏది ఆజ్ఞాపిస్తే దానిని పాటించు. రోగి యొక్క రోగాన్ని పరీక్షించి దాని ప్రకారం చికిత్స చేయటం డాక్టరు గారి కర్తవ్యం. రోగి ఇష్టానుసారం పనిచేయటం లేదా ఒకే ఔషధం రోగులందరికీ ఇవ్వటం శ్రేయస్కరం కాదు. డాక్టర్ గారి ఆజ్ఞ పాటించటం రోగి కర్తవ్యం.

## స్మరణ- ధ్యానం

కనుక సామాన్య జనం కోసం స్మరణ, ధ్యానముల శిక్షణ ఉంది. నీకు పరమార్థం కావాలనే కోరిక ఉంటే ముందుగా సత్సంగానికి వెళ్ళు. గురువు – ఆచార్యులు చెబితే నామం తీసుకో. దీక్ష తీసుకో. లేకుంటే సత్సంగం విను.

స్మరణ ధ్యానముల వలన లాభమేమిటంటే సత్సంగానికి వెళ్ళిన తరువాత మనసును పవిత్రం చేసుకుంటావు. నీవు ఏ రూపమును ధ్యానం చేస్తావో ఆ రూపం నీ మనసు పవిత్రతను అనుసరించి ఇకపైన నీవు ఏం చేయాలో చెబుతుంది. ఉదాహరణకు ఇందౌర్‌కు చెందిన స్త్రీకి నీవు ఎనిమిది రోజుల తరువాత మృతి పొందుతావని! నా రూపంలో ఆమె మనసు చెప్పింది కదా.

కనుక మళ్ళీ మళ్ళీ చెబుతుంటాను నీ సంకల్పాన్ని సరైనదిగా ఉండేలా చూసుకో. అంటే నీ సంకల్పంలో ఈర్ష్య, ద్వేషం, అసహ్యం, ఏవగింపు అహింస మొదలైన అశుభ భావనలు ఉండకూడదు. ఏ గురువు నుండి నామం తీసుకుని, ఎవరి ధ్యానం చేస్తావో గురువును సంపూర్ణంగా విశ్వసించి ఆయన ధ్యానమే చేయి. ఆయనను మార్చకు. నీ అంతరంలో ప్రకటమవుతున్న రూపాన్ని దృఢతరం చేసుకో. అనగా ఆ రూపం స్థిరంగా ఉండాలి. క్షణకాలం రూపం కనిపించి తరువాత విలీనమైపోకూడదు. ఆ రూపం నీ ధ్యానంలో స్థిరంగా ఉండాలి. నీ మనసు పవిత్రమైతే నిన్ను సరైన దారిలోకి తీసుకువెళ్తుంది. ఎక్కువగా కష్టపడే అవసరం లేదు. ఇది సహజ యోగం. ఈ విధంగా మనసు మెల్లమెల్లగా అదుపులోకి వస్తూ ఉంటుంది.

## గురువు

గురునామం అంటే జ్ఞానం, వివేకం. వివేకం, జ్ఞానముల పేరే గురువు. కానీ ఈ బుద్ధి, విచక్షణ, తెలివి బాహ్య పురుషునితోనే వస్తుంది. గురువు అవినాశి. ఒక దేహం పేరు గురువు కాదు. గురువంటే ఎవరో మొదటి సత్సంగంలోని ప్రార్థన శబ్దంలో వర్ణించబడింది. కనుక ఎవరైనా బయటి పూర్ణ పురుషుడు లేకుండా తత్వజ్ఞానం కలగదు.

**గురు కియా హై దేహకో, సతగురు చీన్హా నాహిం ।**
**భవసాగర్ కీ ధార్ మే, ఫిర్ ఫిర్ గోతా ఖాహిం ॥**
**గురు కో మానుష్ జాన్ తే, తే నర్ కహియే అంధ్ ।**
**హోయ్ దుఃఖీ సంసార్ మే, ఆగే యమ కా ఫంద్ ॥**

ఈ కింది శబ్దంలోని భావం కూడా పై దోహాను బలపరుస్తుంది.

గురు మధ్య ఆది అనంత, అద్భుత్ అమల అగమ అగోచరమ్ ।
విభు విరజ పార్ అపార్ నిర్గున్, సగుణ సత్య విశ్వేశ్వరమ్ ॥
జెహి మతి లఖే నహిం తేహి లఖే, సో శుద్ధ తత్వ విచార్ హై ।
జో చరణ కంవల్ కీ ఓట్ ఆయా, భవ సే బేదా పార్ హై ॥
గురు విష్ణు మూరతి శివ కీ సూరత్, గురు కో బ్రహ్మ జాన్ తూ ।
గురుబ్రహ్మ హై పరబ్రహ్మ హైం, యహ సోచ్ సమఝ్ కే మాన్ తూ ॥
కర్ గురు కీ సంగత్ రాత్ దిన్, నర జన్మ అపనా సుధార్ లే ।
దే ఫేంక్ మాయా బోఝ్ సిర్ సే, యమ కీ శీశ్ న భార్ లే ॥
సీస్ దే తన్ మన్ కో దే, గురు భక్తి రతన్ అమోల్ లే ।
రాధాస్వామీ భేద్ బతాయేం తుఝ్‌కో, హియే తరాజూ తోల్ లే ॥

ఈ శబ్దంలో వర్ణించిన గురువు శుద్ధ తత్వ విచారమే! ఈ శుద్ధ తత్వ విచారం ఏ పురుషునిలో ఉంటే ఆయనే పూర్ణ పురుషుడనబడతాడు కనుక ఆ శుద్ధ తత్వ విచారాలు పూర్ణ పురుషుని సత్సంగంలోనే లభిస్తాయి. ఆయన వచనాలను విశ్వసించి, వాటిపై నడుచుకోవటం వలన ఇహ పరలోకాలు రెండూ బాగుపడతాయి. సత్పురుషులు అనేక రకాలుగా జీవులను చైతన్యపరిచి తయారు చేయాలనుకుంటారు. పరమతత్వ ప్రాప్తికి ఉపాయం చూపిస్తారు. వీళ్ళు అందరికీ ఒకేరకమైన పద్ధతి చెప్పరు. ప్రతి ఒక్క మనిషి తత్వాన్ని బట్టి, శరీర ప్రకృతిని అనుసరించి, పరిస్థితిని అనుసరించి ఆదేశిస్తారు. మార్గం చూపిస్తారు. గురువు వాక్యమే మూలమంత్రం.

దీనికి రెండు ఉదాహరణలు చెబుతాను. విషయం స్పష్టంగా అర్థమవుతుంది.

నా తమ్ముణ్ణి దాతా దయాల్ మహర్షి శివ వ్రత్‌లాల్ మహారాజ్ సాన్నిధ్యానికి నామదానం ఇప్పించాలని తీసుకు వెళ్ళాను. నామదానం ఇచ్చారు. మా తమ్ముడి పేరు కూడా మార్చారు. అతని లోపల ప్రకాశం ఉత్పన్నం కాసాగింది. ఘంటా శబ్దం ధ్వనించసాగింది. తరువాత మహారాజ్ "సురేంద్ర! పని చేయి. సంపాదించు. తిను. చివరి సమయంలో నీకు నామం ప్రాపిస్తుంది" అన్నారు. నా తమ్ముడు రాయ్ సాహబ్ రైల్వేలో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పదవి నుండి పదవీ విరమణ చేశాడు. ఇప్పుడు కుటుంబ పరిస్థితులు వైరాగ్యం కలిగించాయి.

శ్రీ హర స్వరూప్ గుప్తగారి తండ్రి సత్సంగి. ఆయన దాతా దయాల్ దగ్గరికి ... తన పుత్రునికి నామదానం ఇమ్మని ప్రార్థించాడు. ఆయన నామదానమిచ్చాడు. ... "పెళ్ళి చేసుకో, పని చేయి. చివరి రోజులలో దానికదే పని నెరవేరుతుంది" ...న్నాడు.

పూర్ణ పురుషుని సత్సంగం, ఆయన వచనాలను అంగీకరించటమే, వినటమే ...ముఖ్యమని నాకు బోధపడింది. ఇందులోనే శుభం ఉంది.

**గురు జో కహేఁ సో హిత్ కర్ మాన్ ।**
**గురు జో కహేఁ సో చిత్ ధర్ ధ్యాన్ ॥**

పూర్ణ పురుషుల ఇష్టపదం – (మంజిలే మక్సూద్) ఈ శబ్దం ద్వారా ...స్పష్టమవుతున్నది.

**హంసా లోక్ హమారే అయిహౌ, నాతే అమృత్ ఫల్ తుమ్ పయిహౌ ।**

**లోక్ హమారా అగమ దూర్ హై, పార్ న పావే కోయీ ।**
**అతి అధీన్ హోయ్ జో కోయీ, తా కో దేవూఁ లఖాయీ ॥**

**మిరత్ లోక్ సే హంసా ఆయే, పహుప్ దీప్ చలి జాయీ ।**
**అబు ద్వీప్ మే సుమిరన్ కరి హౌ, తబ్ వహ లోక్ దిఖాయీ ।**

**మాటీ కా పిండ్ ఛూటి జాయెగా, ఔ యహ సకల్ వికారా ।**
**జ్యోఁ జల్ మాహిఁ రహత్ హై పుర ఇన్, ఐసే హంస్ హమారా ।**

**లోక్ హమారే అయిహో హంసా, తబ సుఖ్ పయి హౌ భాయీ ।**
**సుఖ్ సాగర్ స్నాన్ కరోగే, అజర్ అమర్ హోయి జాయీ ॥**

**కహే కబీర్ సునో ధర్మ దాసా, హంసన్ కరో బధాయీ ।**
**సేత్ సింహాసన్ బైఠక్ దేహోఁ, జుగ్ జుగ్ రాజ్ కరాయీ ॥**

భగవంతుడు అందరికీ శాంతిని ప్రసాదించుగాక!

* * *

# తృతీయ ప్రవచనం

**దాస్ దుఃఖీ తో మై దుఃఖీ, ఆది అంత్ త్రయకాల్ ।**

**పలక్ ఏక్ బిఘరోఁ నహీఁ, ఛిన్ మే కరూఁ నిహాల్ ॥**

**ఇలాంటి దాసుడు ఎవరు?**

ఆశ, విశ్వాసం కలిగి వున్నవాడు సత్యమైన దాసుడు.

నిరాశాభావాలు కలిగి ఉండి, పూర్ణ విశ్వాసం లేనివాడు దాసుడు అనబడడు. దాసుడనబడడానికి అర్హుడూ కాడు.

ఈ అజ్ఞానుల్లో ఆశ, విశ్వాసములను దృఢపరచడానికి, వీరిలో పూర్ణత్వం తీసుకురావడానికి సమస్త మహాపురుషులు భయానకమైన, జుగుప్సాకరమైన మాటలను చెప్పి పంథల్ని నడిపించారు. నిజానికి మనిషి యొక్క ఆశ, శ్రద్ధ, విశ్వాసములే పనిచేస్తాయి. వీటిని దృఢపరచడానికి, బలపరచడానికి సంతులు, ఫకీరుల సత్సంగాలున్నాయి.

**దేహ కే బంధ్ ఫకీర్ జబ ఆవే, నిర్బంధన్ కరే సోయీ ।**

నీ ఆశ, శ్రద్ధ, విశ్వాసములను బలపరచటానికి, పటిష్టం చేయడానికి తెలిసి నీలో విశ్వాసం ఏర్పడాలని తెలిసీ, కావాలనే దయాల్ అని రాస్తాను. కొన్నిసార్లు రాధాస్వామి అంటాను. ఎందుకంటే ఎవరికి ఏది లభించినా వారి వారి శ్రద్ధా విశ్వాసాల ఫలితమే లభిస్తుంది. ఇక దానిని అంతరంలోకి నెట్టుతాను. ఆ విశ్వాసాన్ని మీలోపల పెంచుకొమ్మని చెబుతుంటాను. గురువు నీలో వున్నాడు, నీవెంటే ఉన్నాడు. నీవు గురువును ఏదో ఒక ప్రత్యేక స్థానంలో ఉన్నాడని నమ్మినంతవరకు, నీవు నన్ను గురువుగా భావించి హోషియర్ పుర్‌లో ఉన్నాడని నమ్మినంతవరకు నీకు అసలైన వస్తువు ప్రాప్తించదు. కనుక గురు రూపాన్ని అర్థం చేసుకో.

నాకు కూడా గురురూప జ్ఞానం చాలారోజులకు అర్థమైంది. నేను దాతాదయాల్ మహర్షి గారిని ప్రేమ చేసేవాడిని. హద్దుల్లేనంతగా ప్రేమించాను. ఒకసారి దాతాదయాల్ తన స్వప్న వృత్తాంతం నాకు ఉత్తరంలో రాశాడు. ఇక ఇప్పుడీ దేహం ఉండదని

...కున్నాడు. నేను స్పృహ కోల్పోయాను. స్పృహలోకి వచ్చాక వెంటనే ఆయనకు ... టెలిగ్రామ్ పంపాను. మీరు దేహాన్ని త్యజిస్తున్నారు గానీ నేను ఇంకా అంతిమ ...నికి, చివరి పదానికి చేరుకోలేదు అని ఆ తంతిలో రాశాను. "నీవు ఇష్టపదానికి ...నికి చేరనిదే నేను శరీరాన్ని వదిలిపెట్టను" అని జవాబు తంతి ద్వారా వచ్చింది.

కాలం గడవసాగింది. కొంతకాలానికి దాతాదయాల్ శరీరం వదిలిపెట్టారన్న ... తెలిసింది. ఏడుపులు శోకాలు మిన్నుముట్టాయి. నాకీ విషయం తెలియగానే ...శాను. మొదటిసారి స్పృహ కోల్పోయిన వాడిని ఇప్పుడెందుకు నవ్వాను? ఎందుకంటే ...దట్లో నాకు గురు రూపం గురించిన జ్ఞానం లేదు.

జీవితం బాగుపడాలంటే, సంస్కరింపబడాలంటే ఏ గురువు పూజ చేయాలో ...లనుకుంటున్నాను. ఏ గురువు మహాత్యం గురించి గానం చేయబడింది? ఆ ...రువే పూర్ణ పురుషుడు. ఆయన వచనాలను గ్రహించిన వారు తరించిపోతారు. ఇది ... అనుభవంలోకి వచ్చిన విషయం.

ప్రస్తుత సమయంలో ముఖ్యంగా భారతదేశంలో ధార్మిక పక్షపాతం కారణంగా ... జరిగిందో, జరుగుతున్నదో అది అందరికీ తెలిసిందే. కనుక నేను ఈ గూఢ ...స్యాన్ని బహిర్గతం చేశాను. సంప్రదాయాల, పంథాల ద్వేషాలు తొలగిపోయి ... దేశ వాసులు సత్యమైన జ్ఞానాన్ని ప్రాప్తించుకుని తమ జీవితాన్ని సంస్కరించుకోవాలి, ...దిద్దుకోవాలని ఈ గూఢ రహస్యాన్ని అందరికీ చెప్పాను.

గతకాలంలో మహా పురుషులు నేరుగా, ముక్కుసూటిగా కాకుండా కొంచెం ...గూఢంగా, సైగల ద్వారా, సులభంగా అర్థం కాకుండా పదాల పొరలు కప్పి మరీ ...ప్పారు. నేను దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మరియు హుజూర్ సాంవలే ...హ (సావన్ సింగ్ జీ) ల ఆజ్ఞానుసారం ఉచ్చ స్వరంతో ఎలుగెత్తి సత్యాన్ని ప్రకటం ...శాను. సత్యాన్ని అరిచి మరీ చెబుతున్నాను. ఇతర పదాలలో బెత్తంతో కొట్టి చెప్పడం ...సపచ్చు. ఎందుకంటే సత్యం చేదుగా ఉంటుంది. ఇదే విషయాన్ని హుజూర్ సాం ...లేశాహ – సావన్‌సింగ్ మహారాజ్ సత్సంగంలో "మీరు నా మాట వినకుంటే కర్ర ...ట్టుకొని కొట్టి చెప్పే వారొస్తారని" చెప్పేవాడు.

గురువు పట్ల లేక పూర్ణ పురుషుని పట్ల శిష్యులు, ఇతరులు ఎలా ప్రవర్తించాలో ఆదేశిస్తున్నాను.

గురువుగారి సన్నిధిలోకి వెళ్ళినప్పుడు దీనుడివై వెళ్ళు. కానీ ఒకటి గుర్తు పెట్టుకో. దీనుడనీ అయ్యానన్న అహంకారం నామమాత్రం కూడా మనసులోకి రాకూడదు.

నేను 1905వ సంవత్సరంలో దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ సన్నిధిలోకి దీనుణ్ణీ, శరణాగతుణ్ణీ అయి వెళ్ళాను. ఏవిధంగానైతే డాక్టరు రోగిని చూసి పథ్యాన్ని చెప్పి ఔషధం ఇస్తాడో, జాగ్రత్తలు చెబుతాడో అదేవిధంగా సద్గురువు తన ఆధీనంలో వున్న శిష్యుణ్ణి గమనించి, అతనిని పరీక్షించి, పరిశోధించి, పరిశీలించి అతనికి సూచనలు చేస్తాడు. జాగ్రత్తలు చెప్పి సలహాలిస్తాడు. ఆదేశిస్తాడు. మార్గం చూపిస్తాడు. ఆ విషయం అప్పుడు అర్థం కాదు. నేను దాతాదయాల్ శరణులోకి వెళ్ళినప్పుడు నా కళ్ళు కురిపించిన అశ్రుధారలతో ఆయన ధోవతి, కుర్తా తడిసిపోయింది. ఆనాడు నా స్థితి అలా ఉంది. ఆయన నన్ను తన ఎదకు హత్తుకుని "ఫకీర్! నీవు సంతులలో – ఫకీర్‌లలో చంద్రునివి అవుతావు. నేను నీకు విశ్వాసం కలిగిస్తున్నాను. ఇది తప్పనిసరిగా జరుగుతుంది అన్నారు. ఈ మాట నాకు అప్పుడు అర్థం కాలేదు. కానీ ఆనాటి సంకేతం ఇప్పుడు ఎదురుగా ఉంది.

1945వ సంవత్సరంలో బాబా సాంవలేశాహ సావన్‌సింగ్ జీ మహారాజ్ దర్బారుకు దీనుడినై వెళ్ళాను. అహంకారినై వెళ్ళలేదు. ఆయన దగ్గరికి ఎందుకు వెళ్ళానో అనేక పుస్తకాలలో వివరించాను.

ప్రతి మనిషికీ సంతుల సాన్నిధ్యంలోకి నిర్భయులై వెళ్ళే హక్కు ఉంది. కానీ వినయంగా వెళ్ళటం ముఖ్యం, తప్పనిసరి.

ఆయనను ఏమైనా అడగాలనుకున్నా, చెప్పాలనుకున్నా అవకాశం కోసం, సమయం కోసం నిరీక్షించటం అవసరం. నీవు వెంటనే దర్శనం కావాలని కోరితే, లేదా తక్షణమే ఆయనను కలుసుకోవాలనుకుంటే అవకాశం లభించే వరకు నీకు సమయం లేదనుకుంటే, అది అమర్యాద, అసభ్యత అవుతుంది. నీవు ఎదురుచూడకుండా నీకు ఏదీ లభించదు.

నా తమ్ముడిని దాతాదయాల్ మహర్షి దగ్గరికి తీసుకువెళ్ళాను. ఆయన ...రడిగాడు. ధేరూమల్ అని చెప్పాడు నా తమ్ముడు. "అరే! ఇదేం వికృతమైన పేరు? ..ట ఉదయం సమాధి నుండి లేచాక చూస్తాను" అన్నాడు దాతా దయాల్. రెండవరోజు ..మాధి నుండి లేచి అతని పేరు సురేంద్రనాథ్ అని చెప్పి "ఇతణ్ణి కుర్చీపైన కూర్చోబెట్టు" ...న్నారు. నేను దాతా పట్ల ఎంతో వినయంగా ఉండేవాణ్ణి గనుక తమ్ముణ్ణి కుర్చీపై ..ర్చోబెట్టదలచుకోలేదు. మూడోసారి ఆయన "నేను ఆజ్ఞాపిస్తున్నాను" అనేసరికి ..ర్చీలో కూర్చోబెట్టాను. అప్పుడు ఆయన అన్న మాటలు సత్యమయ్యాయి. తమ్ముడు ..ప్పుడు చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పదవి నుండి రిటైర్ అయి నేను ఉన్న ఆధ్యాత్మిక ..తిలోకి వస్తున్నాడు.

* * *

## ఇచ్చి పుచ్చుకోవటం

నిజ స్థితి ప్రాప్తికాని ప్రతి ఒక్క గురువు, మహాత్ముడు సాహసించి ఏమీ ..చ్చుజాలడు. తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజనం కోసం గురు పదవిని నిర్వహించేవారికి ..ని కలుగుతుంది. ఉన్నతమైన మహా పురుషులకు ఏమైనా ఇవ్వాలి వారి నుండి ..కోవాలి కూడా! అన్నిటికంటే ముందు ఇవ్వాల్సి ఉంది.

**పహలే దాతా శిష్య భయా, జిన్ తన్ మన్ అర్‌పా శీష్ ।**
**పీఛే దాతా గురు భయా, జిన్ నామ దియా బక్షీష్ ॥**

ఏమీ ఇవ్వనటువంటి వానికి ఏమీ లభించదు కూడా! ఇచ్చి పుచ్చుకోవడాలు ..స్పర సంబంధిత ఆపేక్షిక శబ్దాలు. ఇవ్వటమంటే కేవలం డబ్బే కాదు. తనను తాను ..చ్చుకోవటం. లేదా శ్రద్ధ విశ్వాసం కలిగి ఉండటం. దానికి బదులుగా దొరుకుతున్నదీ ..రా నాకు లభించిన దాని విలువ ఇచ్చిన దానికంటే వేల రెట్లు ఎక్కువ.

రూపాయలిచ్చే విషయానికి వస్తే ఇచ్చే వారికి శుభం కలుగుతుంది. కానీ ఆ ..బ్బును తన స్వంతానికి స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్న మహాత్ముడు లేదా ..రువు మహాత్ముడూ కాదు. గురువూ కాజాలడు.

ఇవాళ ఓ వ్యక్తి ఎంతో శ్రద్ధతో యాభై రూపాయలు తెచ్చాడు. వాటిలో కొన్ని 'మనుష్యబనో'కు, 'శివ్' పత్రికలకు, ఇతరులకు పంచాను. అందులోనుండి ఒక్క పైసా కూడా నా కోసం దాచుకుంటే లేదా ఉపయోగించుకుంటే చివరికి అది నాకు అరిష్టదాయకం అవుతుంది.

కనుక సత్సంగీయుల డబ్బుతో గురువు, సంతు లేదా మహాత్ములు అనుచితమైన రీతిలో లాభం పొందకూడదు. వాటితో లాభం పొందిన మనిషి మునిగిపోతాడు. వారిపైన విశ్వాసం పెంచుకున్నవారు వారి వారి విశ్వాసాల కారణంగా ఇష్టపదానికి, లక్ష్యానికి చేరుకుంటారు. ఎందుకంటే ఎవరికి ఏది లభించినా విశ్వాసఫలమే లభిస్తుంది.

ఒకసారి నేను శ్రీ మేలారామ్‌జీ ద్వారా కొన్ని రూపాయలను దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్‌కు కానుక భేంట్ పంపించాను. ఆయన నాకు ఇలా రాశారు: –

**లాలచీ సీమ వ జర్ కా, క్యాం సమఝూ ఫకీర్ ।**
**మై అజల్ సే బన్‌కర్, ఆయా హూం అమీర్ ॥**
**ఆగయా హోతా తో, చిమటా లేతా గోద్ సే ।**
**దామ్ న ఉల్‌ఫత్ కే తేరే, కర్ దియా ముఝ్ కో అసీర్ ॥**
**జాన్‌కర్ ముఝ్ కో భిఖారీ, భీఖ్ దేకర్ హట్ గయా ।**
**దిల్ కీ దిల్ మే జాన్ లే, మేరా భీ హై రబ్బే కదీర్ ॥**

నేను ఇలాంటి దాతాకు ఇలాంటి చక్రవర్తి శిష్యుణ్ణి – ఆయన శిక్షణ – బోధనను చాలినంత పొందినవాణ్ణి. నా శబ్దాలను విని ఎవరైనా నన్ను విమర్శించినా, మెచ్చుకున్నా మీకు ఆ హక్కుంది. కానీ నాకు మీ అందరి కళ్యాణంతో, శుభంతోనే పని.

ఈ శిక్షణకు, బోధనకు బదులుగా పైసలు రూపాయలు అడగను. తీసుకోను. కనుక ఆ పైసలను, రూపాయలను మీ పిల్లల పెంపకానికి ఖర్చు పెట్టుకొనండి. కొంచెం కొంచెం సాధన చేయండి. వృథాగా ఎప్పుడు ఉండవద్దు.

ఈ ఇచ్చి పుచ్చుకునే విషయంలో వున్న నియమాలను మీకు చెప్పాను. సాధు మహాత్ములు, గురువులకు కూడా హెచ్చరిక చేశాను. దానితోపాటే వారి భక్తులకు, శిష్యులకు కూడా దీని రహస్యాన్ని వివరించాను.

ఈ విషయాన్నే మళ్ళీ అర్థం చేసుకో- ఇవ్వకుండా నీకు శుభం కలగదు. నిస్వార్థి అయిన గురువుకు నీ ధన సంపదల అవసరం కూడా లేదు.

**శిష్య కో ఐసా చాహియే, గురు కో సబ్ కుఛ్ దేయ్ ।**

**గురు కో ఐసా చాహియే, శిష్య కా కఛూ న లేయ్ ॥**

శిష్యుడు గురువుకు సమస్తం ఇచ్చేవాడై ఉండాలి. గురువు శిష్యుని వస్తువులను, సంపదలను ఏవీ తీసుకోని వాడై వుండాలి.

కనుక గురువు ఏం చేస్తాడు -

**గురు నహిఁ భూఖా తేరే ధన్ కా । గురు పర్ ధన్ హై నామ రతన్ కా ।**

**వే తేరా ఉపకార్ కరావేఁ । భూఖే నంగే కో దిల్ వావే ॥**

గురువు నీ ధనం కోసం ఆకలిగొనిలేడు. గురువు దగ్గర నామమనే రత్నాల ధనం ఉంది. ఆయన నీకు ఉపకారం చేస్తాడు. ఆకలిగొన్న వారికి ఆహారం ఇప్పిస్తాడు.

మోఘాలో ఒక షావుకారు ఉన్నాడు. ఆయన నాకు 300 రూపాయలు ఇచ్చాడు. వీటిని నీ సోదరునికి ఇవ్వమని చెప్పాను. అతని స్థితి బాగాలేదని నాకు తెలుసు.

"వాడు నీచుడూ, దుష్టుడూ అయ్యాడు. ఆస్తి అంతా నాశనం చేసేశాడు" అన్నాడు షావుకారు.

"ఈ రూపాయలు నీవు నాకు ఇచ్చావు. ఇప్పుడు నా మాట విను. నీ తమ్ముడు పేదవాడు. అతనికి సహాయం చేయి" అన్నాను.

ఢిల్లీలోని దయాల్ ఫకీర్ ఆత్మిక లైబ్రరీ కూడా బాబా సాఁవలేశాహ సావన్‌సింగ్ జీ మహారాజ్ ఇష్ట ప్రకారం స్థాపించటం జరిగింది. ఆయన ఆలోచన సత్యమైనదైతే ప్రకృతే ఏర్పాటు చేస్తుంది. నీకు లాభం వస్తే దీనికోసం స్థలం ఏర్పాటు చేయమని సేఠ్ దుర్గాదాసుకు బాధ్యత అప్పగించాను.

మహర్షి దాతా దయాల్ జీ మహారాజ్ సంపూర్ణ సాహిత్యాన్ని ఒక్కచోట ఏకత్రితం చేయమనీ, అలా చేస్తే ప్రచారమవుతుందని నాకు హుజూర్ సాఁవలేశాహ సావన్‌సింగ్ జీ మహారాజ్ ఆజ్ఞ ఇచ్చారు.

పరోపకారమనే క్రమంలో నాకు ఏదో ఒక ధామం లేదా డేరా నిర్మించాలనే కోరిక లేదు. ఇది సత్సంగీయులకు సౌకర్యంగా విశ్రాంతికి అనుగుణంగా ఉండి పరస్పర సహాయత కోసం అవసరం. ఇది ఆయన పని. ఇలాంటి విషయాలలో నేను కల్పించుకోను. పరోపకారం దృష్ట్యా దాతా దయాల్ విచారధార లేదా ఇతర సంతుల భావ విచారాలు వ్యాపించాలి. కనుక ఈ లైబ్రరీ నిర్మించబడింది.

## సురత్ శబ్ద యోగంలోని స్థానాల (చక్రాల) రహస్యం

**సం**తుల ఆత్మిక శిక్షణ లక్ష్యం జీవులను సత్ పదం వైపు తీసుకు వెళ్ళటమే! దశమ ద్వారం దాటాక సత్‌పదం యొక్క తలుపు ఉంటుంది. దశమద్వారం అంటే ఏమిటి? మనసు తన గారడీలు విడిచి పెట్టిన స్థితి నిస్సంకల్ప స్థితి.

**సహస్రదళ కమలం:** నీ మనసు స్థితి. ఇక్కడ మనసు అనేక ప్రకారాలుగా సంకల్పాలను చెలరేపుతుంటుంది. ఎక్కడనుండైతే సంకల్పం పుడుతుందో, చెలరేగు తుంటుందో ఆ స్థానం పేరు సహస్రదళ కమలం.

**త్రికుటి:-** ఏమిటి? ఏ గురువు నుండి నీవు నామం తీసుకున్నావో, ఏ గురువు ధ్యానం చేస్తావో, ఆయన మూర్తి అంతరంలో ప్రకటమవుతుంది. ఆ స్థానం పేరు త్రికుటి. నీవు రాముని ఉపాసకుడవైతే రాముని మూర్తి, రాముని రూపం నీ త్రికుటిని ఏర్పరుస్తుంది. లేదా ఇంకెవరిదైనా మూర్తి అనగా రూపమును అంతరంలో ఏర్పరచుకుంటే ఆ రూపం - మూర్తి ఏర్పడుతున్న స్థానమే త్రికుటి అనబడుతుంది.

మూర్తిని - రూపమును ఏర్పర్చుకోవటంలో నీవు అసమర్థుడవైతే అంతరంలో ప్రకాశమును ప్రకటం చేసుకో.

దీని తరువాత అనగా దీనికి పైన సున్న్, మహా సున్న్‌ల స్థానం వస్తుంది. ఎవరిలోనైనా ప్రాపంచిక వాసనలు, ఆశలు నిండి ఉంటే సత్ పద స్థితిని ప్రాప్తించుకోవటం కష్టం. ఈ వాసనలు లేదా కామనలు లేనప్పుడే సత్ పదం యొక్క స్థితి వస్తుంది. ఆశారహితులే సత్ పదమును ప్రాప్తించుకోగలరు. కనుక ముందుగా నీ ప్రాపంచిక వాసనలను, ఇచ్ఛలను, కోరికలను సరిచేసుకో. నిష్కామ కర్మ చేసే అలవాటు చేసుకో.

...టి పనులు, గృహస్థ వ్యవహారాలలో సైతం నిష్కామ కర్మ చేయాలి. ఇది నా ...నుభవం. నా సమస్త జీవితం ఈ ధ్యాసలోనే గడిచింది.

సున్న్, మహాసున్న్ విషయంలో నేను నా ఆలోచనా విచారాలననుసరించి ...ఖ్యానిస్తాను.

## సున్న్

నీవు ఏర్పర్చుకున్న రూపం – మూర్తి అంటే ఇంకేదోకాదు. నీ మనసుదే మరో ...పం. గురువు పట్ల ప్రేమ ఉంటే, గురువు సత్యమైన వాడైతే స్వతః సిద్ధంగా తమకు ...ముగా మనసులో నుండి ప్రాపంచిక వాసనలు సమాప్తమవుతాయి. ఏ స్త్రీకైనా ...పైనైనా ప్రేమ కలిగితే లోకులేమనుకుంటారోననే లజ్జను విడిచి పెడుతుంది. ...చెం కూడా ఎవరినీ లెక్కచేయదు. ఇదేవిధంగా మనసులో భగవంతుణ్ణి ...సుకోవాలనే ప్రేమ, తత్పరత కలిగితే వైరాగ్యం తనకు తానుగా వస్తుంది. మనసే ...తముని ప్రేమ, ప్రేమీ అయి ఉంది. తన్మయత్వం వస్తుంది. ఆనందం లభిస్తుంది.

ఈ స్థితి బాహ్య గురువు ప్రేమతో కూడా ఇంతే వస్తుంది. నేను నా అనుభవంలో ...శాను.

బస్రా బగ్దాద్ నుండి ఏడాదికో, రెండేళ్ళకో వచ్చినప్పుడు ప్రేమలో మునిగి ...ండేవాణ్ణి. దాతా దయాల్‌కు బట్టలు మొదలైనవి తెచ్చేవాణ్ణి. ఒకసారి ఆయనకు ...ంబరం తెచ్చాను. లాహోర్‌లో ఆయన నివాసానికి వెళ్ళాను. ఆ పట్టు పీతాంబరాన్ని ...నకు కట్టించాను. ఫోటో తీయించుకుందాం బజారుకు వెళ్దామని ప్రార్థించాను. ...న బయల్దేరాడు. ఆయనది కృత్రిమ వస్త్రధారణ అని తెలుస్తూ ఉంది. కానీ నా ...తోషం ముందర ఆయనకు దానిని గురించిన ఆలోచనే రాలేదు. ఆర్య సమాజానికి ...న ఓ పెద్దమనిషి మంచి ఫోటోగ్రాఫర్. ఆయన దగ్గరికి వెళ్ళాం. ఒకప్పుడు ...తా దయాల్ ఆర్య గజట్‌కు సంపాదకునిగా ఉండేవాడు. అయినా అక్కడికి వెళ్ళడానికి ...మాత్రం సంకోచించలేదు. ఆ సమయంలో నాకు కలిగిన ఆనందం, సంతోషం ...తరంలో సున్న్ స్థితిలో లభిస్తుంది. ఆ స్థితిలో ఆనంద అనుభవం కలుగుతుంటుంది. ...హరణకు ఒక పిల్లవాడు పరదేశం నుండి తిరిగి వస్తే తల్లి ఒడిలోకి తీసుకుంటుంది.

ొడుకు కలిసినందున ఆమె తన బాహ్య స్పృహ మరిచిపోయి ఆనందం అనుభవిస్తుంది. ఈ స్థితే అంతరంలోని సున్న్ స్థితిని బోధించగలుగుతుంది.

**మహాసున్న్:** అంతరంలో నిర్వికల్ప సమాధి స్థితి వస్తుంది. తన అంతరంలో తన ఇష్టదైవం పట్ల చరమ స్థాయి ప్రేమ చూపగలిగి, చూడగలిగిన వారి స్థితి నిర్వికల్ప సమాధి స్థితివలె ఉంటుంది. ఆ అనుభవాన్ని బయటి ఉదాహరణ చెప్పి అర్థం చేయించాలనుకుంటున్నాను. ఉదాహరణ మురికిదే అయినా సులభంగా మీకు బోధపడాలని చెబుతున్నాను. ఒక ప్రియుడు తన ప్రియురాలితో కలిసి సంతోషించినట్లు మనసు తన అంతరంలో తన మానసిక ప్రియతముని అనగా సత్‌గురువును కలిసి స్థిరమవుతుంది.

**భంవర్‌గుఫా:** ఈ స్థితికి చేరుకోవడానికి బయటి పూర్ణ పురుషుని సంస్కారం అవసరం. కనుక సద్గురువు దశమ ద్వారం లేదా మహాసున్న్ తరువాత లభిస్తాడని సంతుల మార్గంలో పదే పదే చెప్పబడుతుంది. మహాసున్న్ స్థితి లభించనంతవరకు మనిషి ఈ జ్ఞాన స్థితిని ప్రాప్తించుకోలేడు. కనుక ప్రాచీనకాలంలో ఉన్నతస్థాయి బోధ జనసామాన్యులందరికీ చెప్పే రివాజు లేదు. మనిషి ప్రాథమిక శ్రేణులు, దర్శించనంతవరకు ఉన్నతస్థాయి వివరాలు బోధించేవారు కాదు.

దాని తరువాత సాధన, అభ్యాసాలు లేకుండా ముందుకు వెళ్ళజాలము. సత్ పద స్థితి ప్రాప్తించుకున్న గురువు తీసుకుని వెళ్ళగలుగుతాడు. కానీ సాధకుడు మొదటి స్థానాలను సంపాదించుకుని, ప్రాప్తించుకుని ఉండి తీరాలి, అప్పుడే సత్‌పద స్థితికి ప్రయత్నించే వీలుంది.

దీని తరువాత నేను నేనే, నేను ఆయనే అన్న జ్ఞానం కలుగుతుంది. ఇక అలాంటి వారు వేదాంతి అవుతారు. సహస్రదళ కమలం నుండి సోహంగ్ వరకు మాయ, కాలుని స్థావరం ఉంది. సంకల్పంతో సంబంధమున్న పంథలు, సంప్రదాయాల దృష్ట్యా ఇది కాలుని మతం. కాలమతం. కాలమని పరివర్తనను అంటారు. సంకల్పంలో పరివర్తనం సదా జరుగుతుంటుంది. పరివర్తనం వలన కాల్ – సమయపు కాలపు అనుభవం కలుగుతుంది. కనుక ఇది కాలమతం అనబడుతుంది.

జ్ఞానం కలిగిన తరువాత దాతా దయాలునికి హారతి చేశాను. పరమ తత్వం ఈ రూపంలో వచ్చిందని అప్పట్లో నేను భావించాను. దీని తరువాత అసలైన భక్తి ప్రారంభమవుతుంది. ఇంకోరకంగా చెప్పాలంటే మానసిక భక్తి సమాప్తమవుతుంది. దానికంటే పై స్థాయి భక్తి లేక పరమతత్వం యొక్క భక్తి ప్రారంభమవుతుంది. దీనికి చాలాకొద్దిమంది మాత్రమే అర్హులు. దీనిని మున్ముందు వివరిస్తాను.

ప్రపంచం పట్ల ఆసక్తి లేని వారికి కాలం, మాయల నుండి పూర్తిగా విముక్తి లభిస్తుంది. ఈ ఆసక్తిని తుడిచిపెట్టే, తొలగించే పద్ధతి ఏమిటో చెబుతాను.

నీవు నీ ధన సంపదలను, భార్యా పిల్లలను నీవారని భావించకు. భగవంతుడు లేక ఈశ్వరుని రూపంగా భావించి ఆయన ఆటలో నీ కర్తవ్యాన్ని నెరవేర్చు. కార్యాలయానికో, దుకాణానికో వెళ్ళు. అక్కడ పని చెయ్యి. అక్కడినుండి వచ్చాక అక్కడి గురించిన చింత ఉండకూడదు. పిల్లలను పోషించు, పెంచు. తల్లిదండ్రులు, సోదరులు, అక్కచెల్లెళ్ళు మొదలైన వారికి సేవచేయి. కానీ వారిపట్ల నీకు ఆంతరిక సంబంధం, నా అనే భావం ఉండకూడదు. నీ కర్తవ్యాన్ని పూర్తి చేయమని స్పష్టంగా చెబుతున్నాను.

సత్సంగీయులు, సాధన చేసేవారు తమ మనసును పవిత్రంగా, శుద్ధంగా ఉంచుకోరు. కనుక దుఃఖమనభవిస్తుంటారు. భక్తుడు కూడా అందుకే దుఃఖితుడై ఉంటాడు. భక్తి చేస్తాడు గానీ విచారం – ఆలోచన శుద్ధిగా, పవిత్రంగా ఉంచుకొనడు. ఇందులోని రహస్యమేమిటి? ధ్యానం చేసేవారు లేదా భక్తి చేసే వారిలో అధికంగా మానసిక శక్తి వచ్చేస్తుంది. అతడేది ఆలోచిస్తాడో ఆ విచారమే పెరుగుతుంది. కన్నుక నీ ఆలోచనా విచారాలలో మాలిన్యం, హింస, ఈర్ష్య, ద్వేషం మొదలైన వికారాలు ఉంటే అవి అధిక శక్తిమంతంగా పెరిగి నీ దుఃఖానికి కారణమవుతాయి. ఈ రహస్యాన్ని బాగా జ్ఞాపకముంచుకో. దీనివల్ల నీ జీవనాన్ని నిర్మించుకునే అవకాశం లభిస్తుంది. నీ దుఃఖం దూరమవుతుంది.

బాహ్య గురువు వచనాలను గ్రహించు. వాటిని పాటించు. ఆయన వచనాల పట్ల శ్రద్ధ చూపకుంటే నీ కళ్యాణం కాదు. నీకు శుభం కలగదు. గురు వాక్యమే మూల మంత్రం. ఏ మనిషైనా నేను చెప్పినట్లు నడుచుకున్నా సుఖంగా లేకుంటే ఇందులో నా దోషముంది. డాక్టరు తప్పుడు ఔషధం ఇస్తే రోగి మరణిస్తాడు. అప్పుడు డాక్టరే అపరాధి.

ఏ గురువు చెప్పటం వలన వ్యాపారం, కుటుంబం నాశనమైతే ఆ గురువు గురువే కాదు. పూర్ణ పురుషుని వచనాలు మంగళకరమై ఉంటాయి. గురువు నామ మిస్తూ అభయపదం, శాంతిని ఇస్తాడు. ఆయన హృదయం హితంతో నిండి ఉంటుంది. ఆయన హితకరమైన భావనలే ఇస్తాడు. తీసుకునేవాడు విశ్వాసంతో గ్రహిస్తాడు.

## ఆదేశం

దాతా దయాల్ అన్ని మతాల్ని, పంథల్ని సంప్రదాయాలను ఒకే ప్లాట్‌ఫారం పైకి రావాలని బోధించాడు. కానీ సంత్‌మతం వారు లేదా రాధాస్వామి మతంలోని ఒక గురువుగారి శిష్యుడు మరొకరి దగ్గరికి రారు. రాకపోకలు వుండవు. ఇక్కడ ఒక విషయం చెప్పటం అవసరం. వారు పరస్పరం ఈర్ష్య, ద్వేషం, ఏవగింపు పెట్టుకుంటే రాధాస్వామి మత అస్తిత్వం తుడిచి పెట్టుకుపోతుంది. రహస్యాన్ని అర్థం చేసుకో. ప్రపంచంలోకి రాధాస్వామి మతం మేలు చేయడానికి, శుభం కలిగించడానికి, కళ్యాణకరం కావడానికి వచ్చింది. రాధాస్వామి మతమంటే రాధాస్వామి యొక్క అభిప్రాయం. ఈ మతం ఈ యుగంలో శుభం కలిగించడానికి, కళ్యాణకారి కావడానికే వచ్చింది. ఇది ప్రపంచంలో వ్యాప్తి చెందుతుంది.

దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ శిష్యులకు చెబుతున్నాను – అందరినీ గురు స్వరూపులుగా భావించండి. అన్ని సత్సంగాలకు వెళ్ళండి. మీ హృదయంలో నుండి ఈర్ష్య, ద్వేషం, మాత్సర్యం తొలగించండి. మీ సోదరులు, భార్యాపిల్లల పట్ల అసహ్యం, ఏవగింపు పెంచుకోకండి. నీవు గురువును ప్రేమిస్తావు. సోదరులను ద్వేషిస్తావు. మరి నీవు గురుభక్తునివా?

భార్య పట్ల ప్రేమ లేదు. తమ్మునితో, అన్నతో సహనం చూపించలేవు. గురు ప్రేమికుడ వెలా అయ్యావు? లేదు. నీవు గురుభక్తుడవనిపించుకోజాలవు. కొందరికి భాగ్యవశాన, కర్మ వశాన రోగం వస్తుంది. దానిని నీ కర్మ భోగం, కర్మ ఫలితం అని భావించి సహించు. గాభరా పడకు. కంగారు పడకు. మనసుపై అదుపుచేయి. కుటుంబ సభ్యులు కటువుగా మాట్లాడితే విని శాంతంగా ఉండగలిగితే నీవు నా గురువుకే గురువువు. ఈర్ష్య, ద్వేషం, అసహ్యం నీ నుండి దూరంగా వెళ్ళిపోతే నీలో సహన శక్తి వస్తుంది. సహన శక్తి వస్తే పనులు నెరవేరుతాయి. మనసులో నుండి ఈర్ష్య, ద్వేషం,

రోత వెళ్ళిపోతే నీవు సంతువయ్యావు. అందరితో ప్రేమగా ఉండటం కష్టం. అందరినీ ప్రేమించటం కష్టం. కనుక ముందుగా నీ పిల్లలను ప్రేమించటం నేర్చుకో. నిష్కామభావంతో వారిని పోషించు. స్వార్థం లేదా 420 చేసి భక్తి చేస్తే నీవు అపరాధివి.

## నా సత్సంగ శైలి

నా సత్సంగం సాహిత్య సంబంధమైనదో, పాండిత్యంతో కూడినదో కాదు. ఇది ఆచరణ దిశగా సాగేదీ, జీవనం యొక్క నిర్మాణ ప్రధానమైనది. ఎందుకంటే నేను ప్రతి విషయాన్నీ ఆచరించి చూశాను. వాటిలోని ఇబ్బందులు, కష్టాలు కూడా అనుభవించాను. కనుక ప్రతి మాటనూ ఆచరించే క్రియాత్మక దృష్టితో వర్ణన చేస్తాను, వివరిస్తాను.

అర్థం చేసుకునే తెలివైన వారికి నా సత్సంగం లాభదాయకమైనది. అ ఆ ఇ ఈలు చదివే వాళ్ళకు నా సత్సంగ వచనాల వలన విశేష లాభం కలగదు. నేను ఆచార్యులను, మహాత్ములను, సాధువులను ప్రార్థిస్తున్నాను. వారు నా మాటల వైపు ధ్యాస చూపాలి. వీటిలో సత్యమంటే వీటి ననుసరించి ఇతరులకు ఆదేశాలు, సూచనలివ్వాలి. హితవు పలకాలి. మార్గం చూపాలి.

జీవితం సుఖమయంగా గడపాలనే కోరిక ఉంటే నా సత్సంగం వలన లాభం పొందండి. ఇరవై నాలుగు గంటలు ఏ మనిషీ సమాధిలో ఉండజాలడు.

కనుక మనసును గురువుకు అర్పణ చేయి. గురువెవరు? నేను చెప్పిన వచనాలే గురువు. గురువాక్యమే గురువు. అదే మూలమంత్రం. నీ దృష్టి గురువు చెబుతున్న వచనాలపైనే ఉండాలి.

ఒక సమయంలో ఒక దేశంలో ప్రెసిడెంట్ ఒక్కడే ఉంటాడు. అదేవిధంగా ఒక సమయంలో గురువు కూడా ఒక్కడే ఉంటాడు. ఆ గురువు అనేది దేహం పేరుకాదు. అది సుప్రీంకోర్టు తీర్పు. అందులో నియమాలు నిర్ధారిస్తారు. ఆ నియమాలు అందరికీ వర్తిస్తాయి.

ఈ కలియుగంలో కర్మ ప్రధానమైనది. ఖ్యాల్ ఆలోచనా, విచారం, భావం, ఊహ, ప్రారబ్ధము. పై నుండి కింది వరకు సమయానుసారం చట్టం ఏర్పడుతుంది.

అప్పుడు పనులు నియమానుసారం, చట్టానికి లోబడి జరుగుతాయి. మనం రాజకీయంగా, గృహస్థులముగా, వ్యక్తిగతంగా దుఃఖితులమై ఉన్నాం. వీటికి చికిత్స గతకాలంలో ఆయా కాలాల నాటి పరిస్థితులను అనుసరించి భిన్న భిన్న రూపాలలో మన, అన్యదేశాల ఆచార్యులు, గురువులు, అవతార పురుషులు చెప్పారు. ప్రస్తుత కాలంలో కేవలం మానవత్వమే – మనుషత్వమే ధర్మం. న్యాయం. మనుష్యత్వమే మతం. ఆచారం. మానవత అంటే అర్థం దైవికమైన, ప్రాకృతికమైన, స్వాభావికమైన సిద్ధాంతాను సారం జీవితం గడపాలి. అజ్ఞానవశాన వేర్వేరు ఆదర్శమును భావించుకునే ఆవశ్యకత లేదు.

**గురు పశు నర పశు త్రియాపశు, వేద పశు సంసార్ ।**
**మానుష్ తాహి జానియే, జాహి వివేక్ విచార్ ॥**

కనుక నా కర్మ వశాన దాతా దయాల్, సాఁవలేశాహ (సావన్‌సింగ్ జీ) ఆజ్ఞానుసారం సమస్త మత మతాంతరాలు, మార్గాలు, సంప్రదాయాలు, పంథాయిల సారాంశం "మనిషివి కమ్మని" "ఇన్సాన్ బనో" "మనుష్యబనో" అని పిలుపునిచ్చాను. అంగీకరించటం, అంగీకరించకపోవటం లోకుల ఇష్టం. ప్రపంచానికి ఆ అధికారం ఉంది.

* * *

# చతుర్థ ప్రవచనం

## (ఆత్మిక సత్సంగం)

**ప్ర**పంచంలో దుఃఖపడుతున్న జీవులకు శాంతి లభించాలని నా మనసులోని ఆలోచన – ఈ ధ్యేయంతో నేను పని చేస్తాను. నా దగ్గరికి ఎక్కువగా ఏడుస్తూ వచ్చేవారిని చూసి వీరి మనసు స్థిరంగా లేదనీ, వీరి విచారంలో, ఆలోచనలలో ఏకాగ్రత లేదనీ, తమ అంతరంలో మూర్తిని – రూపాన్ని ఏర్పర్చుకోలేదు, చిత్తవృత్తిని నిరోధించలేదనీ అర్థం చేసుకుంటాను. ఇలాంటి **చంచలమైన మనసు గలవారికి చికిత్స అజపాజపం మరియు అంతరంలో మూర్తిని – స్వరూపాన్ని ఏర్పర్చుకోవటం.**

అలసిపోయిన శరీరాన్ని వత్తటం వలన, మసాజ్ చేయటం వలన అలసట దూరమైనట్లే మనసును కూడా అణచవలసి వుంటుంది. అది ఎలా అణగుతుంది? నీ ఆలోచనా విచారం నీ భావం, నిర్ణయం, తలంపు ఏకాగ్రమై లేకుంటే లేదా నీవు వ్యాకులంతో ఉంటే ఏకాంతంగా కూర్చో. సహస్రదళ కమలం (రెండు కనుబొమ్మల మధ్యకు కొంచెం పైన) స్మరణ, ధ్యానం ఆలోచనా విచారాన్ని నిలుపు. 15-20 నిమిషాలలో శాంతి లభిస్తుంది. నీవు ఏ ధర్మ పంథకు - మతాన్ని, సంప్రదాయాన్ని నమ్మేవాడివి కాకుంటే రాధాస్వామి - రాధాస్వామి అనో, రామ రామ అనే నామాలను జపించే అవసరం లేదు. ధర్మపంథ, మత సంప్రదాయాలననుసరించి శ్రద్ధతో నామం జపించటం జరుగుతుంది. విశ్వాసం, శ్రద్ధల కారణంగా నామస్మరణ చాలా ఆనంద దాయకం, ప్రభావశాలి అవుతుంది. దానివలన మనసుకు తక్షణమే శాంతి లభిస్తుంది. పంథ దృష్టితో తన ఇష్టుని మూర్తి అనగా స్వరూపం ఏర్పర్చుకోవటం అవసరం. లేకుంటే మూర్తి - స్వరూపం ఏర్పరచే అవసరం లేదు. ఇదేవిధంగా నీకు నామంపైన విశ్వాసం లేకుంటే ఒకటి నుండి వందదాక అంకెలు లెక్కపెట్టు. దానివలన శాంతి లభిస్తుంది. మనసు యొక్క చాంచల్యాన్ని తొలగించడానికే స్మరణ. అంకెలు లెక్కపెట్టడం కూడా ఒక రకమైన స్మరణే కానీ కింది స్థాయిలోని స్మరణ అనవచ్చు.

ఈ రోజు ఉదయం ఓ స్త్రీ నా దగ్గరకు వచ్చింది. చాలా బాధపడుతోంది. ఆమెను చూసి, ఆమె మాటలను విన్నాక అంతరంలో గురు స్వరూపాన్ని ఏర్పర్చుకోమని ఆమెకు చెప్పాను. గురు స్వరూపం తన అంతరంలో ఏర్పడటంలేదని అందామె. "నీ అంతరంలో గురు స్వరూపం ఏర్పడకుంటే నీ పిల్లల స్వరూపమున్ను ఏర్పరుచుకో. భర్త పట్ల ప్రేమ ఉంటే భర్త రూపాన్నే ఏర్పరుచుకో. దీనివలన నీకు మానసిక శాంతి లభిస్తుంది" అని చెప్పాను.

ఏ నామం జపించాలని ఇప్పుడిక అడిగే అవసరం లేదు. ఏదో ఒకనామ సహాయం తీసుకో. అదీకాకుంటే ఒకటి, రెండు, మూడు అంటూ అంకెలు లెక్కపెట్టు.

వాస్తవానికి అసలైన స్మరణ ఆత్మనేష్టి అయిన పురుషుడి సంస్కారంతో లభించిన నామంతో చేస్తే అధిక లాభకారి అవుతుంది. గురువు ఇచ్చిన నామమును స్మరణ చేసినప్పుడు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే అందులో ఆ

మహాపురుషుని శక్తి మిళితమై ఉంటుంది. దీక్ష ఎవరైనా పూర్ణపురుషుని నుండి తీసుకోవటం ఆవశ్యకమని నా సలహా. నాకు దీక్ష దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ నుండి లభించింది. దీక్షతోపాటు ఆయన సంస్కారాలు లభించాయి. అది ఈ శబ్దంలో స్పష్టంగా ఉంది –

**సున్ ఫకీర్ తోహి భేద్ బతావూఁ । శబ్ద యోగ్ ఖుల్ కర్ జతలావూఁ ॥**
**సహస కమల్ దల్ రహే అనేక్ । ఇస్ పద్ మే నహిఁ సూఝే ఏక్ ॥**
**యహ విరాట్ కా రూప్ కహావే । దో ప్రకార్ కే శబ్ద సునావే ॥**
**జోత్ నిరంజన్ మాయా ఈశ్వర్ । ప్రగటే మహా స్థూల్ రూపధర్ ॥**
**సహస్ ఆంఖ్ అవుర్ సహస్ కాన్ హైఁ । సహస్ కళా కే యహ స్థాన్ హై ॥**

**దేఖ్ విరాట్ కీ అగమ్ ఛవి, చిత్ మే హో పరసన్న ।**
**తబ త్రికుటీ కీ ఓర్ చల్, ధర్ గురు మూరత్ మన్ ॥**
**త్రికుటీ పద్ మే హై ఓంకారా, తిర్‌లోకీ కా సార్ పసారా ।**
**అ–ఉ–మ కా శబ్ద రసాల్, ధున్ ప్రగటే సున్ చిత్త్ సంభాల్ ॥**
**లాలీ ఉషా దృష్టి మే ఆయీ, సూరత్ దేఖ్ దేఖ్ హర్షాయీ ॥**
**గురు నే ధారా లాల్ సరూప్, శ్రుతి సంయుక్త్ త్రిలోకీ భూప్ ॥**
**సత్ రజ్ తమ్ కీ ధారా తీన్, ప్రగటీ యహాఁ సే సున్ సున్ చీన్హ॥**

**వేద ధామ్ ప్రణవ దశా, సహజ్ ఉద్గీత్ కా సాజ్ ।**
**రాగ్ సునావే అద్భుతీ, తీన్ త్రిపుటీ దల్ సాజ్ ॥**
**గురు సే భేద్ పాయ్ చల్ ఆగే । సురత్ ప్రేమ కే రస్ మే పాగే ॥**
**సున్న్ శిఖర్ చఢ్ ధ్యాన్ లగావే । యహాఁ ద్వైత్ పద్ రూప్ దిఖావే ॥**
**ధ్యేయ్ ధ్యాతా అవుర్ జ్ఞానీ జ్ఞాతా । సున్న్ మే ద్వైత్ భావ రహే మాతా ॥**
**కింగరీ సారంగీ కీ ధున్ । దోయ్ ధారా హూయీ ముఝ్ సే సున్ ॥**
**పురుష ప్రకృతి కా స్థాన్ । లీలా రచీ విచారి మహాన్ ॥**

యహ సవికల్ప సమాధి కా, ధామ హై మేరే ఫకీర్ ।
యోగీ యోగ్ కీ సిద్ధి సే, దేహ కీ భూలే పీర్ ॥
యహాఁసున్న్ తిస్ పరే రహాయీ । బ్రహ్మరేంద్ర కీ చౌకీ భాయీ ॥
ఘోర్ అంధేరా ఛాయా జహాఁ । గురు బల్ లే సురత్ చాలీ వహాఁ ॥
ప్రగటా సూర్ విచిత్ర అపారా । ఉజ్వల్ విమల్ అమల్ అతి ప్యారా ॥
మానసరోవర్ కర్ అస్నాన్ । జాయ్ లగాయా గురు కా ధ్యాన్ ।
లగీ సమాధి అఖండ అనూప్ । నహిఁ వహాఁ పర్‌జా నహిఁ వహాఁ భూప్ ॥
నిర్వికల్ప పద్ తేహి నిరఖ్, యహ అద్వైత్ కా ధామ్ ।
సాధ్ తాహి తూ సురత్ సే, లే లే గురు కా నామ్ ॥
కసరత్ అసనీస్ అవుర్ వహదత్ । తీనోఁ కా అతి భేద్ హై అద్భుత్ ॥
యోగీ జ్ఞానీ ఋషి ముని భాయీ, యహ తీనోఁ మే రహే భులాయీ ॥
సత్ చిత్ అనంద్ మే రహరాయీ । దేహ బుద్ధి సురత్ మే భరమాయీ ॥
సత్ హై దేహ యోగీ కా యోగ్ । చిత్త్ హై మన్ జ్ఞానీ కా సోగ్ ॥
ఆనంద బ్రహ్మ సురత్ కీ లీలా । మాయా కాల్ నే ఇన్ కో కీలా ॥
తీనోఁ తీనోఁ మే ఫఁసే, సతగురు మిలా న కోయ్ ।
యహ సబ భూలే ఆప్ మే, గయే భరమ్ మే ఖోయ్ ॥
జాగ్రతి స్వప్న సుషుప్తి తీన్, సృష్టి స్థితి ప్రళయ్ చీన్హ॥
కారణ సూక్ష్మ స్థూల్ కో జాన్ । బ్రహ్మ ఈశ అవుర్ జీవ పిఛాన్ ॥
శబ్ద శుద్ధ మే రహే భులానే । నహిఁ కోయి పహుఁచా ఠౌర్ ఠికానే ॥
తురియా తీత్ కా భేద్ న జానా । తురియా తీత్ కా మిలా న జ్ఞానా ॥
కైసే ఖోల్ సమఝావూఁ, మిథ్యావాద్ కో కెహి విధి గావూఁ ॥
దేహ సత్ అవుర్ కర్మ హై, మన్ చిత్ హీ హై జ్ఞాన్ ।
సురత్ ఆనంద కా రూప హై, యహ విచార్ లే మాన్ ॥
యహాఁ తక్ సబ కో గవహై భాయీ । ఆగే కే కోయీ ఖబర్ న పాయీ ॥
సున్ సతగురు కా తూ ఉపదేశా । ఆగే ధామ్ మే కర్ పర్‌వేశా ॥
భఁవర్ గుఫా కీ ఖిడకీ ఖోల్ । సున్ సోహంగ్ కీ బన్సీ బోల్ ॥

మాయా కాల్ కీ భేద్ పిఛాన్ । తబ సతగురు కా పావే జ్ఞాన్ ॥
మన్ హై జ్ఞాన్ చిత్త మేరే భాయీ। బిచలీ దశా మే న జా భరమాయీ ॥
సచ్చీ తురియా యహాఁ మిలే, తురియా తీత్ పరఖ్ ॥
దోనో కీ గమ గుఫా మే, మన్ మే అపనే నిరఖ్ ॥
చల్ ఆగే కో మర్ద్ ఫకీర్ । సత్ పద్ సత్‌గురు పద్ లే ధీర్ ॥
బీన్ కీ ధున్ వహాఁ ప్రగటీ సత్ సత్ । సత్ పురుష్ కా దరస్ పరస్ తత్ ॥
యహాఁ నహీఁ దేహా న గేహా న మాయా ।
యహాఁ నహీఁ సూరజ్ చాంద్ న ఛాయా ॥
ఏక్ సత్ కా భాన్ ఫకీరా । అలఖ్ అగమ చల్ గహి గంభీరా ॥
రాధాస్వామీ అచల్ ముకామ్ । యహాఁ మిలే సాంచా బిసరామ్ ॥
భేద్ బతాయా మూల్ యహా, సంత్ మతే కా సార్ ।
సత్ సంగత్ అభ్యాస్ బిన్, సమఝ్ బూఝ్ సే పార్ ॥
శబ్ద యోగ్ కో సాధ్ కర్, సున్ సంగత్ కే బైన్ ॥
తబ సమఝేగా తత్వ కో, తత్వ భేద్ హై సైన్ ॥
సైన్ బైన్ కో జో లఖే, సోయీ సంత్ ఫకీర్ ॥
రాధాస్వామీ కీ దయా, నహీఁ వ్యాపే భవ పీర్ ॥

దాతాదయాల్ నాకు ఇచ్చిన ఈ సంస్కారం వల్ల నా స్థితి ప్రస్తుతం ఇలా ఉంది:–

జిస్ జగహ పర్ హస్తీ నే మేరీ కయామ్ కియా ।
క్యా కహూఁ ఏ దునియా వాలోఁ కి మై హీ నహీఁ రహా ॥
అహసాస్ జిస్మానీ దిలీ అరు ఆత్మిక జాతే రహే ।
క్యా కహూఁ కిసీ కో కి మైం కిస్ జాపర్ వాసిల్ హువా ॥
గర్ వహాఁ ఠహర్‌తాహూఁ తో జబాన్ మన్ అవుర్ రూహ భీ బంద్ హోతీ హై ।
వహాఁ ఠహర్ కర్ జహాన్ వాలోఁ సే గుఫ్తగూ నహీఁ హోతీ హై ।
ఇస్‌లియే, మౌజ్ కే ఆధీన్ ఆకర్ జిస్మ మే దేతా హూఁ సదా ।
కౌన్ హో తుమ్ కహాఁ సే ఆయే, ఇస్‌కా ఇశారా దేతా హూఁ బతా ॥

ప్రపంచంలో మానవీయ జీవనం ప్రాకట్యంలోకి వచ్చినప్పుడు మనిషిలోపల ఒక చైతన్యశక్తి ఉత్పన్నమవుతుంది. అది ప్రతిమాటనూ అన్వేషిస్తుంది. ఈ అన్వేషణా క్రమంలో అనేక రకాల సాధన అభ్యాసం మొదలైనవి చేస్తుంది. మొదటి సాధన పూర్తి అయితే అన్వేషకుడు ఇంకా ఎక్కువ అన్వేషణ – పరిశోధన (రీసెర్చి) చేయడు. విషయం సత్యమే అని నాకు తెలుసు. పక్షపాతం చూపితే అది వేరే! ఇప్పుడు ఇదే మాటను నేను చెబితే లోకం రుజువు అడుగుతుంది. దీనికి ప్రమాణం సంతుల వాణి. పూజ్యులుగా నేను భావించే సంతులందరి వాణిని ప్రమాణంగా, ఋజువుగా చూపిస్తాను. పంజాబ్‌లోని వ్యాస్‌కు చెందిన బాబా జగత్ సింహ. సంతులు వర్ణించిన దాని తరువాత కూడా ఇంకా చాలా ఉందని జగత్ సింహ అనేవారని ఆయన శిష్యులు కొందరు చెప్పారు. రెండో ఉదాహరణ దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ మహారాజ్ వాణి. ఒక పుస్తకంలో మున్ముందు రాబోయే కాలం శబ్దం మరియు ప్రకాశం వైపు వెళ్తుంది అని రాశారాయన. దానిని నేను ప్రారంభిస్తున్నాను. శబ్ద-ప్రకాశాల చమత్కారాలు, మహిమలు నేడు ఉన్నట్లే భావికాలంలో ఇదేవిధంగా లోపలి శబ్దం, ప్రకాశముల అన్వేషణ జరుగుతుంది.

దాతా దయాలుని వాణి, బాబా జగత్ సింగ్ శబ్దముల ఆధారంపైన నేను సురత్ శబ్ద యోగం విషయంలో నా అనుభవాలను కొత్త తరహాలో వర్ణిస్తున్నాను. ఏ పద్ధతి, రీతి, శైలిలో దాతా దయాల్ రాశారో అది నా అనుభవం కాదు. నేను గమనించినది నేను చెబుతాను.

ఇది నా 12 సంవత్సరాల జీవితానుభవం. పన్నెండేళ్ళపాటు ఇల్లు వదిలిపెట్టాను. భార్యతో వేరుగా ఉన్నాను. ఉద్యోగంలో ఏనాడూ లంచం తీసుకోలేదు. అబద్ధం చెప్పలేదు. ఎవరినీ ద్వేషించలేదు. ద్వేషభావం చూపలేదు. ప్రభుత్వ విషయాలలో నాకు సంబంధించిన విషయాలు వచ్చినప్పుడు సత్యమే చెప్పాను. కింది ఉద్యోగులకు సంబంధించి నీతితో పనిచేశాను. పని చేయించాను.

70-72 సంవత్సరాల అన్వేషణా జీవితం నా పృష్ఠభూమి అయింది. నా మాటలను నమ్మమనీ, అనుసరించమనీ చెప్పను. నేను నా విషయం చెబుతున్నాను. కర్మ వశాన పనిచేస్తున్నాను.

ఈ ప్రపంచం అసత్యం కాదు. కేవలం మారుతూ ఉంటుంది. ఈ ప్రపంచం స్థూల ప్రకృతి వలన ఏర్పడింది. మనం మన ఉత్పత్తిని గురించి ఆలోచిస్తే మొట్టమొదట మనం తండ్రి మస్తిష్కంలో ఒక వీర్యక్రిమిగా ఉండేవాళ్ళం. ఆ క్రిమి జీవితం మన తండ్రి తిన్న భోజనం వలన ఏర్పడింది. భోజనానికి ఉపయోగించిన ధాన్యం భూమిలో పండిన పంటే. సూర్యచంద్రుల కిరణాలు నేలపై ప్రసరించనిదే ధాన్యం – పంట పండదు. మనిషిలో ఉష్ణం – వేడి ఉన్నంతవరకు జీవించి ఉంటాడు. శరీరం నుండి వేడి, అగ్ని వెళ్ళిపోతే అతడు చనిపోతాడు. మన స్థూల జీవనం ప్రకాశమని దీనివలన రుజువవుతోంది.

ప్రకాశం ఏదో ఒక వస్తువు నుండి పుడుతుంది. ఏదో వస్తువు రాపిడి లేదా కదలిక వలన పుడుతోంది. ఏ వస్తువు నుండి ప్రకాశం ఉత్పన్నమవుతుందో దాని గుణం శబ్దం. ప్రకాశం గుణం శబ్దం. మన యోగిక అభ్యాసం యొక్క అంతరీయ శబ్దం మరియు ప్రకాశం ఏదో వస్తువు యొక్క చలనంతో రాపిడితో ఉత్పన్నమవుతుంది. ఈ కదలిక, చలనం, రాపిడి పేరే అభ్యాసం.

సహస్రదళ కమలం నుండి సోహంగ్ పురుషుని స్థానం వరకు ప్రకాశం – శబ్దం యోగాభ్యాసకుల అంతరంలో ప్రకటమవుతుంది. అది వారి మనసులో పుట్టిన వాసన, ఆశ, కోరికల రాపిడి, చలనం యొక్క పరిణామమే. దీనివలన శారీరిక, మానసిక కార్యాలు, ఆలోచనా విచారాలలో ఉత్సాహం, శక్తి, సంతోషం, రిద్ధి సిద్ధి మొదలైనవి లభిస్తుంటాయి.

ప్రతి అభ్యాసికుని అంతరీయ సాధన అనుభవం వేరువేరుగా ఉంటుంది. ఎందుకంటే ప్రతి మనిషి ఆశలు, వాసనలు, సంస్కారాలు ప్రకృతి వేరువేరుగా ఉంటాయి. మహా పురుషులు సహస్రదళ కమలం నుండి సోహంగపురుషుని స్థానం వరకు లేదా భూ, భువః, స్వః, మహః, జనః వరకు సూఫీల ఆలమే ఫనా వరకు ఉన్న శ్రేణులను కాలం మరియు మాయల లోపలివేనని వర్ణించారు.

**మానసిక అవస్థ** – మానసిక స్థితి యొక్క ఉన్నతిని, శాంతిని ప్రాప్తించు కోవడానికి సహస్రదళ కమలం, త్రికుటి, సున్న్, మహాసున్న్ వరకు సాధన ఉంది. కానీ మనసు యొక్క అశాంతికి గల కారణాలను తెలుసుకోవటం కూడా అవసరం.

...నుక నేను నావీ, ఇతరులవీ జీవితానుభవాల తరువాత నిర్భయుడినై వివరిస్తున్నాను.

1. ఈ రోగం కొంతవరకు తల్లిదండ్రుల సంస్కారాల వలన వస్తుంది. దీనిగురించి ఎక్కువ వ్యాఖ్యానించటం అనవసరం. సంతానోత్పత్తి సమయంలో తల్లిదండ్రులలో ఎలాంటి భావాలు, ఆలోచనా విచారాలు ఉంటే అవే భావాలు, ఆలోచనా విచారాలు పిల్లలలో ఉంటాయి. కనుక సంతానోత్పత్తి నియమాలను తెలుసుకొని పాటించాలి. దీనికి ఉదాహరణగా నా విషయం చెబుతాను. నేను అశాంతిగా ఉండేవాడిని. ఓ రకమైన పిచ్చిలో ఉండేవాడిని. అప్పటి నా తొలి సంతానం అమ్మాయి మేధస్సు లోపంతో జన్మించింది. తరువాత మంచి సంతానం కలిగింది.

2. యుక్త వయసుకు రావడానికి ముందే కొందరు యువతీ యువకులు మానసిక వ్యభిచారులవుతారు. మానసిక బ్రహ్మచర్యం నుండి పతనమవుతారు. వారిలో మానసిక అశాంతి, చంచలత్వం పెరిగి పోతుంది. నా కర్మవశాన ప్రపంచంలోని చీవాట్లను, మురికిని సహిస్తూ గొంతెత్తి మరీ చెబుతున్నాను. భక్తి, జ్ఞానం, యోగం యొక్క ప్రబలమైన కోరిక గలవారు 70 శాతం వరకు పతితులైనవారు ఉంటారు. నిర్బలురై ఆధారం కోసం, సహాయం కోసం అన్వేషిస్తుంటారు. భక్తి, యోగం, జ్ఞానం ఈ లోపాలను పూర్తి చేస్తుంది. దీనికి ఋజువుగా నేను ఒకేమాట చెబుతాను – ఓ ప్రస్తుత, భావి భక్తులారా! యోగులారా! తర్కవాదులారా! మీ అంతరంగంలోకి తొంగి చూడండి. ఏ మనిషీ తనలోని బలహీనతలను బయటికి వ్యక్తం చేయడు. తన గౌరవ ప్రతిష్టల కోసం ప్రపంచంలో తనను తాను పవిత్రుడిననీ, ఉన్నతుడిననీ ప్రకటం చేసుకునేటందుకు ప్రయత్నిస్తాడు. ధార్మిక, మత సంప్రదాయిక జగత్తులోని వారు నన్ను విమర్శించి వ్యతిరేకించినా కర్మవశాత్తు జగత్ కళ్యాణం కోసం జాగ్రత్తగా పని చేసుకుంటున్నాను.

3. 20 శాతం మంది ప్రాపంచిక కోరికలు పూర్తి కావడం కోసం రిద్ధి సిద్ధి ప్రాప్తించుకోవడం కోసం భక్తి, యోగముల సహాయం తీసుకుంటారు.

4. 10 శాతం పైన ధార్మిక గ్రంథాల, పంథాయిల భయానకమైన మాటల ప్రభావం పడి ఉన్నందున వాటిని ప్రాప్తించుకోవాలని వారు ఇటువైపు వస్తారు. చాలా కొద్దిమంది సారతత్వం, వాస్తవాన్ని సత్యాన్ని తెలుసుకోవాలనే, అర్థం చేసుకోవాలనే కోరికతో ఉంటారు.

ఈ అన్ని విషయాలకు చికిత్స పూర్ణ పురుషుని దగ్గర ఉంది. మానసిక అశాంతిని తొలగించేటందుకు స్మరణ, ధ్యానములను ప్రస్తావిస్తున్నాను. శారీరిక, మానసిక, ఆత్మిక శక్తి పతనమైన వారికి ఏకాగ్రత వలన మళ్ళీ లభించగలుగుతుంది. ఇంకా ఎక్కువగా వివరాలు, వ్యాఖ్యానం కోసం ఆంగ్లేయ భాషలోని 'ట్రూత్' అనే పుస్తకం చదవండి.

నేను నామరూపం ప్రకటించుకోకుండా ఉన్న సంఘటన చెబుతాను. మద్రాసు ప్రాంతంలో ఒక యువ సాధువు ఉండేవాడు. గొప్పింటి సంతానం. అశాంతిని పోగొట్టుకోవడానికి, నామం ప్రాప్తించుకోవడానికి 8–10 సంవత్సరాలు ఎవరో ఒక మహాత్ముని వద్ద ఉన్నాడు. కానీ శాంతి లభించలేదు. వ్యాస్ సత్సంగి శ్రీపురి ఓ పుస్తకం రాశాడు. దానిని చదివి ప్రభావితుడయ్యాడు. మిగిలిన కొద్దిపాటి ఆస్తిని తాకట్టుపెట్టి వ్యాస్‌కు వెళ్ళాడు. అక్కడ నామదీక్ష తీసుకున్నాడు గానీ శాంతి లభించలేదు. మళ్ళీ వచ్చాడు. అశాంతిగానే ఉన్నాడు. అక్కడెవరో నా పేరు చెప్పారు. నేనా సమయంలో బెంగుళూరులో ఉన్నాను. ఓ మనిషిని వెంటబెట్టుకుని నా దగ్గరకు వచ్చాడు. అతని అశాంతికి గల కారణాలు చెప్పాను. వెంట వచ్చిన మనిషికి చాలా కోపం వచ్చింది. ఎందుకంటే యువకుని అశాంతికి కారణం చెప్పి అతడు మానసిక వ్యభిచారి అన్నాను. ఆ సాధుయువకుడు గౌరవించదగిన భక్తుడు. కానీ ఇతరులకు అతని అంతరీయ స్థితి ఏం తెలుసు? కనుక నా మాట అతనికి చెడుగా తోచింది. కోపాన్ని తెప్పించింది. నేను కూడా కటువుగా "నా అంచనా తప్పయితే మీరు మీ ఇంటికి వెళ్ళిపోండి" అన్నాను. సాధు యువకుడు ఏడవసాగాడు. "మహారాజ్! చాలాచోట్లకి తిరిగాను. అందరూ తమ శిష్యునిగా స్వీకరిస్తామన్నారు గానీ సరైన మార్గం చూపించలేదు" అన్నాడు. అతనికి చెప్పవలసిన విషయం చెప్పాను. అతడు తీసుకున్న నామం అలాగే ఉంది. కేవలం అనోపానం మార్చాను. ఈ ఉదాహరణ నా ఆలోచనా విచారాలను సమర్థించడానికి చెప్పాను. ఇలాంటివి లెక్కలేనన్ని సంఘటనలు నా అనుభవంలోకి వచ్చాయి. కనుక నేను మానసిక బ్రహ్మచర్యం పాటించమని సలహా ఇస్తుంటాను. కబీర్ సాహబ్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాడు. ఇలా –

**జహాఁ నామ్ తహాఁ కామ్ నహీఁ, జహాఁ కామ్ వహాఁ నహి నామ్ ।**

ఇంకా ఎక్కువగా తెలుసుకోవాలంటే నా 'ట్రూత్' అనే ఇంగ్లీషు పుస్తకాన్ని చదవండి.

12 సంవత్సరాలు బస్రా బగ్దాద్‌లో తపో జీవనం గడపకుంటే నేను కూడా ఈ శాంతిని పొందేవాడిని కాదు.

మానసిక స్వతంత్రత, మానసిక నిర్బలత స్థితి పేరే సోహంగం. కానీ ఈ స్థితులన్నీ పరివర్తన శీలమైనవి. నేను చెబుతున్న విషయాలన్నీ నా నిజ అనుభవ ఆధారంగానే చెబుతున్నాను. ఇందుకు సాక్ష్యంగా ఒక ఉదాహరణ చెబుతాను.

శ్రీ సంత్ సింహ హుజూర్ దాతా దయాల్ జీ శిష్యుడు. దాతా దయాల్ శరీరం వదిలాక తన అభ్యాసానికి సంబంధించి నాకు ఉత్తరం రాశాడు. నేను ఆయనకు సముచితమైన సలహాలు ఇచ్చి, ప్రాతః కాలంలో 5 నుండి 7 గంటల మధ్య సాధన చేయమని జవాబు రాశాను. ఎందుకంటే నేను కూడా ఆ రోజుల్లో ఆ సమయంలో సాధనచేసే వాణ్ణి. సాధన అతడు అంతకుముందు కూడా చేసేవాడు. కానీ ఆరునెలల్లో అధికంగా ఉన్నతిని పొందాడు. అతని అంతరంలో మలయగిరి చందన సుగంధం రాసాగింది. శిరస్సు చల్లగా అవుతుండేది. ఎందుకంటే ఈ స్థితి నాకు అనుభవంలో ఉంది. గనుక వెంటనే అభ్యాసం ఆపమనీ, నన్ను కలుసుకోమనీ టెలీగ్రామ్ ఇచ్చాను. ఆయన నన్ను కలుసుకోవడానికి ఫరీద్ కోట్‌కు వచ్చాడు. నేనతడిని చూసి సంతోషించాను. "సోదరా! ఈ సాధన అంతిమ లక్ష్యం కాదు. ఇంకా కాలం-కర్మల ఋణం తలపైన ఉంది. ప్రాపంచిక కార్యాలు నెరవేర్చు. బ్రహ్మచర్యం పాటించు" అన్నాను. అతడు తన ఆంతరిక ఉన్నతి. ఆధారం నా పైన ఆరోపించాడు. "స్వామీ జీ మహారాజ్ వాణి, దాతా దయాల్ జీ శిక్షణ - బోధనలు నీ హృదయంలో నిండి ఉన్నాయి. అవే సాధన ద్వారా నీ అంతరంలో ప్రగటమయ్యాయి' అన్నాను. కానీ అతడు ఈ మాటలతో ఏకీభవించలేక పోయేవాడు.

ఈ సందర్భంలోనే అతడు నా దగ్గరకి వచ్చి బస చేసినప్పుడు ఫరీద్ కోట్ సమీపంలో ఉన్న ఓ గ్రామంలోని ఇద్దరు ముగ్గురు సత్సంగీయులు నన్ను ఒంటెపై కూర్చోబెట్టుకుని తీసుకువెళ్ళారు. అక్కడ అరవై యేళ్ళ వృద్ధుడున్నాడు. అతడు నాతో తన స్థితిని చెప్పాడు ఇలా. కబీర్ పంథకు చెందిన ఒక సాధువు జపించమంటూ ఒక

మంత్రం ఉపదేశించాడట. ఇతడు 15 రోజుల వరకు ఒక చెట్టు కింద కూర్చుని ఆ మంత్రాన్ని స్మరించసాగాడు. అతని స్థితిలో మార్పు వచ్చింది. కళ్ళు తెరిచినప్పుడు దుప్పటి మధ్యలో నుండి వృక్షం, దాని దగ్గరలో వున్న వస్తువులు కనిపించేవి. అంతరంలో ప్రకాశం చాలా ఎక్కువగా గోచరించింది. 16 రోజులయ్యాక ఒక దృశ్యం చూశాడు. అతడు చీకటిలో నుండి వెలుపలికి వచ్చి ఆకుపచ్చని రంగులో ఉన్న అపార సముద్రంలోకి వెళ్ళాడు. ఆకుపచ్చ రంగు తప్ప ఇంకే రకమైన ప్రకాశమూ కనిపించేది కాదు. ఈ దృశ్యం చూసి గాభరాపడి సాధన ఆపేశాడు. ఇది ఎలాంటి స్థితి? ఎలాంటి శ్రేణి?" అని ప్రశ్నించాడతడు.

"సోదరా! నీవు కూడా అభ్యాసివే గదా! ఇతని ప్రశ్నకు జవాబివ్వు" అన్నాను సంత్ సింహను ఉద్దేశించి. అతడు జవాబివ్వలేకపోయాడు. నాకు దీని వాస్తవికత రహస్యం తెలుసు. ఆ వ్యక్తి అత్యంత సాధారణమైన బుద్ధిగలవాడు. "కబీర్ పంథాయి వారు నీకిచ్చిన మంత్రమేదో చెప్పు" అన్నాను. ఆ మంత్రంలో ఆకుపచ్చ అనే అర్థం వచ్చే 'హరా' శబ్దం ఒకటి తప్పకుండా ఉందనిపించింది. ఎందుకంటే నీకు ఆకుపచ్చ రంగు సంస్కారం ఉంది గనుక ఆ సంస్కారాన్ని అనుసరించి నీలోపల నీ ఆత్మ యొక్క ప్రకాశంలో ఆకుపచ్చరంగు కనిపించింది. నీకు ఈ సాధన సత్సంగం చేయించకుండా ఆ అజ్ఞాని అయిన సాధువు ఉపదేశించి వెళ్ళాడు" అన్నాను. అతడు తనకు ఉపదేశింపబడిన మంత్రం చెప్పాడు. అందులో 5 నుండి 7 సార్లు 'హరే' 'ఆకుపచ్చ రంగు' అనే అర్థం వచ్చే శబ్దం ఉపయోగింపబడింది.

ఈ ఉదాహరణ వలన ఒక విషయం స్పష్టమవుతోంది. ఎలాంటి సంస్కారాలు, విచారాలు మనిషి మస్తిష్కంపై ప్రభావం చూపితే అవే సాధనలో దృష్టిగోచరమవుతాయి.

ఈ ఉదాహరణతో మరియు నా జీవనస్థితి వలన నేను చాలా కాలంవరకు త్రికుటి, సున్న్, మహాసున్న్‌ల స్థితులలో ఉంటూ ఉండేవాడిని. నేను శారీరిక, మానసిక స్వభావం కారణంగా నాలో స్థిరత్వం రాలేదు.

కనుక సహస్రదళ కమలం నుండి సోహంగం వరకు అభ్యాసం చేస్తున్న ఏ మనిషైనా అతని ఆచరణ, దైనందిన దినచర్య ఆలోచన విచారంతో ఒకేస్థితిలో ఉండజాలదు.

సంతులు ఈ త్రిగుణాత్మక జగత్తుకు ఆవల ఒక నాల్గవ స్థితిని వర్ణించారు. ఇక్కడికి చేరాక ఈ త్రిగుణాత్మక జగత్తు యొక్క పరివర్తన శీలమైన స్థితి ప్రభావాల నుండి మనిషి ప్రభావితుడు కాదు. అతనిపై ఈ ప్రభావం పనిచేయదు. ఆ నాల్గవ పదం ఇది అతడు స్వతః స్వభావంతో ఏ శ్రమ, కోరిక లేకుండానే ప్రకాశం, శబ్దముల రూపుదవుతాడు. ఈ ప్రకాశ, శబ్దములను బహుశా సంతులు సత్ పదం అన్నారేమో! రాధాస్వామి దయాలుని వాణిలో ఇలా వచ్చింది -

**"సేత్ సింహాసన్ ఛత్ర విరాజే। అన హద్ శబ్ద గైబ ధున్ గాజే" ॥**

**కబీర్ కూడా ఇలా అన్నారు -**

**"సహ జే హీ ధున్ హోత్ హై, హర్ దమ్ ఘట్ కే మాహం।**
**సురత్ శబ్ద మేలా భయా, ముఖ్ కీ హాజత్ నాహం" ॥**

నేను ఈ స్థితిని నా జీవితంలో బస్రా బగ్దాద్‌లోనూ, ఇక్కడ కూడా ప్రాప్తించుకున్నాను. ఇందులో నాకు ఆనందం, సంతోషం, ప్రకాశం లభించాయి. కానీ ఆంతరిక తీవ్ర ఆకాంక్ష తొలగిపోలేదు. నా జీవనం ఆ తీవ్ర ఆకాంక్షను తొలగించేదీ, శాంతి స్థితిని ప్రాప్తించుకోవటంలోనే గడిచింది. శ్వేతవర్ణపు ప్రకాశం, స్వతః అనహద ధ్వనిని విన్నవారికి కూడా విక్షేపం జరుగుతూ ఉంటుంది. అనగా వారు సైతం పడిపోతుంటారు. ఎందుకంటే నేను స్వయంగా పడిపోతున్నాను. ఈ గ్రంథాల ఆధారంగా కాకుండా మహాత్ములు తమ ఆచరణను వివరిస్తూ, వర్ణిస్తూ సత్సంగం చేయిస్తే ఎంతో బాగుంటుంది.

ఇక చివరికి ఏ వస్తువు నాకు శాంతిని ప్రదానం చేసింది? నేను ఈ "స్వేత్ సింహాసన్ ఛత్రవిరాజే - అనహద శబ్ద గైబ ధున్ గాజే" స్థితిని పొందాను. కానీ అక్కడ కూడా స్థాయిగా, నిలకడగా నిలబడలేకపోయాను. నేను ఇంకా అన్వేషణ కొనసాగించాను.స్వతః, తమకుతాముగా సహజంగా నా అంతరంలో ప్రకటమయ్యే శబ్ద ప్రకాశాల మధ్యలోనుండి వెళ్ళి ముందుకు సాగాను. ఆ తరువాత శారీరిక, మానసిక, చైతన్యవంతమైన ఆత్మిక స్థితిని నన్ను నేను మరిచిపోయిన అనుభవం కలిగింది. ఇక అక్కడ నేను లేను. నీవు లేవు. ప్రపంచం లేదు. ప్రకాశం లేదు. శబ్దం

లేదు. గురువు లేదు. శిష్యుడు లేదు. ఇలాంటి స్థితి ప్రాప్తించింది. ఆ స్థితిని నీవు ఆశ్చర్యం హైరత్ అను, ఉన్మని అను, అకాల్ అను, అనామ్ అను. అరూపమను, ఆ వర్ణమును రంగురూపులు లేని స్థితి అను, లామకాన్ (ఇల్లు కూడా అనలేని స్థానం) అను. ఏదైనా అను. ఉదాహరణకు కబీర్ సాహబ్ వాణి కూడా చెబుతున్నది ఇదే-

**1.** **దూర్ గవన్ తేరా హంసా హో, ఘర్ అగమ్ అపార్ ।**
**నహిం వహాం కాయా నహిం వహాం మాయా, నహిం వహాం త్రిగుణ పసార్ ॥**

**2.** **చార్ వర్ణ్ వహాం హై నాహీం, నహీం వహాం వేద విచార్ ।**
**జప తప సంయమ తీరథ్ నాహీం, నాహీం ప్రేమాచార్ ॥**

**3.** **పాంచ్ తత్వ్ నహిం ఉత్పత్ భయే హైం, సో పర్‌లయ్ కే పార్ ।**
**తీన్ దేవ్ నా తైంతీస్ కోటి, నహిం దసోం అవతార్ ॥**

**4.** **సోలహ శంఖ్ కే ఆగే హోయీ, సమరథ్ కా దీదార్ ।**
**సేత్ సింహాసన్ ఆసన్ బైఠే, జహాం శబ్ద ఝున్‌కార్ ॥**

**5.** **పురుష రూప కా వరణూం మహిమా, తిన్ గతి అపరంపార్ ।**
**కోటి భాను కీ శోభా జిన్‌కీ, ఏక్ ఏక్ రోమ్ ఉజార్ ॥**

**6.** **క్షర్ అక్షర్ దోనోం సే న్యారా, సోయీ నామ్ హమార్ ।**
**సార్ శబ్ద కో లేకర్ ఆయో, మృత్యు లోక్ మంఝార్ ॥**

**7.** **చార్ గురు మిల్ థాపల్ హో, జగ కే హై కఢియార్ ।**
**ఇన్ కర్ బహియాం పకడ్ రహో హో, హంసా ఉతరో పార్ ॥**

**8.** **జంబూ దీప్ కే తుమ్ సబ హంసా, గహ లో శబ్ద హమార్ ।**
**దాస్ కబీరా అబ్ కీ బిరియాం, నిర్గుణ కీ టకసార్ ॥**

ఆ స్థితిని అనుభవించాను. సంత్‌లందరూ సంత్ కబీర్, గురునానక్, దాదూ, పల్టూ మొదలైనవారు ఈ పైన చెప్పిన స్థితిని తమ లక్ష్యంగా, ఇష్టునిగా చెప్పారు. ఈ స్థితి నుండి ఉన్నతి జరుగుతూ వుంటుంది. కానీ ఈ అనుభవంతో 'నేను ఎవరిని' అనే

జ్ఞానం కలిగింది. నేను ఒక శారీరిక, మానసిక, ఆత్మిక గ్రంథిని. ఈ భగవంతుని లీలలో, క్షోభలో ప్రకటమయ్యాను. భ్రమ, అజ్ఞానం కారణంగా నన్ను నేను ఒకరికి తండ్రిని, మరొకరికి కొడుకును, ఇంకొకరికి సోదరుణ్ణి, హిందువును, బ్రాహ్మణుణ్ణి లేదా ఏదో మతం యొక్క ప్రేమికుడను లేక భక్తుడను, యోగిని, జ్ఞానిని అయి నన్ను నేను పొరపాటుగా అర్థం చేసుకుని సుఖదుఃఖాల జంజాటంలో చిక్కుకోసాగాను. దీనిని గురించిన జ్ఞానం కలిగాక, నన్ను నేను తెలుసుకున్నాను. కానీ ఈ స్థితిని ప్రాప్తించుకోవడానికి నా అనుభవంలో ఒక విషయం అవసరం. దానిని ఈ కింది శబ్దంలో వర్ణించటం జరిగింది.

1. జో అప్‌నే అంతర్ నిష్కపట్ నిష్కామ్ నిస్వార్థీ బనే ।
ఆస్ జగ్ కీ జబ్ తక్ న టూటే కోయీ ఇస్ రాహ న ఆ సకే ॥

2. పూర్ణ త్యాగీ న బనే జబ్ తక్ న మేటే మన్ కే సబ్ సంకల్ప్ ।
యహ అవస్థా ఆతీ నహీఁ హై యహ హై మేరా జాతీ అనుభవ్ ॥

3. నిస్సంకల్ప్ కోయీ హో నహీ సక్‌తా జబ్ తక్ న మన్ థక్ జాయ్ ।
కర్మ భక్తి జ్ఞాన్ కే జజ్‌బే కీ ఇన్తహా బిన్ యహ న కాబూ ఆయె ॥

4. నిష్కామ్ బన్‌కర్ కర్మ కర్‌నా హై లాజిమీ ।
ప్రేమ భక్తీ కా భీ నిష్కామ హోనా హై లాజిమీ ॥

5. నిష్కామ్ జ్ఞాన్ విచార్ హోగా జబ్ థకేగా మన్ యహ ।
మన్ జబ్ థక్ గయా నిశ్చలతా హై ఫిర్ లాజిమీ ॥

జీవితం ఉన్నంతవరకు నా సురత్ తనను తాను ప్రకృతికి, దైవానికి అర్పణచేస్తూ ఉంటుంది. అన్ని రకాల అహంకారాలను వదిలిపెట్టి ఇప్పుడు నా జీవితం గడుస్తోంది. ఈ స్థితి లేక అంతరీయ ఆచరణ, జీవన రీతి పేరు నా సమస్త జీవితాన్వేషణ తరువాత రాధాస్వామి ధామమని తెలుసుకున్నాను.

ఓ నందూ భాయీ! ఇది నేను నా జీవితంలో ప్రాప్తించుకున్న రాధాస్వామి ధామం యొక్క వాస్తవికత. ఇతర మహాత్ములు వారి జీవనరీతి, ఆచరణ, జీవనాధారంగా

నేను చెప్పింది తప్పు అని భావిస్తే ఈ నా మాటలను ఖండించే హక్కు వారికి ఉంది.

నేను నా జీవితంలోని నిజ అనుభవాల ఆధారంగా పిలుపునిచ్చాను. "ఓ మానవా! నీవు ఏ మతం సంప్రదాయం, పంథ లేక ఇంకేదైనా ఇతరమైన అహంకారంలోకి రావద్దు. కొన్నిరోజుల సాధన, సత్సంగం వలన నిన్ను నీవు తెలుసుకుని మనిషివి అయి జీవితం గడుపుకో. కనుక దాతాదయాల్ ఆదేశానుసారం జీవిస్తున్నాను. ఆయన నాతో "ఫకీర్! కాలం మారిపోతుంది. దశ మారిపోతుంది. మతం లేక పంథ సమాప్తమవుతుంది. నీవు శరీరాన్ని త్యజించడానికంటే ముందుగా శిక్షణ – బోధనలో మార్పు చేయాలి" అన్నారు ఈ కర్మవశాన జగత్ కళ్యాణం కోసం పిలుపు నిస్తున్నాను. త్రిగుణాత్మక జగతిలో సఫలత కోసం నీ ఇచ్ఛ లేక వాసన అనుసారం సహస్రదళం నుండి సోహంగపురుష స్థానం వరకు గల స్థానాలలో నిలిచి మీ మీ గురువుల ఆజ్ఞను అనుసరించి సాధన చేయండి. మీ ఆలోచనా విచారాలను, భావాలను పవిత్రంగా, శుభకరమైనవిగా ఉండేలా చూసుకొనండి. ఎందుకంటే ఈ స్థానాలలో అభ్యాసం చేయటం వలన అంతరంలో దాగి ఉన్న వాసన, ఉన్నతి పొందుతుంది. నిర్వాణం లేక జనన మరణాల నుండి ముక్తి పొందాలని కోరుకునే వారు నాల్గవ పదం సాధన చేయాలి.

## ప్రార్థన

ఓ పరమ తత్వ ఆధారుడవైన దాతా దయాలా! నా ప్రార్థన విను. నన్ను ఇప్పుడు ఈ ప్రపంచపు ఆట నుండి శాశ్వతంగా వీడ్కోలు ఇప్పించి నీ స్వరూపంలో విలీనం చేసుకో. నీ దయకు హద్దుల్లేవు. నాలో వందనమర్పించే శక్తి లేదు. స్తుతి చేసే ధైర్యం లేదు. నిశ్శబ్ద సముద్రంలో మునకవేయ గోరుతున్నాను.

## వందన

**తేరీ దయా కా దృఢ విశ్వాస్ హువా ।**
**చరణోఁ మే పడా నిజ దాస హువా ॥**

**1. కరూఁ బినతీ దోవు కర్ జోరీ, అరజ్ సునో రాధాస్వామీ మోరీ ।**
**సంసార్ సే సహజ్ ఉదాస్ హువా, చరనోఁమె పడా నిజ దాస హువా ॥**

2. సత్ పురుష్ తుమ్ సత గురు దాతా, సబ్ జీవోంకే పితు అవుర్ మాతా ।
ధారస్ బాంధీ ఘట్ మే ఉజాస్ హువా, చరణోం మే పదా నిజ దాస హువా ॥

3. దయా ధార్ అపనాకర్ లీజే, కాల్ జాల్ సే న్యారా కీజే ।
తబ సమఝూంగా మాయా కా నాశ్ హుఖా, చరణోం మే పదా నిజ దాస్ హువా ॥

4. సత్ యుగ్ త్రేతా ద్వాపర్ బీతా, కాహు న జానీ శబ్ద కీ రీతా ।
సబ మే అజ్ఞాన్ కా బాస్ హువా, చరణోం మే పదా నిజదాస్ హువా ॥

5. కలియుగ్ మే స్వామీ దయా విచారీ, పర్ గట్ కర్ కే శబ్ద పుకారీ ।
విద్యా సత్ జ్ఞాన్ కా భాస్ హువా, । చరణోం మే పదా నిజ దాస్ హువా ॥

6. జీవ కాజ్ స్వామీ జగ్ మే అయే, భవసాగర్ సే పార్ లగాయే ।
తబ దుఃఖీ జీవ సుఖరాస్ హువా, చరణోం మే పదా నిజ దాస్ హువా ॥

7. తీన్ ఛోడ్ చౌథా పద్ దీన్హా, సత్తనామ సతగురు గతి చీన్హా।
అనుభవ కా ఆప్ వికాస్ హువా, చరణోం మే పదా నిజ దాస్ హువా ॥

8. జగ్ మగ్ జ్యోత్ హోత్ ఉజియారా, గగన్ సోత్ పర్ చంద్ర నిహారా ।
ఘట్ బ్రహ్మరేంద్ర కైలాస్ హువా, చరణోం మే పదా నిజ దాస హువా ॥

9. సేత్ సింహాసన్ ఛత్రవిరాజే, అనహద్ శబ్ద గైబ్ ధున్ గాజే ।
హియ ఉమగా హర్ష హులాస్ హువా, చరణోంమే పదా నిజ దాస్ హువా ॥

10. క్షర్ అక్షర్ నిఃఅక్షర్ పారా, వినతీ కరే జహాం దాస్ తుమ్హారా ।
పృథివీ ఛుటీ గుజర్ ఆకాశ్ హువా, చరణోం మే పదా నిజ దాస్ హువా ॥

11. లోక్ అలోక్ పావూం సుఖ్ ధామా, చరణ్ శరణ దీజే విశ్రామా ।
రాధాస్వామీ చరణ నివాస్ హువా, చరణోం మే పదా నిజ దాస్ హువా ॥ ॥తేరీ॥

వందన తరువాత సత్సంగం సమాప్తమైంది.

* * *

# విశ్వధర్మం

(ధర్మం అనే పదానికి మతం, వేదోక్త విధి, కర్తవ్యం, న్యాయం, స్వభావం, ఆచారం, ఔచిత్యం, పుణ్యం అనే అర్థాలున్నాయి.)

దైవేచ్ఛ పిచ్చివాణ్ణి చేసింది. నా తీవ్ర ఆకాంక్ష నన్ను దాతాదయాల్ మహర్షి గారి చరణాలలోకి లాక్కువెళ్ళింది. ఆయనను ఆ పరమతత్వాధారుడుగా భావించి సమస్త జీవితం గడిపాను. ఆయన ఈ జగత్ కళ్యాణ కార్యాన్ని నాకు అప్పగించారు. దైవేచ్ఛ వల్ల మానసిక, ఆత్మిక కళ్యాణం కోసం, శుభం కోసం, మంచి కోసం నాకు బోధపడిన దానిని, నా అనుభవంలోకి వచ్చిన దానిని నిర్భయుడినై, నిష్కపటినై, నిస్వార్థుడనై, నిర్ద్వేషంతో, నిష్పక్షమై చెప్పాను.

ఈ జాగ్రదవస్థలో రాజనీతికి సంబంధించిన చట్టం ఆధీనంలో ఉండడానికి వివశులం. ఉండకుంటే గత్యంతరం లేదు – కనుకనే చెబుతున్నాను. ప్రస్తుత డెమోక్రసీ – (ప్రజాతంత్ర ప్రణాళిక, ప్రజాతంత్ర పద్ధతి) నియమాలలో అనగా ఎన్నికల విధానంలో మార్పు తీసుకురాకుంటే, పరివర్తన చేయకుంటే పరిపాలనా సంబంధమైన శాంతి అసంభవం. కనుక ఆయా సమయాల పరిస్థితులు ఇందులో మార్పు తీసుకురాకుండా ఉండవని సూచిస్తున్నాను. త్వరలోనే పరివర్తన వస్తుందని నా అనుభవం చెబుతోంది. ఈ డెమోక్రసీ అనేది యాంటీ డెమోక్రసీ రూపంలోకి మారిపోతుంది. కనుక ప్రపంచంలోని ధర్మాచార్యులను, గురువులను ప్రార్థిస్తున్నాను. మీరంతా ఒక్కటై వేర్వేరు మతాలకు బదులుగా ఒక్క దైవికమైన, ప్రాకృతికమైన మతాన్ని– ధర్మాన్ని గ్రహించండి. ఒక్క విశ్వం, ఒక్క ధర్మం (one world and one religion) అనే ఆలోచనను మీ మేధస్సులలో నింపండి. కలియుగంలో సంతులు ఇందుకోసమే ప్రకటమయ్యారు. వాళ్ళు సత్సంగ క్రమం ప్రారంభించారు. అసలైన నామం ఎవరైనా పూర్ణ పురుషుని వాక్యమని చెప్పారు. 'గురుర్వాక్యం మూల మంత్రం'. గతంలోని పూర్ణ పురుషులు ప్రస్తుతం మీకు సహాయపడజాలరు. వారి వాణి, ఉపదేశం సత్యమే. కానీ అది ఆనాటి కాలానికీ ఉపయోగకరమైనది. కానుక పాత చూపును విడిచిపెట్టు. స్వామీ జీ మహారాజ్ కథనం ఇలా ఉంది–

**లీక్ పురానీ ఛోడ్ తేరే భలే కీ కహూం ।**

మానవతా నియమాలను పాటించేవారు ప్రభుత్వంలో ఉండాలి. వారే శాసకులు కావాలి. ఇంతమాత్రం నేను సంకేతం చేస్తాను. ఈ కలియుగంలో సంత్ కబీర్, గురునానక్, రాధాస్వామీ దయాల్, హుజూర్ సాంవలేశాహ - సావన్‌సింగ్, దాతా దయాల్ మహర్షి శివవ్రత్ లాల్ జీ మొదలైనవారు ప్రారంభించారు. ఇంకా జీవితం ఉంటే 'మనుష్యబనో' పత్రికలో ప్రాకృతిక, దైవిక మతం ధర్మమును విజ్ఞాన పద్ధతిలో శబ్ద ప్రకాశాలు, ఏకాగ్రతల ఆధారంపై ఇంకా ఎక్కువగా వ్యాఖ్యానిస్తాను.

## విశ్వ-ధర్మ- సమ్మేళనం పై నా అభిప్రాయం - ఆలోచన

నా చిరకాల అభిలాష ఒకటుంది. అన్ని మతాల -ధర్మాల పూజ్యులైన మహాత్ములు ఒక్కచోట (ఏకత్రితమై) కలిసి తమ స్వానుభవాలను నిష్పక్ష భావంతో ఒకరికొకరు వెల్లడించుకోవాలి. దానివలన గ్రంథాలను అర్థం చేసుకోనందున కలిగిన భ్రమలు, అజ్ఞానం, మిథ్యా జ్ఞానం తొలగిపోతుంది.

1. నేను జీవితమంతా ఆ పరమ తత్వ అన్వేషణలోనే గడిపాను. ఇంకా ఇప్పటికీ అన్వేషిస్తూనే ఉన్నాను. అప్పుడప్పుడు ఒక స్థితిలోకి వెళ్తుంటాను. అక్కడ నాకు నా శారీరిక, మానసిక స్పృహ ఉండదు. శబ్ద ప్రకాశాలు కూడా లుప్తమవుతాయి. నా అస్తిత్వం ఒక అనిర్వచనీయమైన, అపరిమితమైన రూపంలోకి మారిపోతుంది. ఎవరికి ఏది లభించినా వారి వారి మానసిక శ్రద్ధ, విశ్వాసాల ఫలమే అని. నా నిజమైన, నా స్వానుభవ ఆధారంపై చెబుతుంటాను అని.

2. మనిషి తన శారీరిక, మానసిక, ఆత్మిక ఆవశ్యకతలను పూర్తి చేసుకోవడానికి సహాయాన్ని కోరుకుంటాడు. శారీరిక అవసరాలు తీరాలంటే ఉదాహరణకు తిండి, బట్టలు, ఇల్లు, ఔషధాలు మొదలైనవి కావాలి. వాటిని పొందడానికి ప్రతి ఒక్క మతం, ధర్మ పంథాయిలు సమయానుసారం పరస్పర సహకారం వలన శ్రమించి వాటిని ఉత్పన్నం చేయడానికి సామాజిక నియమాలు ఏర్పరచుకోవాలి.

పనిచేసే పద్ధతి ఏదైనా లక్ష్యం ఇదే అయి ఉండాలి. సమస్త ప్రజలను ఈ

పనికిగాను మత ధర్మముల నియమాలతో బంధించారు. ఈ రహస్యాన్ని అర్థం చేసుకోలేని అజ్ఞానులు రకరకాల పనులు చేసేవారితో వృథాగా జగడమాడారు. మన సామాజిక జీవనంలో దుఃఖం, కష్టాలు పెరిగాయి. ఈ ఆలోచన ద్వారా, భావం వలన ప్రతి ఒక ధర్మం లేక పంథ యొక్క ఆత్మ లేక మూలం ఒక్కటే. కాగా బయటి భేద భావాలన్ని కల్పితమే.

3. మానసిక స్థాయిపై తనను తాను సంతోషంగా ఉంచుకోవడానికి మానసిక సహాయం అవసరం. దీనిని ధర్మం, సంప్రదాయం, పంథ, ప్రతి పరిస్థితులననుసరించి ఏదో ఒక రూపంలో విశ్వసిస్తారు. సహాయపడే సాధనంగా ఎవరో ఒక దేవతనో, పీర్ పైగంబర్‌నో, గురువునో లేక అవతార పురుషుడినో మానసిక సహాయం కోసం ఏర్పరచుకుంటారు. ఎవరికి ఏ రకంగా ఎవరి నుండి సహాయం, ఆధారం లభిస్తే ఆయా దేవతను, ఇష్టుడిని గొప్పగా చెప్పి దప్పుకొట్టారు. కానీ ఈ సహాయం నిజానికి తన శ్రద్ధ, విశ్వాసముల రూపమే! ఈ రహస్యాన్ని అన్ని మతాలు, మతాంతరాలు, ధర్మాలు గుప్తంగా ఉంచాయి. జీవుల అజ్ఞానాన్ని తొలగించడానికి, మత, మతాంతరాల ద్వేషాన్ని రూపుమాపడానికి స్పష్టంగా వెల్లడించాను.

4. మనిషి మనసు అత్యంత చంచలమైనది. భ్రాంతి, అధైర్యములే అశాంతికి కారణం. ఈ మానసిక దోష నివృత్తి కోసం స్మరణ, ధ్యానం, జపం మొదలైన వేర్వేరు ఉపాయాలు చెప్పబడ్డాయి. నిజానికి మానసిక శాంతి ప్రాప్తించిందంటే అది చిత్తవృత్తి ఏకాగ్రత పరిణామమే! మనిషి అజ్ఞానం వలన జపం మొదలైన వర్ణాత్మక శబ్దాల పైన పరస్పరం ద్వేషిస్తారు. కలహించుకుంటారు. చిత్తఏకాగ్రతే నిజమైన శాంతి. భగవంతుణ్ణి నమ్మని వారికి చిత్తంలోని అశాంతిని తరమడానికి ఒకటి, రెండు, మూడు, నాలుగు అంటూ అంకెలను లెక్కించమని, జపించమని చెప్పాను. అది సఫలమైంది. అంకెలు లెక్కిస్తూ చిత్తం ఏకాగ్రత చెందగా శాంతి పొందిన వారి ఉదంతాలున్నాయి.

5. ఆత్మిక జీవనం ప్రకాశమయం, శబ్దమయం అయి ఉంది. ఎందుకంటే ఈ సృష్టికి ఆది కారణం శబ్ద ప్రకాశాలే! శాస్త్రాలలో, ఇస్లాం మతాల్లో, సంత్ మతంలో సావిత్రి, ప్రకాశం, శబ్ద మహిమ వర్ణించబడింది.

ఆత్మ ప్రకాశం మరియు శబ్దం. నేను ప్రకాశం, శబ్దమై చూశాను. మానసిక భావాలు, శరీరం వాస్తవానికి శబ్ద, ప్రకాశాలదే స్థూల రూపం అనవచ్చు. ఎందుకంటే ఆ శబ్ద ప్రకాశాలు దర్శనం అయ్యాక నాకు శారీరిక, మానసిక ధ్యాస ఉండదు. ఉన్నా చాలా తక్కువగా ఉంటుంది. కనుక నేను ఆత్మను ఆనంద స్వరూపమని విశ్వసిస్తాను. కానీ ఈ స్థితి కూడా ఒక రకమైన జీవనం. స్వ స్వరూప స్థితి కాదు. జీవనం సదా పరివర్తన శీలమైనది. కనుక ఎందరో మహా పురుషులు ఈ స్థితిని పరమ పద ప్రాప్తి అని అనలేదు. ఎక్కువ సమయం వరకు ఈ స్థితిలో ఉండి సాధన చేసేవారి శారీరిక, మానసిక జీవనం సుఖమయంగా ఉండజాలదు. ఇలాంటి సాధకులు ప్రపంచాన్ని త్యాగం చేసి ఇతరులను ఆశ్రయించారు. చాలామంది తమ శరీరం, మస్తిష్కాలను చెడగొట్టుకున్నారు. ఇలాంటి ఆత్మిక స్థితి సాధకులు భయానకమైన మాటలు చెప్పి ఇతరులను తమ శిష్యులుగా చేసుకున్నారు. వారి నుండి ధన సంపదలు తీసుకుని కొంచెం తాము తిన్నారు. కొంత ఇతరులకు అప్పగించారు. దీనివలన కొంత లాభం కలిగింది. మరికొంత నష్టం కూడా కలిగింది. స్మరణ, ధ్యానం, జపం చేసేవారు చిత్తైకాగ్రత కారణంగా రిద్ధి, సిద్ధి ప్రాప్తించుకున్నారు. ప్రజలను తమ బ్రతుకుదెరువుకు సాధనాలుగా ఉపయోగించుకున్నారు.

ఈ ప్రపంచం కోరిక, వాసనామయం, కల్పనా మయమని నాకు బోధపడింది. కనుక ఈ సమస్త మత, మతాంతరాలు ఆయా కాలాల అవసరాలను బట్టి మానవజాతి యొక్క ఉత్కృష్ట మేధస్సులతో ప్రకటమయ్యాయి. కాలానుగుణంగా పరిస్థితులలో పరివర్తనతోపాటు మానవజాతి యొక్క ఇచ్ఛా వాసనలలో, కోరికలలో కూడా పరివర్తనం జరగసాగింది. దాని ననుసరించి ప్రతిదేశంలో ఉన్నతస్థాయి మస్తిష్కం గలవారు, అనగా మేధస్సు గలవారు కొత్త కొత్త మత-మతాంతరాలను ప్రచలితం చేశారు. ఇదే కోరిక నెరవేరటమనే నియమానుసారం శ్రీమునిరాజ్ సుశీల్ కుమార్ వంటి ఉన్నత మేధస్సు గలవారి ద్వారా ఈ విశ్వ-ధర్మ-సమ్మేళనం ఏర్పాటు చేయబడింది. మానవ జాతి సమయానుసారం తన భావ, విచారాలు, వ్యవహారాలలో పరివర్తనం చేసుకుంటే బాగుంటుంది, లేకుంటే మానవజాతి యొక్క ఆంతరిక కోరికలు అవశ్యం పరివర్తన తెస్తాయి. గతంలోని సమస్త మత-మతాంతరాల వారి భయానక వర్ణన శైలి తుడిచిపెట్టుకుపోతుంది. అయినా మనిషి సుఖంగా ఉండగలిగే ఆ మానవ-ధర్మం అవశ్యం ఉంటుంది.

మనిషికి నాలుగు స్థితులున్నాయి. శరీరం, మనసు, ఆత్మ, నాల్గవది అందరికీ ఆధార భూతమైనది. మన శారీరిక, మానసిక, ఆత్మిక రూపంలో సుఖంగా, ప్రసన్నంగా, ఆనందమయంగా ఉంటూ ప్రసన్నతతో మన ఆధారునిలో లయం అయ్యే సాధనం, ప్రయత్నమే అసలైన మానవ ధర్మం. దీనిని నేను మనుష్యత్వం యొక్క ధర్మం అంటాను.

ఈ సాధన, ప్రయత్నం కోసం మనకు సహాయం, ఆధారం, ఆశ్రయం అవసరం. ఇది లేకుండా మనం సఫలీకృతులం కాలేము.

1. ఆకలి గొన్నవారికి భోజనం, దాహంతో ఉన్నవారికి నీళ్ళు, బట్టలు అవసరమైనవారికి బట్టలు, ఆశ్రయహీనునికి ఇల్లు, రోగికి ఔషధం అవసరం. వీటిని ప్రాప్తించుకోవటం, వస్తువులను పొందటం కోసం కర్మ చేయటం ప్రతి ఒక్క మనిషి ధర్మం. దీని స్వరూపం దేశ కాలపరిస్థితులను బట్టి మారుతుంటుంది.
2. మనిషిలోని మానసిక దుర్బలత్వమును తొలగించడానికి పరస్పర ఉత్సాహం, ప్రేమ, సహానుభూతి, కుటుంబ సంబంధమైన, దేశీయమైన, జాతీయమైన ఏకత్వం ఉండటం పరమావశ్యకం. సంకల్పమయ ప్రపంచంలో సంకల్పం ఒక గొప్పశక్తి. కనుక 'శివ సంకల్పమస్తు', అహింసా పరమోధర్మం, ఆశావాదం అనగా సర్వం మేలుకొరకే ఉద్దేశించబడినదనే వాదం – ఉత్తమభావన, విశ్వాసం అనివార్యం. వీటి రూపాలు కూడా దేశకాలానుగుణంగా వేరువేరుగా ఉంటాయి.
3. ఈ పరివర్తన శీలమైన ద్వంద్వమయ జగత్తులో అన్ని రకాల సుఖాలు అనుభవిస్తున్న మనిషి కూడా ఒకానొక సమయం వస్తే తన పరిస్థితికి విసుగు చెందుతాడు. అతని ఆత్మ ద్వంద్వంలేని చోటికి, ఏకాంతంలోకి వెళ్లగోరుతుంది. కనుక ఆత్మ ద్వంద్వాతీత స్థితిలోకి చేరే సాధన అవసరం. నేను ఈ సాధన చేశాను. ద్వంద్వంలేని స్థితిలో ప్రకాశం, శబ్దముల రూపం కావాలి. ప్రకృతి ప్రతి మనిషిని ప్రతి రోజూ గాఢనిద్రలోకి తీసుకువెళ్తుంది. కానీ ఆ నిద్రలో చేతనత్వం లేదు. కానీ ఈ సాధన వలన ఆత్మిక చేతనత యొక్క ప్రకాశం, జ్ఞానం మహానందం రూపంలో అనుభవంలోకి వస్తుంది. ఆ ఆనందం ఏదో ఒక కల్పన యొక్క పరిణామం కాదు. అది స్వతః సిద్ధమైనది.

4. ఎందుకంటే ఈ మూడు స్థితులు పరమతత్వం నుండి ఉత్పన్నమవుతాయి. అందులోనే లీనమవుతాయి. కనుక ఈ మూడు స్థితులు పరివర్తన శీలమైనవి. మనిషి అసలైన ధర్మం ఈ పరివర్తన శీలమైన జగత్తు నుండి శాశ్వతంగా విముక్తి కలిగించే తన స్వరూప సాక్షాత్కారం చేసుకోవాలి. శబ్ద ప్రకాశాల మధ్యలో నుండి అశబ్ద, అప్రకాశాల స్థితిలోకి చేరుకుని ఉత్థానం పొందినప్పుడు శారీరిక, మానసిక, ఆత్మిక రూపంలోని (నుండి) ఒక చేతనత్వపు గాలి బుడగను లేదా మానసిక, బౌద్ధిక జ్ఞాన ప్రకాశ గ్రంథిననే జ్ఞానం కలుగుతుంటుంది. ఇదే సాక్షాత్కారం అని నా అనుభవానికి వచ్చిన అంశం.

నేనెవరిని అనే జ్ఞానం కలిగినందువల్ల ఇప్పుడు నా అన్నిరకాల అహంభావనలు సమాప్తమయ్యాయి. జీవన్ముక్తవస్థ ప్రాప్తించింది.

జగత్ కల్యాణం కేవలం ఈ నియమాల పైనే ఆధారపడి ఉంది. సామాన్య ప్రజలందరూ భిన్న భిన్న మత–మతాంతరాల బంధనాలలో బందీ అయ్యారు. ఇందుకోసం సత్యమైన నిష్పక్ష సాధువులు, ఋషులు, సంతులు తమ సత్సంగాలలో వర్ణన శైలిలో పరివర్తనం చేసి జుగుప్సాకర, భయంకరమైన మాటలను చెప్పకుండా జీవుల సంకల్పాలలో ఆశలలో మార్పు తీసుకురావాలి. దానితోపాటే పరస్పర సహకార భావనను కూడా ఉత్పన్నం చేయాలి. అప్పుడు లోకకల్యాణం జరుగుతుంది.

వాచక సత్సంగాలలో జీవులకు కేవలం ఉత్సాహం ఇవ్వబడుతుంది. లేదా వారి భ్రమలు, సంశయాల నివారణ చేయబడుతుంది. కానీ క్రియా రూపంలో జీవన్ముక్తులైన సత్పురుషుల శరీరంలో నుండి కిరణాలు వెలువడుతుంటాయి. వాటివలన జిజ్ఞాసువులపైన అలాంటి ప్రభావమే ప్రసరిస్తుంది.

శారీరిక, మానసిక, ఆత్మిక స్థితుల నుండి ఉన్నత స్థానానికి వెళ్ళి తన వ్యక్తిత్వాన్ని చెరిపేసే సాధకుని ఇచ్ఛ అవశ్యం పూర్తి కావాలి అని నా అనుభవం చెబుతోంది. శాస్త్రాలు, సంతులు కూడా ఈ మాటలనే బలపరచటం జరిగింది.

నేను ఈ మార్గంలో 7 సంవత్సరాల వయసు నుండి ఇప్పటివరకు 72 సంవత్సరాల వరకు నడుస్తూ వస్తున్నాను. కానీ నా అనుభవమే సరైనదని వాదించను. అయినప్పటికీ నా స్వపరిజ్ఞానం, నా అనుభవమును సత్యమని అంగీకరిస్తుంది. కనుక

నా ప్రారబ్ధ కర్మ ఫలితంగా నా సద్గురువు మహర్షి శివవ్రత్‌లాల్ గారి ఆజ్ఞ మరియు బాబా సాంవలేశాహ (సావన్‌సింగ్ జీ) గారి ఆదేశానుసారం మానవజాతికి శుభం జరగాలని కోరుకుంటాను.

ఒకవేళ మానవజాతి భ్రమలు, భయాల నుండి విశేషించి మన భారతీయులు సురక్షితంగా, క్షేమంగా ఉంటే నా అనుభవం సత్యమేనదేనని లోకం అంగీకరిస్తుంది. లేకుంటే ఇది నా మస్తిష్కంలోని లోపం.

భావనలు, శుభ కామనలు అందుకోవడానికి ఇతరులకు సైతం కోరిక ఉండటం తప్పనిసరి, అత్యావశ్యకం. కనుక ప్రపంచంలోని ప్రాణులు ఇంకేది లేకున్నా భయం, భయంకర దృశ్యాల నుండి తప్పించుకోవాలని కోరుకుంటారని అనుకుంటున్నాను. ఇది అందరికీ శుభం కలగాలనే కోరిక. నా ఈ సంకల్పం నెరవేరుతుందని నాకు విశ్వాసం ఉంది. కానీ ప్రపంచంలోని మనుషులు, మతాలు, జాతులు జాతి పక్షపాతాలు అంటూ పరస్పర ద్వేషాలు పెంచుకునేవారు, వాటిని తరిమేయాలని అనుకోనివారు ఉంటారు. వారికి సంకల్ప నియమానుసారం ఏదో ఒకరకమైన ఆపదలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఇది ద్వంద్వమయ జగత్తులోని నియమం. ఇది తప్పదు.

**కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా ।**
**జో జస్ కీన్హా సు తసు ఫల్ చాఖా ॥**

శాస్త్రాలు చేప్పేదాన్ని అనుసరించి ఇది బుద్ధావతార యుగం. అనగా ప్రస్తుతం బుద్ధి, వివేకం, జ్ఞానం, విజ్ఞానం అనుభవములే మానవజాతికి సరైన మార్గం చూపించగలుగుతాయి. ఇది తర్కయుగం కూడా! ఎందుకంటే భారతదేశం ఈ భూగోళంలో ముఖ్యంగా హిమాలయపర్వత భాగం (హిందూ ఇతిహాసాలను అనుసరించి) మొట్టమొదటగా ప్రకటమైంది. కనుక ఇది భూగోళం యొక్క మస్తిష్కం. శిరస్సు. సమస్త భూ ఖండమునకు శాంతిప్రదమైన భావనలు కూడా భారతదేశం నుండే ఉత్పన్నం కావాలి. ఇలాంటి సమ్మేళనం లేదా పంచశీల సిద్ధాంతం మొదలైన నియమాలు ఇక్కడి నుండే ఉద్భవిస్తున్నాయి.

ఆ పరమ తత్వం జగత్తుకు - ప్రపంచానికి కళ్యాణం అనగా శుభం కలిగించుగాక!

* * *

# శాంతి మార్గం

ధొబియా ప్రగటా జగ్ మే సజనీ, లీజో చూనర్ ధులాయ్ ।

జనమ్ జనమ్ కీ మైలీ చునరియా, దేఖత్ జియా ఘబరాయ్ ।

కామ్ క్రోధ్ కీచడ్ లపటానీ, దుర్గంధ్ బాస్ బసాయ్ ।

ధొబియా ఆయా చతుర సయానా, అవఘట్ ఘాట్ సజాయ్ ।

కర్మ్ కీ భట్టీ తప కీ అగ్ని, జ్ఞాన్ కా సాబున్ లాయ్ ।

సత్సంగ్ శిలా పే మల్ మల్ ధోవే, చూనర్ మైల్ భరాయ్ ।

ఫటే న బిగడే సూత్ న బిఖరే, సహజ హీ సాఫ్ కరాయ్ ।

రాధాస్వామీ ధొబియా న్యారా, శబ్ద కా రంగ్ దిలాయ్ ।

* * *

అలఖ కో లఖ్ లే అగమ్ కీ గమ్ లే, పరఖ్ గురు కీ బానీ ।
రాధాస్వామీ పద్ జబ పరసే, ఛూటే ఆనా జానీ ।
గురు మే దేశ్ హైం గుప్త ప్రకట్ సబ, గురు సబ కే ఆధారా ।
గురు కే దేశ్ కీ లీలా అద్భుత్, గురు సంగత్ నిస్తారా ॥
సురత్ శబ్ద కీ సుగమ కమాయీ, సహజ హీ కామ్ బనాలే ॥
ఇసీ జనమ్ మే ధుర్ పద్ బాసా, సార్ జ్ఞాన్ మత్ పాలే ॥
గురు కీ సంగత్ పాంచ్ దినోంకీ, పాంచ్ దేశ్ కీ ఖానీ ।
పాంచ్ హీ దిన మ్ కామబనేగా, సహజ సుగమ్ సుఖదానీ ॥
రాధాస్వామీ నర శరీర మే, ధరా సంత్ అవతారా ।
సాలిగ్‌రామ్ గురు కీ కిరపా, ముఝే మిలా సత్ సారా ॥

రాధాస్వామి!

నేను ఈ పని ఎందుకు చేస్తుంటాను? ఇది నా కర్మ అనుభవం. కర్మ ఫలం. ఏదో ఒక వస్తువు లభించాలనే అన్వేషణ ఉండేది. నేను కొన్ని తప్పులు చేశాను. ఆరు నెలలు మాంసం తిన్నాను. రెండుసార్లు మద్యం తాగాను. 16-17 సంవత్సరాల వయసులో ఒక వేశ్య దగ్గరికి వెళ్ళాను. ఈ చెడు కర్మల కారణంగా మనసులో దుః ఖితుడనయ్యాను. పాపం చేసిన వాడినయ్యాననీ, ఈ పాపాల నుండి విముక్తి పొందడానికి రాముణ్ణి చేరుకోవాలని, రాముణ్ణి కలుసుకోవాలనీ కోరుకునేవాణ్ణి. రామాయణం పఠించేవాడిని. అందులో ఇలా రాసి ఉంది -

**నానాభాంతి రామ అవతారా, రామాయణ షట్ శత కోటి అపారా ॥**

రాముడు లభిస్తే నా పాపాలు ప్రక్షాళనమవుతాయని ఆలోచించేవాణ్ణి. నా అదృష్టం మంచిదే అనుకో, చెడుదే అనుకో నన్ను 1905లో హుజూర్ దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ చరణాలలోకి తీసుకువెళ్ళింది. ఆయన నాకు రాధాస్వామి మతం లేదా సంత్‌మతం ప్రదానం చేశారు. ఆయనంటారు -

**ధోబియా ప్రగటా జగ్ మే సజనీ, లీజో చూనర్ ధులాయ్ ।**

ఆయన గురువును చాకలివాడు - రజకుడు అంటున్నారు. ప్రపంచంలో బట్టలుతికే చాకలి ప్రకటమయ్యాడు. నీవు అతనితో నీ వస్త్రాన్ని, నీ దుప్పటిని ఉతికించుకో, శుభ్రం చేయించుకో అని ఆదేశించారు. "ఫకీర్! నీ దుప్పటి ఉతకబడిందా? శుభ్రమైందా?" అని ఆలోచిస్తుంటాను. దుప్పటి - కప్పుకునే వస్త్రం అంటే ఏమిటి? మన దుప్పటి ఏది? మన వస్త్రాలు ఏవి? దేనికి సంకేతంగా ఈ చాదర్ పదం ఉపయోగించబడింది? మన జీవితంలోని భావనలు, ఆశలు మనసులో పుట్టిన ఆలోచనలు, ఉనికి, ప్రయత్నం, సంకల్పాలు. అనగా మన శారీరక, మానసిక, ఆత్మిక జీవనం యొక్క భావాలు, సంకల్పాలు, ఆలోచనలు, అనుభూతులు. ఈ వస్త్రాన్ని గురువుతో శుభ్రం చేయించుకో. మీరు ఈ వస్త్రాన్ని ఉతికించుకోడానికే సత్సంగానికి వస్తారా? చెప్పండి. మీరు రోగాలను లేదా వ్యాజ్యాలను వదిలించుకోవాలని, వాటినుండి విముక్తి పొందాలని కోరుకుంటారు. ఒకరికి పేదరికం తొలగిపోవాలనే చింత ఉంటుంది. మరొకరికి కూతురిదో, కొడుకుదో వివాహం కావాలని ఉంటుంది. మీకు ప్రపంచంలోని అంశాలు కావాలి. మీరు చాదర్ - దుప్పటిని, వస్త్రాన్ని ఉతికించుకోవడానికి శుభ్రపరచుకోవడానికి రారు. తమ ఆలోచనలతో, అనుభూతులతో, భావనలతో, సంకల్పాలతో దుఃఖపడుతూ అశాంతిగా

ఉండేవారి కోసమే సంత్‌మతం. ఇది అందరికోసం, సర్వసాధారణమైన సామాన్యుల కోసం కాదు. మనం చూనర్‌ను, వస్త్రాన్ని ఎందుకు ఉతికించుకోవాలి?

**జనమ్ జనమ్ కీ మైలీ చునరియా, దేఖత్ జియా ఘబరాయ్ ।**

మన జన్మ జన్మల సంకల్పాలు, విచారాలు, భావనలు మనతో ఉంటాయి. ఈ ఆలోచనా విచారాల వలన, భావనల వలన, అనుభూతుల వలన దుఃఖపడుతున్న వారికి, అశాంతిగా ఉన్నవారికి ఈ వస్త్రాన్ని, చాదర్‌ను, దుప్పటిని ఉతికించుకోవలసిన అవసరం ఉంది. ఇతరులేం చేయాలి? సాధ్యమైనంతవరకు తమ వస్త్రాన్ని శుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేయాలి. ఈ వస్త్రానికి రంగు అందిస్తుండాలి. నన్ను నేను పాపినని భావంచేవాడిని. అశాంతితో ఉండేవాణ్ణి. నా వస్త్రం ఏ రీతిగా ఉతకబడింది, శుభ్రం చేయబడిందీ అనేది చెబుతాను.

**కామక్రోధ్ కీచడ్ లపటానీ, దుర్గంధ్ బాస్ బసాయ్ ।**
**ధొబియా ఆయా చతుర సయానా, అవఘట్ ఘాట్ సజాయ్ ॥**

అవఘట్ ఘాట్ అంటే ఏమిటి?

ఘట్‌కు ఆవల ఉన్నది, అతీతమైనది అవఘట్ (ఘట్ అనగా హృదయం, శరీరం, కుండ, అంతరం అనే బాహ్యార్థాలు. ఘట్ అనే శబ్దానికి ఆధ్యాత్మికపరమైన అర్థాలు వేరే వున్నాయి).

మనం కళ్ళు, ముక్కు, చెవులు, నాలుక మొదలైన జ్ఞానేంద్రియాల కేంద్రంపై స్థిరపడి కూర్చుంటే లేదా అన్నమయకోశం, ప్రాణమయ కోసం, మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం లేదా ఆనందమయ కోశంలో నిలిచి ఉంటే లేదా సహస్రదళ కమలం, త్రికుటి, సున్న్, మహాసున్న్ లేదా భఁవర్ గుఫాలలో ఆగి ఉంటే అదే మన ఘాట్. ఒడ్డు తీరం. ఈ ఘాట్‌కు ఆవల, అతీతంగా అవఘట్ ఘాట్ ఉంది. తీరం ఉంది. దుప్పటి లేదా వస్త్రం ఉతకబడిన తరువాత ఇక తీరం ఉండదు. ఘాట్ ఉండదు. ఒడ్డు ఉండదు. ఏ స్థలమూ ఉండదు. అంశం సమస్తం వంశంలో, తన జాతిలో, తన మూలంలో కలిసిపోతుంది. మన అంశత్వం అంటే ఇండివిద్యూవాలిటీ సమాప్తమై వంశంలో, జాతిలో అంటే సమస్తంలోకి, మొత్తంలోకి వచ్చేస్తుంది. ఈ స్థితిని పొందడానికి గురువు ఏం చేస్తాడు?

**కరమ్ కీ భట్టీ, తప్ కీ అగ్నీ, జ్ఞాన్ కా సాబున్ లాయే ।**

జనులు బయట తపస్సు చేస్తారు. నేను చేసి చూశాను. శాంతి లభించలేదు. నేను ఆరు సంవత్సరాల పాటు ఉప్పు తిన్లేదు. ఏడు సంవత్సరాలు పాలు తాగలేదు. పాలతో చేసిన పదార్థం ఏదీ తిన్లేదు. జీవితంలో ఎప్పుడూ అబద్ధం ఆడలేదు. ఇవి చేయటం వలన నా చాదర్ - దుప్పటి శుభ్రమై పోయిందా? ఉతకబడిందా? లేదు. పైగా నేను ఇది చేశాను, అది చేస్తాను అనే అహంకారం కలిగింది. అహంకారం వచ్చింది. అహంభావపు రంగు అంటుకుంది. కర్మ మరియు తపం అంటే ఏమిటి? ఎవరైనా పూర్ణ పురుషుని సత్సంగానికి వెళ్ళటం కర్మ. ఆయన చెప్పేమాటలను శ్రద్ధగా వినటం, అర్థం చేసుకోవటం తపం. వాటిని ఆచరించటం, వ్యవహరించటమే జీవన విధానం. నేను బయట తపస్సులు చాలా చేశాను. నా అజ్ఞానం కారణంగా నా భార్యను తల్లిగా, చెల్లిగా భావించసాగాను. కానీ నా వస్త్రం - దుప్పటి ఉతకబడిందా, శుభ్రమైందా? ప్రక్షాళనమైందా? లేదు. కాలేదు. ఈ కర్మ - తపస్సు ప్రపంచాన్ని కోరే వారి కోసం కాదు. లౌకికమైన కోరికలు నెరవేరాలనుకునే వారి కోసం కాదు.

నేను అర్థం చేసుకున్న కర్మ అనే భట్టి, తపస్సు అనే అగ్ని ఇది. అక్కడినుండి ఏం లభిస్తుంది? మనిషి కర్మ చేశాడు. అనగా సత్సంగం చేశాడు. శ్రద్ధగా వచనాలను విన్నాడు. ఇది తపస్సు. గురువు చెప్పిన వచనాలు జ్ఞానం, బుద్ధులను గ్రహించు, స్వీకరించు. అప్పుడు దుప్పటి లేదా వస్త్రం శుభ్రమవుతుంది. ప్రక్షాళనమవుతుంది. ఉతకబడుతుంది.

**సత్సంగ్ శిలా పే మల్‌మల్ ధోవే, చూనర్ మైల్ భరాయ్ ।**

జీవితంలోని అనేక రకాల ఆలోచనలు, అనుభూతులు - వేటివలన మనం సుఖదుఃఖాలు అనుభవిస్తున్నామో ఆ భావనలు అర్థమవుతాయి. బోధపడతాయి. ఇక మనిషి అందులో చిక్కుపడడు. నా చాదర్, నా వస్త్రం, నా బట్ట, నా దుప్పటి, ఎలా ఉతకబడింది? ఎలా శుభ్రమైంది? నా రూపం లోకుల అంతరంలో ప్రకటమైందని తెలిసినప్పటి నుండి! వారి అంతరంలో ప్రకటమై సహాయం చేస్తుందని విన్నప్పటి నుండి! కానీ అలా వెళ్ళి దర్శనమిచ్చింది, సహాయపడింది నేను కాదు. నా లోపల కూడా అనేక రకాల భావ విచారాలు, సంకల్పాలు, రూపాలు, ఆకృతులు ఉద్భవిస్తాయి. ఇవి లేవు. ఇవి కేవలం సంస్కారాలే! ఇవి రూపాన్ని ధరించి నా ఎదుటికి వస్తాయని

తెలిసినప్పటి నుండి నా వస్త్రం శుభ్రమైపోయింది. ఉతకబడింది. రెండురోజుల క్రితం సరసా నుండి ఒక మహిళ ఉత్తరం రాసింది ఇలా–

"రెండురోజుల క్రితం రాత్రివేళ నేను నిద్రించడానికి మంచంపై పడుకున్నాను. ఇంకా పూర్తిగా నిద్ర పట్టలేదు. మీరొచ్చారు. వచ్చి ఇలా అన్నారు – "బిడ్డా! నేను కూడా నీ తండ్రినే! చెప్పు! నీ పరిస్థితి ఏమిటి?" అంతే! అంతలోనే నాకు మెలకువ వచ్చేసింది. ఇవాళ మధ్యాహ్నం విశ్రాంతిగా పడుకుంటే ఓ కల వచ్చింది. నేను హోషియార్‌పుర్ మానవతా మందిరంలో కూర్చున్నాను. ఇంకా చాలామంది అక్కడున్నారు. మీరొచ్చారు. నా దగ్గరికి వచ్చి కూర్చున్నారు. మీ మాటలు – వచనాలు రాసుకుందామని నోటు పుస్తకం, కలం తీసుకున్నాను. రాస్తుంటే ఏమీ కన్పించలేదు. అప్పుడు "మీతో "పితాజీ! నాకేం కన్పించటం లేదు" అన్నాను. మీరు నా కళ్ళ పై నుండి ఒక పట్టీని విప్పారు. "కళ్ళకు గంతలు కట్టుకున్నావు. కన్పించటం లేదంటున్నావు" అన్నారు. ఇక నా కళ్ళలోకి గొప్పకాంతితో వెలుతురు వచ్చింది. నేను మీ దర్శనం చేసుకున్నాను. అంతలోనే నాకు మెలుకువ వచ్చింది..."

ఇలాంటిదే మరో ఉత్తరం బులంద్ శహర్ జిల్లా నుండి వచ్చింది. అది రాసిన వ్యక్తి అందులో ఇలా రాశాడు – "ఒకసారి మీరు కలలో నాతో "నేను నీకు చాలా దూరప్రాంతంలో ఉన్నాను. నీవు నన్ను ఎక్కడ కలుసుకోగలవు" అన్నారు. అప్పుడు నేను మీతో "మీరు నాకు గురు మహారాజ్! మీరేదైనా చెప్పండి. నేను వెంటనే అర్థం చేసుకుంటాను" అన్నాను. మీరు మౌనంగా వున్నారు. మళ్ళీ నేనే "అంతరంలోని ధ్వనిలో కాల్పనిక శబ్దమును వినటమే శబ్దమును పట్టుకోవటమా?" అని అడిగాను. అందుకు మీరు "నూటికి నూరుపాళ్ళు నిజం, సత్యం" అన్నారు. ఈ జ్ఞానం నాకు మీ వలన అప్పుడు లభించింది. కానీ మిమ్మల్ని ప్రత్యక్షంగా ఆ తరువాతే దర్శించుకున్నాను"...

ఈ ఇద్దరిలో ఎవరూ నాకు తెలియదు. వారి శ్రద్ధ, విశ్వాసం, ఆలోచనా విచారాలు, సంస్కారాలు గత జన్మలలోనూ, ఈ జన్మలోనూ వారి మనసుపై గాఢమైన ముద్ర వేసుకుని ఉన్నాయి. అవే రూపాన్ని ఏర్పరచుకుని ఎదుటికి వచ్చాయి. నేను వెళ్ళలేదు. హుజూర్ దాతాదయాల్ జీ మహారాజ్ దగ్గరికి నేను సారవస్తువు కోసం వెళ్ళాను. ఆయన నాకు బోధించేటందుకు చాలా ప్రయత్నం చేశాడు. కానీ నాకు అర్థమయ్యేది కాదు. కనుక ఆయన నాకు ఈ పనిని అప్పగించారు. నా చాదర్–నా

వస్త్రం–నా దుప్పటి ప్రక్షాళన కావించడానికి, శుభ్రం కావడానికే నాకు ఈ పని చేయమని అనుజ్ఞనిచ్చారు. ఇప్పుడు ఉతకబడింది. ధూళి, దుమ్ముపోయి శుభ్రంగా ఉంది. ఎవరి అంతరంలోనికీ నేను వెళ్ళననే జ్ఞానం కలిగింది. ఎవరి అంతరంలో ఏది కనిపించినా అది వారి మస్తిష్కంపై పడి ఉన్న సంస్కారాలే. అవి గత జన్మలలోనివీ, మరికొన్ని ప్రస్తుత జన్మలోనివీ! అందుకే నేనంటూ ఉంటాను – ప్రస్తుత సమయంలో గురుమతంలో వాస్తవికత, నిజం, సత్యసంధత ఉంటే నేను అనామీధామం నుండి ఎన్నటికీ ఈ శరీరంలోకి వచ్చేవాణ్ణికాను. సంతుల శిక్షణ లుప్తమై పోయింది. సత్యసంధత – వాస్తవికత – నిజం మాయమై పోయింది. ఈ మహాత్ములు, గురువులు తమ ఆశ్రమాల కోసం, గౌరవ ప్రతిష్ఠల కోసం ప్రాపంచికులను మోసగించి తమ వలలో చిక్కుబడేసుకున్నారు. అలా జరగకుంటే నేను అనామీధామం నుండి వచ్చేవాడిని కాను. నేను ఎందుకు వచ్చాను? ఎందుకు ఈ పని చేస్తున్నాను? ఎందుకంటే నా పేరిట నా గురు మహారాజ్ గారి ఆజ్ఞ ఇలా ఉంది –

**తూ తో ఆయా నర దేహీ మే, ధర్ ఫకీర్ కా భేసా ।**
**దుఃఖీ జీవ కో అంగ్ లగాకర్ లేజా గురు కే దేశా ॥**
**తీన్ తాప్ సే జీవ దుఃఖీ హై నిబల్ అబల్ అజ్ఞానీ ।**
**తేరా కామ్ దయా కా భాయీ, నామ్‌దాన్ దే దానీ ॥**

ప్రాచీన కాలంలోని సంత్‌లు చెప్పిన మాటలను నేను కూడా చెబుతున్నాను. కానీ సంతుల అనుయాయులు పరదాలు పెట్టారు. తెరలు కప్పారు. అసలు విషయాన్ని దాచారు. వాస్తవాన్ని, సత్యాన్ని, నిజాన్ని చెప్పలేదు. ఈ వాస్తవాన్ని, సత్యాన్ని చెప్పడానికి ప్రకృతి నా మస్తిష్కాన్ని కదిలించింది. కబీర్ సాహబ్ ఈ శబ్దంలో ఏం చెబుతున్నాడో శ్రద్ధగా వినండి.

**సాధో యహ మన్ హై బడా జాలిమ్ ।**
**జాకో మన్ సే కామ్ పరో హై తిస్ హీ హై మాలుమ్ ॥**
**మన్ కారన్ జో ఉన్ కీ ఛాయా, తేహీ ఛాయా మే అటకే ।**
**నిర్‌గుణ్ సర్‌గుణ్ మన్ కీ బాజీ, ఖరే సియానే భటకే ॥**

ఒక మనిషి రాముడి సుగుణ రూపాన్ని ఈశ్వరునిగా భావించి పూజిస్తాడు. కానీ ఆ రూపం అతని మనసు నమ్మిన రూపం. మనసు భావించుకున్న రూపం.

నిజానికి ఆ రూపం భగవంతుడు కాదు. లోకుల అంతరంలో నా రూపం ప్రకటమై పనులు కూడా చేస్తుంది. కానీ అలా పనినెరవేర్చింది, దర్శనమిచ్చింది నేను కాదు. అసలా విషయాలే నాకు తెలియవు. ఇలాగే రాముడు గానీ, కృష్ణుడు గానీ, దేవీ దేవతలు గానీ, ఇంకా గురువుగానీ ఎవరి అంతరంలోకీ వెళ్ళరు. వాళ్ళ పనులు చేసి పెట్టరు. ఇవన్నీ మనిషి యొక్క మనసు ఆడే ఆటలు. మనసు కారణంగానే అందరూ పొరపాటు పడ్డారని కబీర్ సాహబ్ చెబుతున్నాడు. సమస్త ప్రపంచం అజ్ఞానంలో చిక్కుకుంది. ముసల్మానుల, క్రైస్తవుల కలహాలు చూస్తున్నాం. భగవంతుడు - పరమాత్మ అందరికీ ఒక్కడే! యేసుప్రభువు వచ్చి ఎవరికీ సహాయం చేయడు. మహమ్మద్ వచ్చి సహాయం చేయడు. ఈ రూపాలు మనసు అంగీకరించినవి, మనసు విశ్వసించిన రూపాలు. ఈ భ్రమలోనే ప్రపంచమంతా విభక్తమైంది. అసహ్యం, ద్వేషం పుట్టాయి. కొట్లాటలు, జగడాలు ఆరంభమయ్యాయి. ఎందుకంటే నాపైన ఒక కర్తవ్యం ఉంది.

**తేరా రూప్ హై అద్భుత్ అచరజ్ తేరీ ఉత్తమ్ దేహీ ।**
**జగ్ కళ్యాణ్ జగత్ మే ఆయా పరమ దయాల్ సనేహీ ॥**

నాపైన జగత్ కళ్యాణం - జగత్తుకు శుభం కలిగించాలనే కర్తవ్యం ఉంది. కనుక నేను ఈ ఇనుప తెరలను తొలగించాను. దీనివలన ఈ అసలు విషయం ప్రజలకు అర్థం అవుతుందనీ, అర్థం కావాలనీ, అర్థమైతే వారు ప్రపంచంలో సుఖంగా జీవించగలగాలనీ వాస్తవం చెబుతున్నాను. కనుకనే నేను ఈ పనిని నిర్వహిస్తున్నాను.

**మన్ హీ చౌదహ లోక్ బనాయా, పాంచ్ తత్వ గుణ కీన్హే ।**
**తీన్‌లోక్ జీవన్ బస్ కీన్హే, పరై న కాహూం చీన్హే ॥**

మూడులోకాలు అంటే ఏమిటి? శారీరిక, మానసిక, ఆత్మిక ఆలోచనలు, భావనలు. Spiritual, Mental and Physical Feelings మూడు లోకాలలో మనసు పని చేస్తుంది. ఎందుకంటే మనకు మనసు యొక్క రూపం తెలియదు. కనుక మనం మనసు యొక్క పరిధిలోకి వచ్చి దుఃఖ సుఖాలు అనుభవిస్తుంటాం.

స్వామీజీ మహారాజ్ వాణి విను ।

**దేఖో గగన్ కే బీచ్, శ్యామ్ కంజ్ ఖిల్ రహా ।**
**భంవరా గయా లుభాయ్, వహీం చఢ్ కే మిల్ రహా ॥**

స్వామీజీ మహారాజ్ వివరిస్తున్నారు ఇలా - "నీ అంతరంలో కొన్ని దృశ్యాలు

కన్పిస్తుంటాయి. అనగా కొందరికి అంతరంలో రాముడు కన్పిస్తాడు. ఇంకొందరికి కృష్ణుడు కన్పిస్తాడు. మరికొందరికి బాబా ఫకీర్ దర్శనమిస్తాడు లేదా వేరొక గురువు అంతరంలో సాక్షాత్కరిస్తాడు. కొందరి అంతరంలో సూర్యుడు, చంద్రుడు, తారకలు, పర్వతాలు, నదులు, కాలువలు, చెరువులు, పువ్వులు మొదలైనవి కన్పిస్తుంటాయి.

**ధోఖే కా వహ ముకామ్, ఉసే దేఖతా రహా ।**
**బహు సిద్ధ్ నాథ్ జోగీ, ఉన్ హే పేఖతా రహా ।**
**కాల్ అపనా జాల్ ఏక్, జుదా హీ బిఛా రహా ।**
**జోజో గయే వహాఁ ఉన్హే ఉలటావతా రహా ।**

ఏదో ఒక రూపమును తన అంతరంలో స్థిరపరచుకున్న మనిషి జనన మరణ చక్రం నుండి తప్పించుకోలేడని పై శబ్దం వల్ల రుజువవుతున్నది. ఎందుకంటే ఆ రూపం మనసుతో ఏర్పరచుకుంది గనుక! అది అసలైనది కాదు గనుక! వాస్తవం కాదు గనుక! కాబట్టే సంతు సగుణ, నిర్గుణములు రెండింటి కంటే ముందరికి వెళ్తాడు. ఈ సగుణ, నిర్గుణములు మనసు యొక్క ఆటలే! మనసు యొక్క లీలలే!

**నానా కళా దిఖాయ్, వహీఁ మోహతా రహా ।**
**సబ్ కీ కమాయీ ఆప్, ఖడా ఖోస్తా రహా ॥**

కమాయీ అనగా సంపాదన. అంటే ఏమిటి? జపం, తపం, దానం, పుణ్యం, శుభకర్మలు! ఇవీ సంపాదన. కానీ అవన్నీ మనసు యొక్క ఆటలే! ఈ కర్మలన్నీ మనసుకు సంబంధించినవి. వీటివలన మనసుకు సంతోషం కలుగుతుంది. కానీ మనం మనసు కాదు. మనం మనసుకు వేరుగా, అతీతంగా ఉండవలసినవారం. ఈ సత్యం నాకు మీ వలన తెలిసింది. కనుక నేను మిమ్మల్ని నా సత్యమైన సద్గురువుగా భావించి సత్యమైన హృదయంతో నమస్కరిస్తాను. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ నాకు బోధించేటందుకు చాలా ప్రయత్నం చేశాడు. నా పేరిట శబ్దాలలో చాలా రాశాడు. కానీ నేరుగా నాతో స్పష్టంగా "ఫకీర్! నేను నీ అంతరంలోకి వెళ్ళను" అని చెప్పలేదు. "ఫకీర్! నీవు ఇంకా కాలం, మాయలలోనే ఉన్నావు" అనేవాడు. ఈ రహస్యాన్ని, వాస్తవాన్ని వివరించేటందుకు ఆయన నాకు ఈ పనిని అప్పగించాడు. ఇప్పుడు మీ అనుభవాల కారణంగా నేను వాస్తవాన్ని అర్థం చేసుకున్నాను. ప్రస్తుతం గురుమతంలో సత్యం అనేది ఎక్కడా లేదు. నా నిజ అనుభవాల ఆధారంతో నేను

చెబుతుంటాను – నేను చెప్పేది తప్పయితే ఈ గురువులు, మహాత్ములు నన్ను నిలదీయాలి. నా మాటలను ఖండించాలి. నా పొరపాటేమిటో నాకు చెప్పాలి. కానీ నా ఎదుటికి ఎవరూ రారు. దీనివలన నాకు ఒక విశ్వాసం కలిగింది. గురుమతం నుండి నేను పొందిన వాస్తవం సరైనదేనని నమ్మకం కుదిరింది. ఇప్పుడిక మీరే ఆలోచించండి. ఈ రెండు శబ్దాలు చదివి మీకు వినిపించటం జరిగింది. ఇవి సరైనవే! నేను సత్యాన్ని వెల్లడించకుంటే, తెరలు, పొరలు కప్పి ఉంచితే మోసపుచ్చినట్లే అవుతుంది.

**క్యా క్యా కహూఁ అనర్థ్ బహుత్ భ్రాంతి కర్ రహా ।**
**బిన్ సంత్ సతగురు వహా, సభీ కో నిగల్ రహా ॥**

మనసును దాటి, మనసుకు అతీతంగా వెళ్ళినవాడే సంత్ సద్గురువు. తన అంతరంలో తన గురువు గారి మీసాలు, గడ్డాలు మాత్రమే చూస్తూ ఉండేవాడు సంత్ కాదు. సగుణ, నిర్గుణాలకు అనుయాయి కాని వాడే సంత్. అతడు తన రూపంలో ఉంటాడు. ఎవరి ఆధీనంలోనూ ఉండదు. కుతబ్‌లా ఉంటాడు. మిగతా అన్ని తారకలు తిరుగుతుంటాయి కాని కుతబ్ తిరగదు. మధ్యలోనే ఉంటుంది.

నేను చాలాసార్లు నా కేంద్రం నుండి పడిపోతుంటాను. ఇంకా నా ఆ స్థితి పరిపక్వం కాలేదు. కనుక ఎవరికీ నామమివ్వను. కానీ నా కర్తవ్యం నెరవేర్చుతున్నాను.

**ఆగే న కోయీ జాయ్, ఇసీ మే భులా రహా ।**
**మాయా కా ఝూలా డాల్, మునియణ్ కో ఝులా రహా ॥**
**ద్వారే కే పార్ కాహు కో, జానే న దే రహా ।**
**ఫిర్ భేద్ వహాఁ కే పార్ కా, సబ్ హీ ఢకా రహా ॥**
**క్యా శేష్ క్యా మహేశ్, సభీ హార్ కర్ రహా ।**
**బిన్ సంత్ ఉస్ కే పార్, కోయీ భీ న జా రహా ॥**

స్వామీజీ మహారాజ్ వాణి విన్నారు. ఇప్పుడు హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ వాణి వినండి.

**ప్రేమ ఛాయా సే కియా, ఛాయా కా గున్ జానా నహీ ।**
**తూనే అపనా అవుర్ ఉస్ కా, రూప్ పహచానా నహీఁ ॥**

ఫకీర్ బాబా రూపాన్ని, లేదా ఇంకెవరైనా గురు రూపాన్ని గానీ, రాముడు, కృష్ణుడు మున్నగు వారి రూపాలనుగానీ తన అంతరంలో ఏర్పర్చుకుని పూజించేవారు

తమను తాము పూజించుకుంటున్నారనవచ్చు. పూర్ణ పురుషుని సత్సంగంలోకి వెళ్ళకుండా కేవలం ఆయన పుస్తకాలే చదువుతుండేవారు లేక ఆయన ధ్యానం చేస్తూ ఉండేవారు కూడా అవతలి తీరానికి చేరుకోజాలరు. ఎందుకంటే వారికి జ్ఞానం కలగదు. కనుక నేను జ్ఞానాన్ని ఆవిష్కరించాను. సంతులు తమ స్వార్థం కోసం కొంత, జీవులు అర్హులు కారనీ కొంత ఈ రహస్యాన్ని కప్పి ఉంచారు.

**బ్రహ్మ మే మాయా హై శక్తి, శక్తి దుఃఖదాయీ కహేం ।**
**భరమ్ సే బల్‌వాన్ నే, బల్ పాకే బల్ మానా నహీం ॥**
**మాయా ఛాయా ఏక్ హై, దౌడో తో దౌడే అవుర్ చలే ।**
**రుక్‌నే సే రుక్‌తీ హై, ఉస్ సే భయ కభీ ఖానా నహీం ॥**

నేను మనసులను శుభ్రపరిచేవాడినని అంటే ఆత్మ నాకు నన్ను తిరస్కరించదు. ఏ మనిషైనా నా మాటలను పరమార్థ భావనతో వింటే, అర్థం చేసుకుంటే అతని భ్రమలు తొలగిపోవాలి. అతనికి శాంతి లభించి తీరాలి. కానీ మీరు డబ్బు కోసం, ప్రాపంచిక వస్తువుల కోసం నా దగ్గరికి వస్తుంటారు. దీనికి కూడా చికిత్స ఉంది. ఒక్కచోట విశ్వాసం పెట్టుకొనండి. ఆయన ధ్యానం చేయండి. ధ్యాన శక్తితో నీ విచార శక్తి అనగా విల్ పవర్ పెరుగుతుంది. ఇక నీవు ఏది కావాలనుకుంటే అది నెరవేరుతుంటుంది. నా ధ్యానం చేయమని అనను. రాముని ధ్యానం చేయి. కృష్ణుని ధ్యానం చేయి. గురువు ధ్యానం చేయి. ఎవరిదైనా ధ్యానం చేయి. కానీ ఒక్కరి ధ్యానమే చేయి. ఇవాళ ఒకరిని పూజించి రేపు మరొకరిని, రెండురోజుల తరువాత వేరొకరిని విశ్వసించి, ధ్యానిస్తే ఏమీ దొరకదు. నీ విచార శక్తితోనే లభిస్తుంది. కనుక నీ విచార శక్తిని పెంచుకో. ఆ తరువాత నీవేది కోరుకుంటే అది లభిస్తూ ఉంటుంది. కానీ నీ కోసం కోరుకో. ఇతరుల కోసం కాదు.

నీవు నీ పుత్రుని కోసం కోరుకుంటావు. కానీ అతనికి ఆ పని ఇష్టం లేదు. అతడు కోరుకోవటం లేదు. అలాంటి పరిస్థితిలో నీ కోరిక, నీ ఆలోచన పనిచేయదు.

**ధోబియా ప్రగటా జగ్ మే సజనీ, లీ జో చూనర్ ధులాయ్ ।**
**జనమ్ జనమ్ కీ మైలీ చునరియా, దేఖత్ జియా ఘబరాయ్ ॥**
**కామ క్రోధ్ కీచడ్ లపటానీ, దుర్గంధ్ బాస్ బసాయ్ ।**
**ధోబియా ఆయా చతుర్ సియానా, అవఘట్ ఘాట్ సజాయ్ ॥**

నిజానికి ఆ రూపం భగవంతుడు కాదు. లోకుల అంతరంలో నా రూపం ప్రకటమై పనులు కూడా చేస్తుంది. కానీ అలా పనినెరవేర్చింది, దర్శనమిచ్చింది నేను కాదు. అసలా విషయాలే నాకు తెలియవు. ఇలాగే రాముడు గానీ, కృష్ణుడు గానీ, దేవీ దేవతలు గానీ, ఇంకా గురువుగానీ ఎవరి అంతరంలోకీ వెళ్ళరు. వాళ్ళ పనులు చేసి పెట్టరు. ఇవన్నీ మనిషి యొక్క మనసు ఆడే ఆటలు. మనసు కారణంగానే అందరూ పొరపాటు పడ్డారని కబీర్ సాహబ్ చెబుతున్నాడు. సమస్త ప్రపంచం అజ్ఞానంలో చిక్కుకుంది. ముసల్మానుల, క్రైస్తవుల కలహాలు చూస్తున్నాం. భగవంతుడు – పరమాత్మ అందరికీ ఒక్కడే! యేసుప్రభువు వచ్చి ఎవరికీ సహాయం చేయడు. మహమ్మద్ వచ్చి సహాయం చేయడు. ఈ రూపాలు మనసు అంగీకరించినవి, మనసు విశ్వసించిన రూపాలు. ఈ భ్రమలోనే ప్రపంచమంతా విభక్తమైంది. అసహ్యం, ద్వేషం పుట్టాయి. కొట్లాటలు, జగడాలు ఆరంభమయ్యాయి. ఎందుకంటే నాపైన ఒక కర్తవ్యం ఉంది.

**తేరా రూప్ హై అద్భుత్ అచరజ్ తేరీ ఉత్తమ్ దేహీ ।**
**జగ్ కళ్యాణ్ జగత్ మే ఆయా పరమ దయాల్ సనేహీ ॥**

నాపైన జగత్ కళ్యాణం – జగత్తుకు శుభం కలిగించాలనే కర్తవ్యం ఉంది. కనుక నేను ఈ ఇనుప తెరలను తొలగించాను. దీనివలన ఈ అసలు విషయం ప్రజలకు అర్థం అవుతుందనీ, అర్థం కావాలనీ, అర్థమైతే వారు ప్రపంచంలో సుఖంగా జీవించగలగాలనీ వాస్తవం చెబుతున్నాను. కనుకనే నేను ఈ పనిని నిర్వహిస్తున్నాను.

**మన్ హీ చౌదహ లోక్ బనాయా, పాంచ్ తత్వ గుణ కీన్హే ।**
**తీన్‌లోక్ జీవన్ బస్ కీన్హే, పరై న కాహూం చీన్హే ॥**

మూడులోకాలు అంటే ఏమిటి? శారీరిక, మానసిక, ఆత్మిక ఆలోచనలు, భావనలు. Spiritual, Mental and Physical Feelings మూడు లోకాలలో మనసు పని చేస్తుంది. ఎందుకంటే మనకు మనసు యొక్క రూపం తెలియదు. కనుక మనం మనసు యొక్క పరిధిలోకి వచ్చి దుఃఖ సుఖాలు అనుభవిస్తుంటాం.

స్వామీజీ మహారాజ్ వాణి విను ।

**దేఖో గగన్ కే బీచ్, శ్యామ్ కంజ్ ఖిల్ రహా ।**
**భంవరా గయా లుభాయ్, వహీం చఢ్ కే మిల్ రహా ॥**

స్వామీజీ మహారాజ్ వివరిస్తున్నారు ఇలా – "నీ అంతరంలో కొన్ని దృశ్యాలు

కన్పిస్తుంటాయి. అనగా కొందరికి అంతరంలో రాముడు కన్పిస్తాడు. ఇంకొందరికి కృష్ణుడు కన్పిస్తాడు. మరికొందరికి బాబా ఫకీర్ దర్శనమిస్తాడు లేదా వేరొక గురువు అంతరంలో సాక్షాత్కరిస్తాడు. కొందరి అంతరంలో సూర్యుడు, చంద్రుడు, తారకలు, పర్వతాలు, నదులు, కాలువలు, చెరువుళు, పువ్వులు మొదలైనవి కన్పిస్తుంటాయి.

**ధోఖే కా వహ ముకామ్, ఉసే దేఖతా రహా ।**
**బహు సిద్ధ్ నాథ్ జోగీ, ఉన్ హే పేఖతా రహా ।**
**కాల్ అపనా జాల్ ఏక్, జుదా హీ బిఛా రహా ।**
**జోజో గయే వహాఁ ఉన్హే ఉలటావతా రహా ।**

ఏదో ఒక రూపమును తన అంతరంలో స్థిరపరచుకున్న మనిషి జనన మరణ చక్రం నుండి తప్పించుకోలేదని పై శబ్దం వల్ల రుజువవుతున్నది. ఎందుకంటే ఆ రూపం మనసుతో ఏర్పరచుకుంది గనుక! అది అసలైనది కాదు గనుక! వాస్తవం కాదు గనుక! కాబట్టే సంతు సగుణ, నిర్గుణములు రెండింటి కంటే ముందరికి వెళ్తాడు. ఈ సగుణ, నిర్గుణములు మనసు యొక్క ఆటలే! మనసు యొక్క లీలలే!

**నానా కళా దిఖాయ్, వహీఁ మోహతా రహా ।**
**సబ్ కీ కమాయీ ఆప్, ఖుదా ఖోస్తా రహా ॥**

కమాయీ అనగా సంపాదన. అంటే ఏమిటి? జపం, తపం, దానం, పుణ్యం, శుభకర్మలు! ఇవీ సంపాదన. కానీ అవన్నీ మనసు యొక్క ఆటలే! ఈ కర్మలన్నీ మనసుకు సంబంధించినవి. వీటివలన మనసుకు సంతోషం కలుగుతుంది. కానీ మనం మనసు కాదు. మనం మనసుకు వేరుగా, అతీతంగా ఉండవలసినవారం. ఈ సత్యం నాకు మీ వలన తెలిసింది. కనుక నేను మిమ్మల్ని నా సత్యమైన సద్గురువుగా భావించి సత్యమైన హృదయంతో నమస్కరిస్తాను. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ నాకు బోధించేటందుకు చాలా ప్రయత్నం చేశాడు. నా పేరిట శబ్దాలలో చాలా రాశాడు. కానీ నేరుగా నాతో స్పష్టంగా "ఫకీర్! నేను నీ అంతరంలోకి వెళ్ళను" అని చెప్పలేదు. "ఫకీర్! నీవు ఇంకా కాలం, మాయలలోనే ఉన్నావు" అనేవాడు. ఈ రహస్యాన్ని, వాస్తవాన్ని వివరించేటందుకు ఆయన నాకు ఈ పనిని అప్పగించాడు. ఇప్పుడు మీ అనుభవాల కారణంగా నేను వాస్తవాన్ని అర్థం చేసుకున్నాను. ప్రస్తుతం గురుమతంలో సత్యం అనేది ఎక్కడా లేదు. నా నిజ అనుభవాల ఆధారంతో నేను

చెబుతుంటాను – నేను చెప్పేది తప్పయితే ఈ గురువులు, మహాత్ములు నన్ను నిలదీయాలి. నా మాటలను ఖండించాలి. నా పొరపాటేమిటో నాకు చెప్పాలి. కానీ నా ఎదుటికి ఎవరూ రారు. దీనివలన నాకు ఒక విశ్వాసం కలిగింది. గురుమతం నుండి నేను పొందిన వాస్తవం సరైనదేనని నమ్మకం కుదిరింది. ఇప్పుడిక మీరే ఆలోచించండి. ఈ రెండు శబ్దాలు చదివి మీకు వినిపించటం జరిగింది. ఇవి సరైనవే! నేను సత్యాన్ని వెల్లడించకుంటే, తెరలు, పొరలు కప్పి ఉంచితే మోసపుచ్చినట్లే అవుతుంది.

**క్యా క్యా కహూఁ అనర్థ్ బహుత్ భ్రాంతి కర్ రహా ।**
**బిన్ సంత్ సతగురు వహా, సభీ కో నిగల్ రహా ॥**

మనసును దాటి, మనసుకు అతీతంగా వెళ్ళినవాడే సంత్ సద్గురువు. తన అంతరంలో తన గురువు గారి మీసాలు, గడ్డాలు మాత్రమే చూస్తూ ఉండేవాడు సంత్ కాదు. సగుణ, నిర్గుణాలకు అనుయాయి కాని వాడే సంత్. అతడు తన రూపంలో ఉంటాడు. ఎవరి ఆధీనంలోనూ ఉండదు. కుతబ్‌లా ఉంటాడు. మిగతా అన్ని తారకలు తిరుగుతుంటాయి కాని కుతబ్ తిరగదు. మధ్యలోనే ఉంటుంది.

నేను చాలాసార్లు నా కేంద్రం నుండి పడిపోతుంటాను. ఇంకా నా ఆ స్థితి పరిపక్వం కాలేదు. కనుక ఎవరికీ నామమివ్వను. కానీ నా కర్తవ్యం నెరవేర్చుతున్నాను.

**ఆగే న కోయీ జాయ్, ఇసీ మే ఛులా రహా ।**
**మాయా కా ఝూలా దాల్, మునియణ్ కో ఝులా రహా ॥**
**ద్వారే కే పార్ కాహు కో, జానే న దే రహా ।**
**ఫిర్ భేద్ వహాఁ కే పార్ కా, సబ్ హీ ధకా రహా ॥**
**క్యా శేష్ క్యా మహేశ్, సభీ హార్ కర్ రహా ।**
**బిన్ సంత్ ఉస్ కే పార్, కోయీ భీ న జా రహా ॥**

స్వామీజీ మహారాజ్ వాణి విన్నారు. ఇప్పుడు హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ వాణి వినండి.

**ప్రేమ ఛాయా సే కియా, ఛాయా కా గున్ జానా నహీ ।**
**తూనే అపనా అవుర్ ఉస్ కా, రూప్ పహచానా నహీఁ ॥**

ఫకీర్ బాబా రూపాన్ని, లేదా ఇంకెవరైనా గురు రూపాన్ని గానీ, రాముడు, కృష్ణుడు మున్నగు వారి రూపాలనుగానీ తన అంతరంలో ఏర్పర్చుకుని పూజించేవారు

తమను తాము పూజించుకుంటున్నా రనవచ్చు. పూర్ణ పురుషుని సత్సంగంలోకి వెళ్ళకుండా కేవలం ఆయన పుస్తకాలే చదువుతుండేవారు లేక ఆయన ధ్యానం చేస్తూ ఉండేవారు కూడా అవతలి తీరానికి చేరుకోజాలరు. ఎందుకంటే వారికి జ్ఞానం కలగదు. కనుక నేను జ్ఞానాన్ని ఆవిష్కరించాను. సంతులు తమ స్వార్థం కోసం కొంత, జీవులు అర్హులు కారనీ కొంత ఈ రహస్యాన్ని కప్పి ఉంచారు.

**బ్రహ్మ మే మాయా హై శక్తి, శక్తి దుఃఖదాయీ కహీం ।**
**భరమ్ సే బల్‌వాన్ నే, బల్ పాకే బల్ మానా నహీం ॥**
**మాయా ఛాయా ఏక్ హై, దౌడో తో దౌడే అవుర్ చలే ।**
**రుక్‌నే సే రుక్‌తీ హై, ఉస్ సే భయ కభీ ఖానా నహీం ॥**

నేను మనసులను శుభ్రపరిచేవాడినని అంటే ఆత్మ నాకు నన్ను తిరస్కరించదు. ఏ మనిషైనా నా మాటలను పరమార్థ భావనతో వింటే, అర్థం చేసుకుంటే అతని భ్రమలు తొలగిపోవాలి. అతనికి శాంతి లభించి తీరాలి. కానీ మీరు డబ్బు కోసం, ప్రాపంచిక వస్తువుల కోసం నా దగ్గరికి వస్తుంటారు. దీనికి కూడా చికిత్స ఉంది. ఒక్కచోట విశ్వాసం పెట్టుకొనండి. ఆయన ధ్యానం చేయండి. ధ్యాన శక్తితో నీ విచార శక్తి అనగా విల్ పవర్ పెరుగుతుంది. ఇక నీవు ఏది కావాలనుకుంటే అది నెరవేరుతుంటుంది. నా ధ్యానం చేయమని అనను. రాముని ధ్యానం చేయి. కృష్ణుని ధ్యానం చేయి. గురువు ధ్యానం చేయి. ఎవరిదైనా ధ్యానం చేయి. కానీ ఒక్కరి ధ్యానమే చేయి. ఇవాళ ఒకరిని పూజించి రేపు మరొకరిని, రెండురోజుల తరువాత వేరొకరిని విశ్వసించి, ధ్యానిస్తే ఏమీ దొరకదు. నీ విచార శక్తితోనే లభిస్తుంది. కనుక నీ విచార శక్తిని పెంచుకో. ఆ తరువాత నీవేది కోరుకుంటే అది లభిస్తూ ఉంటుంది. కానీ నీ కోసం కోరుకో. ఇతరుల కోసం కాదు.

నీవు నీ పుత్రుని కోసం కోరుకుంటావు. కానీ అతనికి ఆ పని ఇష్టం లేదు. అతడు కోరుకోవటం లేదు. అలాంటి పరిస్థితిలో నీ కోరిక, నీ ఆలోచన పనిచేయదు.

**ధొబియా ప్రగటా జగ్ మే సజనీ, లీ జో చూనర్ ధులాయ్ ।**
**జనమ్ జనమ్ కీ మైలీ చునరియా, దేఖత్ జియా ఘబరాయ్ ॥**
**కామ క్రోధ్ కీచడ్ లపటానీ, దుర్గంధ్ బాస్ బసాయ్ ।**
**ధొబియా ఆయా చతుర్ సియానా, అవఘట్ ఘాట్ సజాయ్ ॥**

**కర్మ కీ భట్టీ తప్ కీ అగ్ని, జ్ఞాన్ కా సాబున్ లాయ్ ।**
**సత్సంగ్ శిలా పే మల్ మల్ ధోవే, చూనర్ మైల్ భరాయ్ ॥**

నా మురికి ఎలా కడగబడింది? ఎలా శుభ్రం చేయబడింది? కేవలం ఒకే ఒక్క భావం, ఒకే ఒక్క వాస్తవం నేనెవరి అంతరం లోపలికీ వెళ్ళను. దీనితో నాకు విశ్వాసం కలిగింది. నా అంతరంలో ఏ భావ విచారాలు, సంకల్పాలు, రూపాలు ఉత్పన్నమయ్యేవో అదంతా మాయ అని తెలిసింది. నేను శరీరంలో ఉన్నాను. మాయ నుండి బయటికి వెళ్ళజాలను. కానీ మాయ రూపమును నేను అర్థం చేసుకున్నాను. అందుకే జ్ఞానికి ప్రారబ్ధ కర్మలు ఏర్పడవు అని అంటారు. ఎందుకంటే అతడు చేసేదంతా లేక ఆలోచించేదంతా అతని మస్తిష్కంపై ప్రభావం చూపదు. ఇదంతా మాయేనని అతనికి తెలుసు. కానీ గతంలోని కర్మ ఫలం అనుభవించక తప్పదు. ఈ మందిరంగానీ, మీరుగానీ నాకు ఏనాడూ కలలో కన్పించరు. కానీ తార్, రైలుబండి, రైల్లో ప్రయాణం, రైళ్ళు క్రాస్ కావటం ఇప్పటికీ స్వప్నంలో నన్ను వదలవు. ఎందుకంటే ఆ పనులు నేను నా స్వార్థం కోసం అంటే ఉద్యోగరీత్యా చేసినవి. నా మేధస్సుపైన వాటి సంస్కారం ఉంది. కానీ ఇప్పుడు చేస్తున్న పనుల సంస్కారం ఏదీ నా మస్తిష్కంపైన లేదు. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ "ఫకీర్! శిక్షణను మార్చు" అన్నారు. "శిక్షణను మార్చాలా" అని ఆలోచిస్తుంటాను. పెద్ద పెద్ద సంతులు, నామధారులు, భక్తులు కష్టాలు అనుభవించవలసి వచ్చింది. జ్ఞానం దృష్టితో చూస్తే వారికి కష్టం కలిగి ఉండకపోవచ్చు. కానీ 'రామ రామ' అని స్మరణ చేసేవారికి కూడా కష్టాలు తప్పకుంటే మరి మనం ఏం చేయాలి? నీ నీయత్‌ను అనగా మనో భావనలను, అభిప్రాయాలను శుద్ధిగా ఉంచుకోవాలి. నీ స్వార్థం కోసం ఎవరినీ మోసగించవద్దు. తిమ్మిని బమ్మిని చేయవద్దు. అప్పుడు అవి నీ కర్మలుగా ఏర్పడవు. నీవు నామం తీసుకున్నా ననుకుంటే పూర్తిగా పొరపాటు. అంత్య సమయంలో నిన్ను బయటి గురువు సత్‌లోకానికి చేరుస్తాడనుకున్నా అదికూడా పూర్తిగా పొరబాటే అవుతుంది. ఎందుకు? శ్రీ మామ్‌చంద్ 35 సంవత్సరాలు ఎవరూ చేయలేనంతగా నాకు సేవ చేశాడు. నాచేతుల్లోనే చనిపోయాడు. అతని అంత్య సమయంలో అతని చేయి నా చేతిలోనే ఉంది. అతని ఆత్మను నేను ఎక్కడికైనా తీసుకువెళ్ళానా? లేదు.

ప్రపంచంలో ధర్మానికి హాని కలిగినప్పుడు కృష్ణుడు అవతారం ధరించి వస్తాడు. ప్రపంచంలో అజ్ఞానం ఆవరించినప్పుడు సంత్ అవతరిస్తాడు. ఎప్పుడైనా భూమి తిరుగుతూ సత్ లోకానికి సమాంతరంగా వచ్చినప్పుడు సంత్ జన్మిస్తాడు. నేను ఇంతవరకూ సంపూర్ణంగా సంత్‌ను కాలేకపోయాను. నేను సమయపు సద్గురువునే. సంత్ సద్గురువక్షనే. కానీ పూర్తిగా సంతును కాను. కొన్నిసార్లు పడిపోతుంటాను. నా గురించి నాకు తెలుసు.

**ఫటే న బిగడే సూత్ న బిఖరే, సహజ హీ సాఫ్ కరాయ్ ।**

నీవు మనసును శుభ్రం చేసేటందుకు ఎంతగా కష్టపడతావు? ఎవరైనా పూర్ణ పురుషుని సాంగత్యంలో కూర్చో, ఇది కర్మ. ఆయన చెప్పే అంశాలను అర్థం చేసుకో. ఇది తపస్సు. దానిని ఆచరించు. ఇది జీవన విధానం, వ్యవహారం. ఆకలిగొని ఉండటం లేదా ఇంకేదైనా కష్టపడటం వంటివేవీ అవసరమే లేదు. చూడు! రాత్రికి నీవు నిద్రిస్తావు. నీ స్వప్నంలో నీ పుత్రుడు, నీ భార్య వస్తారు. నీవు ప్రాతఃకాలంలో నిద్రలేచాక నీ కలలోకి వాళ్ళొచ్చారేమో అడుగు. లేదు. ఇలాగే గురువు కూడా రాడు. అంతటా ఇదే భ్రమ వ్యాపించింది.

**రాధాస్వామీ ధోబియా న్యారా, శబ్ద కా రంగ్ దిలాయ్ ।**

శబ్ద్‌కు రెండు రంగులున్నాయి. ఒకటి ఇప్పుడు నేను చెబుతున్నది - ఇది శబ్దం. ఇది నీ మనుసును శుద్ధి చేస్తుంది. నీకు సూటిమార్గం చూపిస్తుంది. రెండవది అంతర శబ్దం. ఇది నిన్ను లాగుతుంది. ఆకర్షిస్తుంది.

నేను ఎవరి అంతరంలోకీ వెళ్ళననే జ్ఞానం నాకు కలిగింది. దీనివలన నాకేం లభించింది? విను! హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ చెబుతున్నారు - ఇలా!

**అలఖ్ కో లఖ్ లే అగమ్ కీ గమ్ లే పరఖ్ గురు కీ వాణీ ॥**

గురువు వాక్కును పట్టుకోవటం లేదా పరీక్షించటం అంటే ఏమిటి? అంతరంలో ఉద్భవించే రూపురేఖలు, రంగులు, భావవిచారాలు, రూపాలు, సంకల్పాలు అన్నీ కాలం మరియు మాయలే. నేను నా బాల్యంలో రాముణ్ణి కలుసుకోవాలని బయల్దేరాను. రాముడు ఎవరని తెలిసింది. నా అంతరంలో ప్రకాశాన్ని చూసే, శబ్దాన్ని వినే వస్తువును వెదుకుతుంటాను. ఎందుకంటే దానికి రూపం లేదు. కనుక 'అలఖ్ కోలఖ్ లే' దీనిని ఇలా అర్థం చేసుకున్నాను.

కబీర్ సాహబ్ ఉపదేశించిన వాణి ద్వారా, హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ వాణి ద్వారా, స్వామీజీ మహారాజ్ వాణి ద్వారా మీకు నిరూపించాను. నీలోపల ప్రకటమవుతున్నదంతా ఛాయ. ఛాయ గురించి తెలిసినప్పుడు, అర్థమైనప్పుడు ఇక మనిషి తన ఆది గృహ అన్వేషణ చేస్తాడు. ప్రకాశం, శబ్దంలో నేను ప్రకాశాన్ని చూసే, శబ్దాన్ని వినే వస్తువును అన్వేషిస్తాను. నేను ప్రకాశాన్ని చూస్తాను కానీ నేను ప్రకాశాన్ని కాను. శబ్దమును వింటాను. కానీ శబ్దాన్ని కాను. నేను శబ్దం, ప్రకాశముల సాక్షిని. ఎందుకంటే దానిగురించి అంతుపట్టదు కనుక నేను అలఖ్‌ను అర్థం చేసుకున్నాను.

**రాధాస్వామి పద్ జబ్ దర్ సే ఛూటే ఆనీ జానీ ।**

రాధాస్వామి పదం ఏమిటి? నా రూపం మీ అంతరంలో సాక్షాత్కరించిందని మీరు చెప్పినా అలా వచ్చింది నేను కాదని నాకు తెలిసినప్పుడు నాకు మనసు రూపం బోధపడింది.

సాధన సమయంలో నేను మనసును దాటి ఇంకా ముందుకు ప్రకాశం, శబ్దంలోకి వెళ్తాను. ప్రకాశాన్ని చూసే, శబ్దాన్ని వినే వస్తువు ఏదో అది అంతు చిక్కదు. అక్కడ రాముడు, కృష్ణుడు, గురువు, శిష్యుడు, ఖాలిక్, మఖలూక్ ఎవరి ధ్యాసా, ధ్యానం ఉండవు.

ఎటువంటి – ఏ విధమైనటువంటి ఆలోచన, భావన ఉండని స్థితిని రాధాస్వామి పదం అని అనుకుంటాను. ఇతర సంతుల పథం నాకు తెలియదు. స్వామీజీ మహారాజ్ ఆ స్థితిని గురించి రాశారు ఇలా –

**నహీం ఖాలిక్ మఖలూక్ న ఖిల్‌కత్ । కర్తా కారన్ కాజ్ న దిక్కత్ ॥**
**ద్రష్టా దృష్టి నహీం కుఛ్ దరసత్ । వాచ్ లక్ష్ నహీం పద్ న పదారథ్ ॥**
**జాత్ సిఫాత్ న అవ్వల్ ఆఖిర్ । గుప్త న పరగట్ బాతిన్ జాహిర్ ॥**
**రామ రహీమ్ కరీమ్ న కేశో । కుఛ్ నహీం కుఛ్ నహీం కుఛ్ నహీం థాసో ॥**
**సేవక్ సేవ న దాస్ న స్వామీ । నహీం సత్ నామ న నామ అనామీ ॥**

గురు నానక్ సాహబ్ ఆ స్థితిని విస్మాధి అన్నారు. ఆ స్థితిలో 'నేను' ఉండదు. ఆ స్థితి ఏమిటి? మూగవానికిచ్చిన బెల్లం ముక్కను ఉదహరించుకోవచ్చు. Silence in the begining & silence in the end. జీవనం ఏమిటి?

**లబ్ ఖులే అవుర్ బంద్‌హుయే యహ రాజే జిందగానీ హై ।**

నేను చాలాసార్లు ఆలోచిస్తుంటాను – నేనొకవేళ అక్కడికి చేరుకుంటే ఎవరికైనా ఏమైనా చేయగలుగుతానా? లేదు. సరే మంచిది నేను చేయలేను. ఆ స్థితికి వెళ్ళిన ఇతర సంతులు ఎవరికైనా ఏమైనా చేయగలిగారా? లేదు. వాళ్ళు ఏమైనా చేయగలిగితే తమకు వచ్చిన రోగాలను, అస్వస్థతను బాగుచేసుకునేవారే లేదా తమ పిల్లలను దుఃఖాల నుండి కష్టాలనుండి, రోగాల నుండి రక్షించుకునేవారు. కానీ అలా చేయలేక పోయారు. దీనినిబట్టి నాకు అర్థమైందేమిటి? ఆ భగవంతుడు – పరమాత్మ ఒక Supermost element పరమతత్వ ఆధారమై ఉన్నాడు. అందులో చలనం వస్తుంది. జీవ జంతువులు ఏర్పడతాయి. మనలో ఒక 'నేను' అనే భావన వస్తుంది. ఇక మనం దారి తప్పి తిరుగుతుంటాం. భగవంతుని, పరమాత్ముని దయ కలిగింది. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ చరణ కమలములలో శరణం లభించింది. ఆయన మనసనే నా దుప్పటిని ఉతికి శుభ్రం చేశాడు. ఇప్పుడేముంది? దుప్పటి సమాప్తం. పాము మరణించింది. కానీ ఇప్పటికీ తోక కదులుతోంది. ఇది విదేహ గతి. విదేహ స్థితి.

**గురుమే దేశ్ హై గుప్త పరగట్‌గురు సబ్ కే ఆధారా ।**

బాబా ఫకీర్ లేదా ఇంకెవరైనా ఇతరు గురువు ఎవరికీ ఆధారం కాదు. గురువు మాటలను అర్థం చేసుకో. దానిని ఆచరించు. బడిలో పిల్లవాడు టీచర్‌కు సేవచేసి, ముఖస్తుతి చేస్తూ ఉంటే, లేదా ఆయనకు బట్టలు, రూపాయలు ఇస్తూనే ఉండి చదువుకోకపోతే అతనికి చదువు రాదు. అలాగే నీవు గురువుకు డబ్బులు, బట్టలు ఇచ్చి, ముఖస్తుతి చేసి లేదా ఆయన మందిరాలు, డేరాలు నిర్మించి ఇస్తే ఇక నీవు సత్‌లోకానికి చేరుకుంటానని భావిస్తే పొరపాటు. ఆయన చెప్పిన మాటలను ఆచరిస్తే నీకు లాభం కలుగుతుంది. ప్రపంచంలోనివారు గురుమతాన్ని అర్థం చేసుకోలేదు. మిమ్మల్ని అనటం ఎందుకు నేను కూడా అర్థం చేసుకో లేకపోయేవాడిని. ఇప్పుడు మీ అనుభవాల కారణంగా నాకు అర్థమైంది. గతంలో వచ్చిన సంతులు సైన్‌బైన్ అంటే సూటిగా కాకుండా సైగలలో, పరదాలు కప్పి పని వెళ్ళదీసుకున్నారు. అసలైన మాటలను స్పష్టంగా చెప్పలేదు. కానీ నేను సత్యమనే కర్ర చేతిలో పట్టుకుని సత్యాన్ని చెబుతాను. మీకు ఇష్టమైతే నా దగ్గరకు రండి. ఇష్టం లేకుంటే రాకండి. మందిరం నాది కాదు. దైవేచ్ఛ ఉంటే నడుస్తుంది. లేకుంటే నడవకపోనీ! నేను సమయపు సద్గురువును. సత్య జ్ఞానమునిస్తున్నాను. ఓ మానవజాతీ! ఈ ధర్మములు, పంథలు, గురువులు నీకు

సత్యాన్ని చెప్పక అజ్ఞానంలో పెట్టారు. మిమ్మల్ని దోచుకున్నారు. మూర్ఖులను చేశారు. మన సంపదలు దోచుకున్నారు. ఎవరూ సత్యాన్ని చెప్పలేదు. అన్నిచోట్లా మోసమే! ఇంట్లో వాళ్ళు తమ స్వార్థం కోసం తమవైపు లాగుతారు. పబ్లిక్ తమవైపు లాగుతుంది.

**గురు కే దేశ్ కీ లీలా అద్భుత్ గురు సంగత్ నిస్తారా ।**

గురువు దేశం ఏది? గురువు దేశం ఒకటి ప్రకాశం శబ్దం. మరొకటి మన మూలం. స్వస్థలం. నిజ గృహం. ఎక్కడైతే 'నేను'లేను 'నీవు' లేవో ఆ స్థలం. చివరి గమ్యం వచ్చిన తరువాత Selfలో నుండి 'నేను' వెలువడదు. 'నీవు' వెలువడదు. అది స్వయంగా తానే పరమాత్మ, సత్యం, వాస్తవం అవుతాడు. ఈ అంతిమ లక్ష్యం యొక్క నమూనాను హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ ఇలా చిత్రించారు.

**మైనా మైనా రే మైనా, మైనా తన్ పింజరేమే రహకర్ బోలీ బోలే రే మైనా ।**

'నేను' ఉన్నంతవరకు 'నీవు' ఉంటుంది. నాదీ, నీదీ అనే జగడం కొంతవరకే ఉంటుంది. 'నేను' అనేది పోయినపుడు 'నీదీ', 'నీవు' కూడా వెళ్ళిపోతుంది. ఇక అప్పుడు దేనిది జగడం?

**జబ్‌తక్ 'మై' హై తబ్ తక్ 'తూ' హై మోర్ తోర్ కా ఝగడా ।**

**'మై' జబ గయా గయా తబ 'తూ' భీ, అబ కిస్‌కా హై రగడా సతగురు దీన్హీ సైనా ।**

నేను మాటలపై పరదాలు కప్పి చెప్పను. నేను కర్రతో కొడతాను. సంకేతం చేసి చెబితే ఎవరూ అర్థం చేసుకోరు. కనుక నేనీ మాటలను స్పష్టపరచాను.

**జో'తూ' కహతా హై వహ అంధా హై మై కహతా దివానా ।**

**'మై' 'మై' 'తూ' 'తూ' కో జో ఛోడే వహీ హై చతుర సయానా , యహ హై సచ్చీ బైనా ।**

**జబ్ 'మై' తబ్ గురు నహీం హై గురు జబ్ హై మై నాహీం ।**

**ప్రేమ కీ గలీ తంగ్ హై భాయీ దోనోం కైసే సమాహి । దోనోం రహతే హై నా ।**

**మోర్ తోర్ కీ మాయా రసరీ ప్రానీ ఫాంస్ ఫంసానే ।**

**తోడ్ కే రసరీ హో గయే న్యారే ఫిర్ నహీం నాహక్ భరమానే ॥**

**హోగయే సచ్చే మైనా ।**

బాహ్యంగా నాదీ, నీదీ అనగా ఏమిటి? నా గురువు, నా మతం, నా పంథ, నా ధనం మొదలైనవి.

**బకరీ 'మైం' కహ గలా కట్‌వాయే 'మై' 'మై' కర్ మిమియావే**

**మైనా మైనా బచన్ సునావే బేసన్ శక్కర్ ఖావేకైసీ మీఠీ మైనా ।**
**'మైనా' 'మైనా' 'మైనా' బోలే, బోల్ కీ రటన్ లగావే ।**
**మై కో త్యాగ్ శాంత్ బన్ జావే, సుఖ్ ఆనంద్ ధున్ గావే ।**
**పావే నిత్ హీ చైనా ।**

మీ వలన నాకు బోధపడినదేమిటంటే నేను ఆ చైతన్య పురుషుని, ఆ పరమాత్ముని నీటి బుడగను. నేను 'నేను'గా ఏర్పడను. 'నీవు'గా ఏర్పడను. నేను 'నేను' కాను. 'నీవు' కాను. కనుక శాంతిగా జీవితం గడుపుతుంటాను.

**'మై' 'తూ' భరమ్ వికార్ హై మన్ కా, మన్ మాయా కా సాథీ ।**
**జో 'మై' కహేగా దుఃఖ్ సే మరేగా, కుచలే అహం కా హాథీ ।**
**'మై' 'తూ' దోనోం హై నా । సురత్ కీ పంఛీ మైనా బన్‌కర్,**
**మైనా మైనా కహతీ । సున్న్ వృక్షకీ డాల్ పే బైఠీ,**
**దుఃఖ్ సుఖ్ అబ నహిం సహతీ । దిన్ హై జహాం రైనా ।**
**మైనా మైనా తూనా తూనా, యహ సతగురు కీ బానీ ।**
**బానీ సున్ సున్ జో చిత్ లావే, బనే సహజ్ నిరవానీ ।**
**మాయా ఫిర్ కభీ వ్యాపే నా ।**

అలఖ్‌ను చూశాక, తెలుసుకున్న తరువాత ఈ స్థితి వస్తుంది. నా జీవితంలో గడిచిన, నా అనుభవంలోకి వచ్చిన అంశాలు పొరపాటు కూడా కావచ్చు. కానీ ఇది నా అన్వేషణ. జీవితాన్ని సత్య సంధతతో గడిపాను. ఈ పనిలో నా స్వప్రయోజనం, స్వార్థమేమీ లేదు. నా స్వంతం కోసం స్వార్థముంటే నేను కూడా తిమ్మిని బమ్మిని చేస్తాను. ఒకటికొకటి చెప్పి లాభపడాలని చూస్తాను. కోరినంత ధనం పోగుచేసుకుంటాను. నీవు ఎక్కడికి వెళ్ళినా వాళ్ళు ఒకటే చెబుతారు. మేమే అన్నీ, అంతా అంటారు. తమ వైపు లాగుతారు. కానీ నేనేం చెబుతానంటే – "ఓ మానవా! నీవు పూర్ణుడవు. నీ అంతరంలోకి పద. నీవు బానిసవై ఇతరుల వెంబడి ఎందుకు తిరుగుతావు? గురు సాంగత్యం, గురుసేవ బానిసత్వం కాదు. గురువు వాస్తవాన్ని, సత్యాన్ని చెప్పి మనిషిని స్వతంత్రుణ్ణి చేస్తాడు. ఆయన చేసిన ఉపకారం మిగిలిపోతుంది. ఆ ఉపకారానికి బదులుగా మనం గురుసేవ చేస్తాం. ఉదా: తల్లి చేసిన ఉపకారానికి బదులుగా తల్లి సేవ చేస్తాం.

**అలఖ కో లఖ్ లే అగమ్ కీ గమ్ లే పరఖ్ గురు కీ బానీ ।**

**రాధాస్వామీ పద్ జబ్ దరసే ఛూటే ఆనీ జానీ ॥**

రాధాస్వామీ అంటే ఏమిటి? విదేహగతి అని నేను అర్థం చేసుకున్నాను. అనగా శరీరం పొంది ఉండి శారీరిక, మానసిక, ఆత్మిక జ్ఞానంలో విహరిస్తూ. శబ్దములో విహరిస్తూ అందులో చిక్కుకొనక పోవటమే రాధాస్వామి మతం. సనాతన ధర్మం కూడా ఇదే చెబుతుంది. రాధాస్వామి మతం, సనాతన ధర్మంలో ఏ భేదమూ లేదు. మనిషి ఏ స్థితిలో ఉంటే దానిని ఆనందిస్తాడు. కానీ అందులో చిక్కుకొనడు. "యత్ర యత్ర మనో గచ్ఛతి తత్ర తత్ర సమాధినామ్" ఇది నాకు బోధపడింది. నా అనుభవం ఆధారంగా హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ మరియు ఇతర సంతుల వాణి ఆధారంగా నేను అర్థం చేసుకున్నది తప్పే అయితే ఓ వర్తమాన సంతులారా! మహాత్ములారా! నా వాదనను ఖండించండి. మీ స్వంత గౌరవ ప్రతిష్ఠల కోసం నా మాటలను విమర్శించేలా అయితే మీ కర్మ ఫలితం నుండి తప్పించుకోలేరు. నేను నా అనుభవాల ఆధారంతో చెబుతాను. మీరు కూడా మీ అనుభవాల ఆధారంతో చెప్పండి. ఇవాళ రేపటి గురువులు ఏం చేస్తారు? ఏ మనిషి అంతరంలోనైనా ఏ గురువు రూపమైనా సాక్షాత్కరిస్తే, ఈ మాట ఆ వ్యక్తి గురు మహారాజ్ దగ్గరకు వచ్చి ఆయన సత్సంగంలో సాక్షాత్కరించాడన్న విషయం చెబితే అతని ఎదుట మైకు పెడతారు. లౌడ్ స్పీకర్ పెడతారు. "వినండి. ఈ వ్యక్తి ఏం చెబుతున్నాడో" అంటారు.

ప్రజలు వింటారు – వెంటనే రూపాయలు పోగు చేస్తారు.

**గురు మే దేశ్ హై గుప్త పర్‌గట్ సబ్ గురు, కే ఆధారా ।**
**గురు కే దేశ్ కీ లీలా అద్భుత్ గురు, సంగత్ నిస్తారా ॥**

అందరికీ ఆధారమైన ఆ గురువు పరమతత్వమే. ఆయన అందరి లోపల ఉంటాడు. మనమంతా ఆయనలో నుండే వచ్చాం. ఆయన కిరణాలమే మనమంతా! బాహ్య పూర్ణ గురువు సాంగత్యం వలన ఈ విషయం బోధపడుతుంది.

**సురత్ శబ్ద కీ సుగమ్ కమాయీ సహజ్ హీ కామ్ బనాలే ।**
**ఇసీ జన్మ మే ధుర్‌పద్ వాసా సార్ జ్ఞాన్ మత్ పాలే ।**

కప్తాన్ సాహబ్! మీరొస్తారు. నేను మిమ్మల్ని మోసగించను, మీ నుండి సేవ పొందాలని ఆశించను. మీరు అర్హులు. జీవితంలో నేను అర్థం చేసుకున్న దానిని మీకు చెప్పాను. ఆకర్షించే మాటలు, భయంకరమైన మాటలలో చిక్కుకుంటాం. ప్రజలను

ఇటువైపు ఆకర్షించడానికి సంత్‌లు ఆకర్షణీయమైన మనోహరమైనవీ, భయంకరమైనవీ అయిన మాటలు చెప్పారు.

**గురు కీ సంగత్ పాంచ్ దినాఁ కీ పాంచ్ దేశ్ కీ ఖానీ ।**
**పాంచ్ హీ దిన్ మే కామ్ బనేగా, సహజ సుగమ్ సుఖదానీ ॥**
**రాధాస్వామీ నర శరీర్ మే ధరా సంత్ అవతారా ।**
**సాలిగ్‌రామ్ గురు కీ కృపా ముఝే మిలా సత్‌సారా ।**

హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ దయవలన, మీ సత్సంగీయుల దయవలన నాకు సారతత్వం లభించిందని నేనంటే అది తప్పుకాదు. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ నుండి నాకు ఉత్సాహం లభించింది. ఆనందం లభించింది. సంతోషం కలిగింది, సారతత్వాన్ని నాకు బోధించడానికి ఆయన ఎంతో ప్రయత్నించాడు. కానీ నాకు అర్థమయ్యేది కాదు. కనుక ఆయన నాకు ఈ పనినిచ్చాడు. ఇప్పుడు మీ అనుభవాల కారణంగా నాకు సారతత్వం బోధపడింది. నేనెవరి అంతరంలోకి వెళ్ళను. ఇదంతా మనిషి మనసు విశ్వాసపు ఆటలే! ఈ జ్ఞానం కారణంగా నేను మనసును విడిచి ఊర్ధ్వ ముఖుడనై పైకి వెళ్ళడానికి యోగ్యుడనయ్యాను. ఇవి పరమార్థ సంబంధమైన మాటలు. కానీ మీరు ప్రాపంచికులు. మీకు ప్రపంచం కావాలి. కనుక ఇప్పుడు ప్రపంచాన్ని గురించిన మాటలు వినండి. నా అనుభవాన్ని ఆధారంగా చేసుకొని చెబుతున్నాను. ధ్యానం చేయాలి. కానీ ఒక్కరిదే చేయాలి. ధ్యానం మార్చిన వారికేదీ లభించదు. ధ్యానం ఏర్పడటం వలన నీ విచారశక్తి (విల్ పవర్) పెరుగుతుంది. నీ విచారం నీ భావం కోరికలననుసరించి నీ మనోకామనలు నెరవేరుతుంటాయి. కానీ ఒకటి జ్ఞాపకం పెట్టుకో. నీ కోరికలు చెడువైతే ధ్యానశక్తి కారణంగా అవి కూడా నెరవేరుతాయి. ఫలితంగా నీకు హాని కూడా జరగవచ్చు. కనుక నీ విచారాలను సరిచేసుకో. కొన్ని కర్మలను ఎవరూ తప్పించజాలరు. కర్మ ఫలితాన్ని అందరూ అనుభవించవలసిందే! మనిషికి జ్ఞానం ఉంటే అతడు జ్ఞాన దృష్టితో కష్టాన్ని చూసి ఎక్కువగా బాధపడడు. కష్టాన్ని కష్టమని భావించడు. దీని గురించి నేను నాదో ఉదాహరణ చెబుతాను. నా పుత్రుడు మృతి చెందాడు. ఇద్దరు కుమార్తెలు మరణించారు. వారు మృతి చెందినప్పుడు నేను శోకించ లేదు. ఎందుకు? నిజాయితీతో కూడిన జీవితం నాది. నేను పేదవాడిని. హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ సన్నిధిలోకి వెళ్ళాను. "మహారాజ్! నా దగ్గర ధనం లేదు. పిల్లల పెంపకం, చదువులు, పెళ్ళిళ్ళు

ఎలా ఏర్పాటు చేయగలను?" అని ప్రార్థించాను. "చింతించకు. దాతా నీకు సహాయం చేస్తాడు" అన్నాడాయన. నా పిల్లలు మృతి చెందినప్పుడు ధన్యవాదాలర్పించాను. నేను నన్ను సర్దుబాటు చేసుకున్నాను. what ever happens, happens for good. ఏది జరిగినా మంచికే జరుగుతుందని నాకు విశ్వాసం కలిగింది! మీరు కూడా జరుగుతున్నదంతా మంచిగానే జరుగుతున్నదని విశ్వాసం పెంచుకోండి. నా దగ్గరికి దుఃఖితులు వస్తుంటారు. విశ్వాసం కలవారికి పనులు నెరవేరుతుంటాయి. నేనైతే ఏమీ నెరవేర్చను. మీరొచ్చారు. మీ మనోకామనలు పూర్తగును గాక. నేను సత్యం చెప్పాను. మీకు ఇష్టమైతే రండి. లేకుంటే లేదు. శిక్షణ పద్ధతి మార్చమని హుజూర్ దాతా దయాల్ జీ మహారాజ్ ఆజ్ఞ ఇచ్చారు. కనుక గురు ఋణం తీర్చుకోవడానికి ఈ పని చేస్తున్నాను.

**అందరికీ రాధాస్వామి**

*** * ***

# ప్రేమ రహస్యం

సత్సంగంలో దాతా దయాల్ మహారాజ్ రాసిన ఈ కింది శబ్దం చదవబడింది.

**ప్రేమ కా సౌదా కరో తుమ్, ప్రేమ కే వ్యవహార్ మే ।**
**హాని అవుర్ ఘాటా నహీం హై, ప్రేమ కే వ్యాపార్ మే ॥**
**ప్రేమ మే హై స్వాద్ అద్భుత్, ప్రేమ కే ప్యాలా పియో ।**
**హోకే మత్‌వాలా విచర్‌నా, సీఖో ఇస్ సంసార్ మే ॥**
**ప్రేమ సే మన్ జీత్‌లో, సబ్ సే నిరాలా శస్త్ర హై ।**
**జీత్ సమఝో అపనీ పక్కీ, జయ్ హై, ఉస్ కీ హార్ హై ॥**
**మేరే దాతా ప్రేమ దే, అప్‌నా న దేతూ కుఛ్ ముఝే ।**
**ఇస్ మే సుఖ్ హై మీఠా రస్, మిల్‌తా హై ఇస్ కే మార్ మే ॥**
**రాధాస్వామీ నే బతాయా, ప్రేమ కీ నౌకా చఢో ।**
**పార్ జావో దూబ్‌తే హో క్యోం మఝ్‌ధార్ మే ॥**

రాధాస్వామి! ఏదో ఒక వస్తువును అన్వేషిస్తూ చిన్నతనంలోనే బయల్దేరాను. ఈ జీవనాన్ని రూపొందించిన వారెవరు? ఈ జీవితం ఎందుకు లభించింది. జీవిత

లక్ష్యం ఏమిటి? అని చాలాసార్లే అనుకునేవాణ్ణి. బుద్ధితో ఆలోచిస్తే నా తల్లి ఉదరంలో నుంచి వచ్చాననిపిస్తుంది. దీనివలన బౌద్ధిక శాంతి లభిస్తుంది. కానీ వాస్తవిక శాంతి లభించదు. 83 సంవత్సరాల వయసులో నా అనుభవసారాన్ని చెబుతున్నాను. బాల్యంలోనే పరమాత్ముని అన్వేషిస్తూ బయలుదేరాను. ఆ అన్వేషణా క్రమంలో నేనేం చేశాను? నా లోపల ఉన్న వస్తువు, ప్రేమకు మూలమై ఉన్న వస్తువు, అస్తిత్వానికి, ప్రాకట్యానికి మూలమైన వస్తువు నాలోపల ఉంటే, నా శరీర చలనం దాని ప్రాకట్యం అనవచ్చు. నా మనసు ఉంటే నాలోపలి నుండి వెలువడే సంకల్పాలు నా ప్రాకట్యం అనవచ్చు. నేను ప్రకాశాన్నే అయితే నాలోపలి నుండి ప్రకాశం వెలువడుతుంది. అది నా ప్రాకట్యం. నేనొక వేళ శబ్దంనైతే, శరీరపు చలనం నా ప్రాకట్యం. నేను మనసును అయితే నా మనసుదే ప్రాకట్యం అనవచ్చు. ఆ నా శారీరిక, మానసిక, ఆత్మిక లేదా శబ్ద ప్రాకట్యం, ప్రాకట్య చలనం ఏమిటి అనే ప్రశ్న ఉదయిస్తుంది. అదే ప్రేమ అని నా భావన. ప్రాకట్యమే ప్రేమ. ఏదైనా ఒక వస్తువు మరోవైపు ఆకర్షింపబడటం ప్రేమ. వస్తువు ఏదో ఒకవైపు వెళ్ళటం, దానితో కలవడమే ప్రేమ.

పురుషుని మనసు స్త్రీ వైపు, పిల్లల వైపు, ధనం వైపు లేదా గురువు వైపు ఆకర్షితమవుతుంది. ఆకర్షింపబడుతున్నదా లేదా? అదే ప్రేమ. మనిషి సమస్త జీవితం మొదటి నుండి చివరి వరకు ప్రేమమయమై వుంది. మన అస్తిత్వం లోపల ప్రేమ ప్రకాశింపబడుతూనే ఉంటుంది. ఆ ప్రేమ దేనితోనైనా ముడిపడి ఉంటే, దేనివైపు అది వెళ్తుందో దానిలో ప్రకాశం కలుస్తుంటుంది. అది సుఖానికి కారణం అవుతుంది. నీవు పిల్లవాడిని ప్రేమిస్తావు. నీకు ఆనందం లభిస్తుంది. నీవు గురువును ప్రేమిస్తావు. నీకు ఆనందం లభిస్తుంది. నీవు ప్రకాశరూపమవుతూ ప్రకాశం వెంట ఉంటే నీకు ఆనందం లభిస్తుంది. దీనివలన ఏం రుజువవుతోంది? మనిషి సమస్త జీవనం ప్రేమ స్వరూపమే! తన శారీరిక, మానసిక, ఆత్మిక జీవనాన్ని ఎక్కడైనా నిలిపి ఉంచే అలవాటు ఉన్న మనిషి ప్రపంచంలో సుఖంగా ఉంటాడు. ప్రేమకు ఒక్క రూపం ఉండదు. ఇదే ప్రేమ. గృహస్థ జీవనంలో మనలను సుఖంగా ఉండేలా చేస్తుంది. ఇదే ప్రేమ మనకు మనసు విచారాలలో సుఖాన్నిస్తుంది. విద్యార్థి విద్యను సముపార్జించేటప్పుడు మనసు పెట్టి చదవటం వలన అతనికి అందులో ఆనందం లభిస్తుంది. ఈ ప్రపంచమంతా ప్రేమమయమే!

ప్రపంచంలో మనం ప్రేమ పంచుకుంటాం. బాహ్య ప్రపంచంలో ఆనందం పొందుతాం. కానీ ప్రస్తుతం ఎవరినైతే ప్రేమిస్తున్నామో, కలుసుకుంటున్నామో కొంతకాలం

తరువాత అది నశించిపోతుంది. అది అలా నశించినందున అంతకుముందు లభించిన ఆనందమూ తగ్గిపోతుంది. ఫలితంగా మనం దుఃఖితులమవుతాం. అందుకే శరీరం ఉన్నంతవరకు ప్రేమించమని సంతులు గృహస్థులకు చెప్పారు. కానీ దేనిని నీవు ప్రేమిస్తున్నావో అది నశించిపోతే ఆ ప్రేమను నీవు అక్కడినుండి మరోవైపు మళ్ళించు. అన్నిటికంటే చివరి ప్రేమ ఏది? ఎక్కడినుండి నీవు వచ్చావో, నీ అస్తిత్వం ఏర్పడిందో దానిని ప్రేమించు. ఎక్కడికైతే నీవు తిరిగి వెళ్ళవలసి ఉందో దానిని ప్రేమించు. అక్కడికి వెళ్ళడానికి చాలా అనుభవం అవసరమవుతుంది. ప్రపంచంలో ప్రేమించటం నేర్చుకోని వ్యక్తి, తమ మనసును దేనితోనూ కలిపే అలవాటులేని వ్యక్తి, ప్రేమించగల తత్వం లేని వ్యక్తి పరమాత్మున్ణి ఎలా ప్రేమించగలడు? తన ఇంట్లో ఉన్న సంబంధితులను ప్రేమించని మనిషి ఎంత ప్రయత్నించినా తన అంతరంలో వృత్తిని నిలిపే, శబ్దాన్ని వినే, ప్రకాశాన్ని చూసే ప్రయత్నం చేస్తూన్నా పడిపోతుంటాడు. ఇది నా జీవితపు అనుభవం. అందుకే ప్రపంచంలో పిల్లవాడు పుట్టాక వాడికి చిన్నప్పటి నుండే తమ బంధుమిత్రులను ప్రేమించే శిక్షణ నివ్వటం అవసరం.

ప్రపంచంలో ఉంటూ తన బంధుమిత్రులతో ప్రేమగా వ్యవహరించని మనిషి, పనిచేసేటప్పుడు ఆ పనిలో తన చిత్తవృత్తిని ఏకాగ్రం చేసే ప్రయత్నం చేయని మనిషి, ఇతర విషయాలన్నిటినీ తను పనిచేసేటప్పుడు మరచి ఆ పని యందే నిమగ్నం చేయలేని మనిషి తన లోపలి పరమాత్మను ప్రేమించజాలడు. నిజ ధామానికి చేరుకోజాలడు. హుజూర్ దాతాదయాల్ మహారాజ్ తరచుగా చెప్పేవారు. ప్రాపంచిక జీవనంలో సఫలత పొందని మనిషి, ప్రపంచంలో సుఖంగా ఉండలేని మనిషి, బయటినుండి ప్రసన్నంగా ఉండలేని వ్యక్తి తనలోపలి పరమాత్మను కలుసుకోజాలడు. అతని మనసు పల్టీలు కొడుతుంది. ప్రసన్నంగా ఉండటమే జీవనసాఫల్యానికి చిహ్నం. నేను వ్యవహారిక జీవనం శిక్షణ నిస్తున్నాను. ఏ వ్యక్తి వ్యవహారం ప్రవర్తన సరిగ్గా ఉండదో అతని పరమార్థం సైతం సరిగ్గా వుండదు. ఇప్పుడు మన ఎదుట కూర్చున్న ఆ శాంతిదేవిని చూడండి. తనకు అందరిపైనా కోపం వస్తుంటుందని ఆమె అంది. తనకెందుకు కోపం వస్తుంది అని ఆమెను అడగండి. ఈమె తన వృత్తిని ఒక్కచోటే నిలిపివుంచే అలవాటు చేయనందువల్లే ఈమెకు కోపం వస్తుందని నేనంటాను. ఎవరినీ ప్రేమించలేదు. వృత్తి నిలువలేదు. నీవు ఏదో స్థానంపై నీ వృత్తిని నిలుపకుంటే కోపం వస్తుంది. నీవేదో పనిచేశావు. నాకు కోపం వచ్చింది. నాకెందుకు కోపం వచ్చింది? నీ ఆ పనిని నేను ఇష్టపడలేదు, ప్రేమించలేదు గనుక దానితో నాకు అనుబంధం లేదు

గనుక కోపం వచ్చింది. నేను నిజం చెబుతున్నాను. తను చేస్తున్న పని పట్ల సంపూర్ణంగా ఏకాగ్రత చూపి ఆనందం పొందే అలవాటులేని వ్యక్తి ఎన్ని సత్సంగాలిచ్చినా, ఎంతటి సంతు, పరమ సంతుగా ప్రఖ్యాతి పొందినా తన లోపల ఆది స్థితిని ప్రాప్తించుకోజాలదు.

మీరు తల్లులు. మీకు చిన్న చిన్న పిల్లలున్నారు. వాళ్ళు నడిచేటప్పుడు మీ చిత్తవృత్తి వారిపైనే నిలిచి వుంటుంది. మీకు అందులో ఆనందం లభించిందా? సంతోషం ఎక్కడుంది? ప్రేమగా వ్యవహరించటంలో ఉంది. ఆనందం పొందాలనుకుంటే ప్రపంచంలో బతకటం నేర్చుకోండి. మీ ఇళ్ళలో ఉండి మీ ఇరుగు పొరుగును ప్రేమించటం నేర్చుకోండి. ప్రేమించే గుణం అలవరచుకోనంత వరకు చిర్రుబుర్రులాడే స్వభావులుగానే ఉంటారు. దుఃఖం, అశాంతిమయంగా ఉంటారు. నేను మిమ్మల్ని కలుస్తాను. నాకు ప్రేమ, ప్రసన్నతలు లభిస్తాయి. ఎందుకంటే నేను సంత్ సద్గురు వక్తను. దాతా దయాల్ నాకు ఒక బాధ్యత అప్పగించారు. బోధనా పద్ధతిని మార్చుమన్నారు. ఎవరి వ్యవహారం సరిగ్గా లేదో, తమ కుటుంబం పట్ల ప్రేమమయులై ఉండరో వారు భగవంతుణ్ణి సైతం ప్రేమించజాలరు. ఇది సత్యం.

సంతులు శత్రువులను సైతం ప్రేమిస్తారు. విరోధులతో సైతం ప్రేమగా ప్రవర్తిస్తారు. ఇదీ ప్రేమ బేరం. ప్రేమ ఎందుకు చేస్తాం? ప్రేమ అంటే ఏమిటి? నేను క్లుప్తంగా దాని వాస్తవాన్ని, అవసరాన్ని చెప్పాను.

**ప్రేమసే మన్ కో జీత్ లో, సబ్ సే నిరాలా శస్త్ర్ హై ।**
**జీత్ సమఝో అపనీ పక్కి, జయ్ హై ఉస్ కీ హార మే ॥**

గెలుపు కోసం ఏం జరుగుతోంది? నీవు కేసు గెలుస్తావు. నీకు సంతోషం కలుగుతుంది. ప్రేమ గెలిచింది గదా! నీవు ప్రేమిస్తూ ఉండు. నీకు ఆనందం లభిస్తుంది. ప్రసన్నత లభిస్తుంది.

ప్రేమలోనే అన్నీ ఉన్నాయి. ప్రేమతో ఒక నిర్మల ఆనందం, ప్రసన్నత లభిస్తుంది. ప్రేమ ఘాతంలో సైతం రసం ఆనందం లభిస్తుంది.

**ప్రేమ జిస్ కే మన్ మే ఆయా ప్రేమ సే ప్రేమీ బనా ।**
**సంయమ్ హై ప్రేమ కా వహ, ప్రేమ కే నియమీ బనా ॥**

ఎవరి హృదయంలో ప్రేమ నిండితే వారు ప్రేమీ అనబడతారు. ప్రేమలోకే సంయమ, నియమాలు అన్నీ వస్తాయి. మనసును అధికంగా ఆపటం, నిరోధించటం జపతపాలు చేసే అవసరం కనిపిస్తుంది. ఎందుకంటే ప్రేమలో మనకు సుఖం, ఆనందం

లభిస్తాయి. అన్నిటికంటే ముందు ప్రేమ ప్రాపంచిక వ్యవహారమై ఉంది. బహిర్ముఖ వ్యవహారం సరైనదై ఉండాలి. వ్యక్తికి బయట ప్రేమ చేసే అలవాటు పడితే ఆధ్యాత్మికం వైపు సులభంగా వెళ్ళగలడు. ఇది ప్రేమ మార్గం.

**యోగ్ క్యా హై, ప్రేమ క్యా హై, వేదాంత్ క్యా హై, ప్రేమ హై।**
**శాంత్ క్యా హై, ప్రేమ్ హై, నిర్భ్రాంత్ క్యా హై, ప్రేమ్ హై ॥**

నీ మనసుకు బహిర్ముఖంగా ఇతరులను ప్రేమ చేసే అలవాటు అయితేనే నీవు నీలోపల రాముడినీ, కృష్ణుడినీ ధ్యానం చేయగలుగుతావు. నీ మనసు నిలిచాకనే ప్రకాశాన్ని, మరో వస్తువును చూడగలవు. యోగం కూడా ప్రేమ వినా రాదు.

నా నిజ అనుభవం చెబుతున్నాను. ఏ ఇంట్లో కొట్లాటలు, జగడాలు జరుగుతుంటాయో, ఎవరిలోపల ద్వేషం, అసహ్యం ఉన్నాయో వారు ప్రేమ చేయజాలరు. ప్రేమ ఒక యోగం. ప్రేమ యొక్క వ్యాఖ్య ఇది. ఒక వ్యక్తికి తన ఇంట్లో వారిపై కోపం ఎందుకు వస్తుంది? అతడు అశాంతిగా ఎందుకు ఉంటాడు? నా భార్యకు కొన్ని కొత్త అలవాట్లు వుండేవి. వాటిని సాధారణ భర్త ఇష్టపడలేదు. కానీ నేను ఆమెను ప్రేమించాను. నా పెద్దబిడ్డ సగం పిచ్చిది. ఉన్మత్తురాలు. పిచ్చిగా మాట్లాడేది. ఇతరులెవరైనా అయితే కోపం తెచ్చుకుంటారు. కానీ నేను ఆమెను కోపగించుకోను. ప్రేమ చేస్తాను. బయటి ప్రేమ అలవరచుకోకుంటే అంతరాన అసలే మాత్రం ప్రేమ చేయలేరు. అందుకే బాహ్య గురువుతో బాహ్య ప్రేమ చేయబడుతుంది.

**ప్రేమ హై ఆనంద, యహ ఆనంద్ కా భండార్ హై।**
**ప్రేమ హీ కో సత్య సమఝో, ప్రేమ సబ్ కా సార్ హై ॥**

ప్రేమే ఆనందం. ప్రాణిలో ప్రేమ భాండాగారం ఉంది. మనిషికి తనలోపలున్న ప్రేమ భండారం గురించి తెలిసిపోతే, గురువు లభిస్తే లేక శబ్దం అంతరాన వినిపిస్తే అతని ఆనందానికి హద్దేముంటుంది? నేను నీకు వ్యావహారిక జీవన పాఠం చెబుతున్నాను. ప్రేమలో ఆనందం ఉంది. ప్రేమ ఆనందపు భండాగారం. మన వృత్తుల్ని బయటివైపు ప్రపంచంతో కలిపి ఉంచి, లోపల తన ఇష్టునితో కలపడమే ప్రేమ.

**ప్రేమ మే అంతఃకరణ హో శుద్ధ, నిర్మల్ బుద్ధి హో।**
**కబ్ అశుద్ధ్ రహ సకేగీ, ప్రేమ కీ జబ్ శుద్ధి హో ॥**

మీరు తల్లులు. ఎక్కడైనా మలమూత్రాలు పడి వుంటే ముక్కు మూసుకుంటారు.

ముఖం మరోవైపు తిప్పుకుంటారు. ఎక్కడైనా ఉమ్మి కనిపిస్తే పక్కకు తొలగిపోతారు. కానీ ఎప్పుడైనా మీ భర్త, పిల్లలు జబ్బుపడితే వారి మల మూత్రాలను ఎత్తి పారేయడానికి మీరు అసహ్యాపడరు గదా! పైగా ఆ పనిని ఎంతో ప్రేమగా చేస్తారు. సాధారణ సమయంలో దుర్గంధం నుండి వెనుకకు పోయే నీవు నీ కూతురు దుప్పటిని ఖరాబు చేస్తే నీవు దానిని అశుద్ధంగా భావించి అసహ్యించుకోవు. ఎందుకు? ప్రేమతో ఆ అసహ్యం శుద్ధి అయిపోయింది. నీ పిల్లలపైన నీకు ప్రేమ ఉంది. అందుకే వారి దుర్గంధం పట్ల కూడా నీకు అసహ్యం కలుగదు. ఇదే ప్రేమ యొక్క శుద్ధి. ప్రేమీ తన ప్రియతమునిలోని అవగుణాలను చూడడు. ఇదేవిధంగా పరమాత్మను ప్రేమించేవారు ఈ సమస్త ప్రపంచాన్ని పరమాత్మ రూపొందించినదని భావిస్తారు. అంతా పరమాత్ముని ఇచ్ఛ అనుకుంటారు. అందుకే ఈ జ్ఞానం ప్రేమల కారణంగా వారికి ఏ దుఃఖమూ కలుగదు.

**నిత్య హై యహ ప్రేమ, ముక్తి, ప్రేమకే ఆధీన్ హై ।**
**జ్ఞాన భక్తి శక్తి యుక్తి ప్రేమ కే ఆధీన హై ॥**

శక్తి ప్రేమ ఆధీనంలో ఎలా ఉంది? కోడికి తన పిల్లలపై ప్రేమ ఉంది. కుక్కో, మరో జంతువో వాటిని పట్టుకోవడానికి వస్తే ఆ కోడి వాటిపై విరుచుకుపడుతుంది. ఆ చిన్నకోడిలో అంతటి శక్తి ఎలా వచ్చింది? దానికి తన పిల్లల పట్ల ప్రేమ ఉన్నందున. ఒక సైనికుడు రణభూమికి వచ్చి వీరత్వం చూపుతాడు. ఎందుకంటే అతడు తన దేశాన్ని ప్రేమిస్తున్నాడు. పచ్చికుండ సహాయంతో వరద నీరులో సైతం నడిచి వెళ్ళే సాహసం ఒకరికి ఎవరిచ్చారు? అంతటి శక్తి ఎక్కడినుండి వచ్చింది. ప్రేమ వలన! సాంసారిక - బాహ్య ప్రేమ గురించి చెబుతున్నాను. ఇదే ప్రేమ లోపలి వైపు మళ్ళితే అందులో ప్రేమ యొక్క పరాకాష్ఠ అంది వస్తుంది. ఈ ప్రేమ శక్తే వారికి ముక్తిని ప్రసాదిస్తుంది. ముక్తి అంటే ఏమిటి? ప్రేమ అంతమైపోయి దాని ఆకర్షణ సమాప్తమైతే వచ్చే స్థితి పేరే ముక్తి. దీనినే కలయిక అనీ అంటారు. ముక్తి ఏమిటి? ముక్తిలో శాంతి, ప్రేమలో ఆనందం ఉన్నాయి. ప్రేమ ముగిసిపోయాక అదే ప్రేమ శాంతిలోకి మారిపోతుంది. అదే శాంతి ముక్తి అనవచ్చు.

**ప్రేమకీ విద్యా, అవిద్యా ప్రేమ కీ హై ఔషధీ ।**
**క్యా కహూ కి యహ హై సోగ్ కీ హై ఔషధీ ॥**

ఈ రోజు హుజూర్ దాతా దయాల్ పదే పదే జ్ఞాపకానికి వస్తున్నాడు.

ఆయన సముద్రాన్ని చిన్న సీసాలో నింపాడు. ప్రేమను గురించిన జ్ఞానాన్ని ప్రేమ విద్య అంటారు. ప్రేమించే పద్ధతి, రీతి, అవిద్య, అజ్ఞాన రోగానికి ఔషధం వలె పనిచేస్తుంది. ఎందరో నా దగ్గరికి వస్తారు. "బాబా! మేం జబ్బుపడితే మందు తీసుకోం. కేవలం తమ ప్రసాదం తిని బాగవుతాం. మాకు ఏదైనా బాధ, చింత కలిగితే నీ ఫోటో ఎదుట ప్రార్థిస్తాం. సమస్యలు తొలగిపోతాయి" అంటారు. నేను వెళ్ళను. వారికి నాపై ఉన్న ప్రేమే వారి రోగాలకు ఔషధంలా పనిచేస్తుంది. నా అజ్ఞానం కూడా నా యీ ప్రేమను నాశనం చేసింది. నేను దాతా దయాల్‌ను గాఢంగా, తీవ్రంగా ప్రేమించాను. దానివలన నా అవిద్య తొలగిపోయింది.

**ప్రేమ కా ప్యాలా పియా జిస్ నే, వహ మత్ వాలా బనా ।**
**దుర్మతీ జాతీ రహీ, భోలా బనా భాలా బనా ॥**

నేను ఈ జ్ఞానాన్ని సత్సంగీయుల నుండి ప్రాప్తించుకున్నాను. నేను బయటికి వెళ్ళినప్పుడు నా వెంట ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఉంటారు. "బాబాజీ! మేం తమతో వున్నప్పుడు మాకు ఏ రోజో, ఏ వారమో, ఏ తేదో గుర్తుకు రాదు. ఇల్లు వాకిలి గుర్తు రాదు. హోషియర్ పూర్ గుర్తు రాదు, అన్నీ మరిచిపోతాం" అంటారు. ఎందుకు వారు అలా మరిచిపోతారు? ప్రేమ కారణంగా! సత్యమైన ప్రేమికుడు ప్రపంచాన్ని మరిచిపోతాడు. చింతలేని వ్యక్తి అమాయకంగా, స్వాభావికంగా పనిచేస్తాడు. ప్రేమలో చింత సమాప్తం అవుతుంది. మనిషి భోలా అవుతాడు.

**కైసీ పూజా పాఠ్, కైసే ధర్మ అవుర్ సంధ్యా కర్మ అబ్ ।**
**హట్ గయే ఝుగడే మిలా హై, ప్రేమ కా సత్ మర్మ అబ్ ॥**

ప్రేమ రహస్యం తెలిసి పోయినప్పుడు అన్నీ తమకు తాముగా విడిచిపోతాయి. దూరం తొలగిపోతాయి.

**ప్రేమ హై ఆనంద దాతా, ప్రేమ కా ప్యాలా రసాల్ ।**
**మాంగతా హై ఉస్ కే బద్‌లే, శీశ్ తన్ మన్ కా కలాల్ ॥**

ఏ వ్యక్తైనా ప్రేమను స్వీకరిస్తే దానికి బదులుగా సంతోషం, అహంకారం ఇవ్వవలసి ఉంటుంది. ఒక మహిళ 200 రూపాయల విలువైన కొత్తచీర కట్టుకుందనుకుందాం. మట్టి బురద పూసుకున్న ఆమె చిన్న కొడుకు వచ్చి తల్లి ఒడిలో కూర్చుంటాడు. ఆ సమయంలో ఆమె తన కొత్తచీర పాడైందని బాధపడుతుందా? పడదు. ఎందుకు? ఎందుకంటే తల్లి కొడుకును గాఢంగా ప్రేమిస్తున్నది. తీవ్రంగా

ప్రేమ చేస్తున్నది. మహిళలు మనవళ్ళను, మనవరాళ్ళను ఒడిలో కూర్చోబెట్టుకుని ఆడిస్తుంటారు. పిల్లలు మలమూత్రాలు చేసినా వారికి కోపం రాదు. ఎందుకంటే వారికి మనవళ్ళపై, మనవరాళ్ళపై అగాధమైన ప్రేమ ఉంది. ప్రేమ పంచి ఇచ్చినవారు నీ స్వార్థాన్ని, అహంకారాన్ని తీసుకుంటారు.

**జీతే జీ మర్ జానా హో, ఇస్ రాస్తే పర్ ఆవో తుమ్ ।**
**సహజ మే శమ్ దమ్ తితిక్షా, ముక్తి కే ఫల్ పావో తుమ్ ॥**

జీవిస్తూనే మరణించటమంటే ఏమిటి? జీవనంలో సంఘర్షణ ఉంది. చనిపోయినప్పుడు అది సమాప్తమవుతుంది. అప్పుడిక శరీరపు చలనం ఉండదు. మనసు ఆలోచించటం ఉండదు. ప్రేమలో కూడా సంఘర్షణ సమాప్తమవుతుంది. అందుకే దీనిని జీవిస్తూనే మృతి చెందటం అంటారు.

**కాగ్ సే కోయల్ బనో, బగులే సే హో జావో హంస్ ।**
**థోడా హీ జో హాథ్ ఆజాయె, తుమ్హారే ప్రేమ అంశ్ ॥**

కాకి కావు కావు మంటుంది. దానిని ఎవరూ ఇష్టపడరు. కానీ కోకిలను ఇష్టపడతారు. కొంచెమైనా ప్రేమ లభిస్తే నీ ఇంటి అశాంతి దూరం అవుతుంది. ఏ వ్యక్తి ప్రేమ చేయగలడో అతడు తన స్వార్థం కోసం దుఃఖితుడు కాడు.

**ప్రేమ్ ప్రేమీ అవుర్ ప్రీతమ్ కో మిలాకర్‌తా హై ఏక్ ।**
**ప్రేమ హీ హై జ్ఞాన్ ధన్, అవుర్ ప్రేమ హీ సచ్చా వివేక్ ॥**

నేను ఆ పరమాత్ముని, దాతా దయాలుని మనస్ఫూర్తిగా, సత్యంగా ప్రేమించాను. ఇప్పుడు నాకు దాతా దయాల్ వేరు, నేను వేరనే ఆలోచనే రాదు. ప్రేమ యొక్క చివరిదశ వచ్చింది. ప్రేమీ, ప్రియతములు కలుసుకున్నారు.

నా అస్తిత్వం ఎక్కడినుండి బయలుదేరిందో అథాహ, అకహ, అపార్, అగాధ్, అనామీ నుండి ఇప్పుడు నేను అదే అవుతున్నాను.

ఇంకా పూర్ణం కాలేదు. కానీ అవుతున్నాను. ఇప్పుడిక సాధన అవసరం లేదు. అభ్యాసం అవసరం లేదు. ప్రేమ అవసరం లేదు. భ్రమలు, సందేహాలు, శంకలు అన్నీ తొలగి పోయాయి. నాకు శాంతి లభించింది.

**అందరికీ రాధాస్వామి.**



దయాల్ స్వరూప్ నందూ భాయిూజీ మహరాజ్

**SAINTS - SATHGURUS OF THE MILLENNIUM**



(1) Adisanth Kabir Saheb Maharaj



(2) Huzur Swamyji Maharaj



(3) Huzur Roy Saligramji Maharaj



(4) Data Dayal Shivavrat Lalji Maharaj



(5) Paramsant Param Dayal Pandit Faqirchandji Maharaj



(6) Huzur Buwadatta Sarmai Peereymughan Maharaj



(7) Dayal Nandubhaiji Maharaj



(8) Dayal Ananda Raoji Maharaj



(9) Santh Bhandara Devi Mathaji



(10) Huzur Premanand Roy - Prem dayalji Maharaj



(11) Huzur Manava Dayalji Maharaj



(12) Huzur Vijay Dayalji Maharaj



(13) Dayal Shivamangal Singhji Maharaj

# राधास्वामी दयाल की दया राधास्वामी सहाय

**RADHA SWAMY DAYAL KEE DAYA RADHA SWAMY SAHAY**